ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

గుంటూరు fb.com/vaartha

PUBLISHED FROM GUNTUR,VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, TADEPALLIGUDEM,SRIKAKULAM

30-10-2022 ఆదివారం సంపుటి : 28 సంచిక : 269, పేజీలు : 12 వెల : 8.00



రాష్ట్రంలోకి ప్రవేశించిన ఈశాన్య రుతుపవనాలు 2లో

ద్వారకలో జనాభాకంటే మందిరాలు ఎక్కువ 9లో







## ఉత్తరాంధ్రకు నష్టం చేయొద్దు..



### కొందరి కుట్రలు ఫలించవు

### చంద్రబాబు బృందం ఆగడాలు చెల్లవు

### హేపెనింగ్ సిటీగా మారుతున్న విశాఖ

### - ఎంపి విజయసాయి

**విశాఖపట్నం, అక్టోబరు 29, ప్రభాతవార్త:** తెలుగుదేశం అధినేత, మాజీ సీఎం ఎన్.చంద్రబాబు నాయుడు తన ఏలుబడిలో కలల రాజధాని అమరావతి నగర నిర్మాణం తేలిక కాదని తెలిసి మరీ నాటకాలు ఆడారని వైఎస్సార్సీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి అన్నారు. శనివారం సామాజిక మాధ్యమాల్లో ఓ ప్రకటన విడుదల చేశారు. నాలుగొందల సంవత్సరాలకు పైగా చరిత్ర ఉన్న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాజధాని హైదరాబాద్ నగరంలో సైబరాబాద్ నిర్మాత తానేనని ఆయన గొప్పలు చెప్పుకుంటూనే ఉన్నారని చెప్పారు. చంద్రబాబు హైదరాబాద్ తన పాలనలోనే మహానగరం అయిందనే కల్లబొల్లి కబుర్లతో 2014లో విభజిత ఆంధ్రకు మొదటి సిఎం అయ్యారని అన్నారు. రాజధాని పేరిట గుంటూరు, విజయవాడ మధ్య న్యూ సిటీ కట్టడానికి చంద్రబాబు వేసిన గట్టి పునాది ఆ దిశగా సాగలేదన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో తెలుగుదేశం చావు దెబ్బతిన్నాక కూడా అమరావతి కబుర్లతోనే నారా వారు కాలక్షేపం చేశారని గుర్తుచేశారు. వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నాయకత్వంలో వైఎస్సార్సీ ప్రభుత్వం వెంటనే దిద్దుబాటు చర్యలు చేపట్టిందని తెలిపారు. ఉత్తరాంధ్రకు గుండెకాయ విశాఖపట్టణాన్ని రాష్ట్రానికి పాలనా రాజధాని చేయాలని సంకల్పించింది. ఆర్థిక పునాదులు పటిష్టంగా ఉన్న వైజాగ్ వైఎస్సార్సీ పాలనలో శరవేగంతో ప్రగతి పథంలో పరుగులు తీస్తోందని అన్నారు. ఈ నేపథ్యంలో ప్రధాన ప్రతిపక్షంగా బాధ్యతతో వ్యవహరించాల్సిన తెలుగుదేశం వికృత చేష్టలతో ఉద్యమాల పేరిట విధ్వంసకాండకు తెగబడుతోందని మండిపడ్డారు. చంద్రబాబు అండ్ కంపెనీ అరాచక ఆందోళనలకు ప్రభుత్వం అడ్డుకట్ట వేస్తుంటే విశాఖను కార్యనిర్వాహక రాజధానిగా చూడడానికి ఇష్టపడని టిడిపి గావుకేకలు పెడుతోందని దుయ్యబట్టారు. జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం చూపిస్తున్న ప్రత్యేక శ్రద్ధ వల్ల విశాఖపట్నం బ్రాండ్ వాల్యూ ఊహించని రీతిలో పెరుగుతోందని స్పష్టం చేశారు. చంద్రబాబు వర్గీయులు రాజధాని అమరావతి అని భీష్మించుకుని కూర్చోవడంతో తమకు ≫2

# ఇక ఇంటింటికి మంచినీరు



### •రాష్ట్రమంతా మురుగునీటి శుద్ధి ప్లాంట్లు ఏర్పాటు •విశాఖ నగరానికి గోదావరి జలాలు •గ్రామాలు, పట్టణాల్లో, శానిటేషన్, క్లోరినేషన్ సమర్థంగా జరగాలి: సిఎం జగన్

**విజయవాడ,అక్టోబరు29, ప్రభాతవార్తప్రతినిధి:** గ్రామాల నుంచి నగరాల వరకు ఇంటింటికి మంచినీటిని అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలను చేపట్టింది. ఇదే సందర్భంలో మురుగు నీటి పారుదల వ్యవస్థలోను పలు మార్పులు చేస్తోంది. విశాఖ నగరానికి మంచినీటి అవసరాలకు గోదావరి జలాలను అందిస్తోంది. జగనన్న కాలనీలో, టిడ్కో ఇళ్లు ఉన్న ప్రాంతాల్లో కీలకంగా డ్రైనేజీ వ్యవస్థను పటిష్టంగా అమలు చేసేందుకు సిఎం జగన్ ఆదేశాలకు అనుగుణంగా ఒక ప్రణాళికను రూపొందించి తదనుగుణంగా చర్యలు చేపట్టింది. కీలకంగా అనువును బట్టి భూగర్భడ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేయాలని భావిస్తోంది. ఎపి సమాచార పౌరసంబంధాల శాఖ ద్వారా లభించిన సమాచారాన్ని అనుసరించి ప్రజారోగ్యానికి సంబంధించి సిఎం జగన్ ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. అందులో భాగంగా సంబంధిత శాఖాధికారులతో ఎప్పటికప్పుడు నేరుగా ఇంట్రాక్ట్ అవుతున్నారు. ఇదే సందర్భంలో మురుగునీటిని సద్వినియోగం చేసే దిశలో చర్యలు గురించి వారికి కీలకాదేశాలు జారీ చేస్తున్నారు. రాష్ట్రమంతటా వ్యర్థ జలాల శుద్ధికోసం ట్రీట్‌మెంటు ప్లాంట్లును ఏర్పాటు చేస్తున్నట్లు సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. గ్రామాల నుంచి నగరాల వరకు ప్రతి ఇంటికి మంచినీటిని అందించేందుకు ప్రభుత్వం కార్యచరణ చేపట్టింది. మంచినీటి కాలుష్యం నియంత్రణ కోసం ప్రత్యేక కార్యచరణ చేపట్టి ఇంటింటికి స్వచ్ఛమైన నీరు అందే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. గడప, గడపకు కార్యక్రమం ద్వారా గుర్తించిన సమస్యల పరిష్కారానికి ఆయా గ్రామ, వార్డు సచివాలయానికి రూ. 20 లక్షల నిధులు కేటాయించినట్లు తెలిపారు. వీటిలో సాధ్యమైనంత వరకు మంచినీరు సరఫరా, డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటుకు కృషిచేయాలని అధికారులు ఆదేశించారు. ప్రాధాన్యతా క్రమంలో విశాఖ నగరాన్ని అభివృద్ధి చేస్తామన్నారు. క్లాప్ కార్యక్రమాన్ని అమలు చేసే విషయంలో గ్రామీణ, పట్టణాభివృద్ధి శాఖల అధికారులు నిరంతర పర్యవేక్షణలో కలిగుండాలన్నారు. చెత్త లేకుండా గ్రామాలను, పట్టణాలు, నగరాలను తీర్చిదిద్దడం వలన స్వచ్ఛతతో కూడిన వాతావరణం ఎర్పడుతుందన్నారు. దీనివలన ఆరోగ్యభద్రత లభిస్తోందన్నారు. చెత్తను ఏరివేయడంతో పాటుగా,ఆ చెత్త ప్రాసెసింగ్‌ను జరగాలన్నారు. దీని వలన పర్యావరణానికి ఇబ్బంది ఉండదన్నారు. గ్రామాలు, పట్టణాల్లో శానిటేషన్, క్లోరినేషన్ సక్రమంగా జరగాల్సి వుందన్నారు. తరుణ వ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపట్టాలన్నారు. క్లాప్ కార్యక్రమానికి సంబంధించి మనం రూపొందించుకున్న కార్యక్రమం కార్యచరణ విషయంలో కచ్చి ≫2

## ఆ ముగ్గురూ జైలుకు



### తెలంగాణలో ఎమ్మెల్యేల కొనుగోలు కేసు

### జ్యుడీషియల్ రిమాండ్ విధించిన ఎసిబి కోర్టు

**హైదరాబాద్, అక్టోబరు 29, ప్రభాతవార్త:** తెలంగాణలో రాజకీయంగా దుమారం రేపిన టిఆర్‌ఎస్ ఎంఎల్‌ఎలకు ప్రలోభ పెట్టేందుకు జరిగిన కుట్ర కేసులో పట్టుబడ్డ ముగ్గురు నిందితులను రిమాండు తరలించాలన్న పోలీసుల పంతం ఎట్టకేలకు నెగ్గింది. శివార్లలోని మొయినాబాద్‌లో గల పైలట్ రోహిత్ రెడ్డి ఫాం హౌస్‌లో గత బుధవారం సాయంత్రం వేళ వెలుగుచూసిన ఈ ఘటన టిఆర్‌ఎస్, బిజెపిల మధ్య తీవ్ర ఘర్షణకు దారితీయడం తెలిసిందే. తమ పార్టీకి చెందిన నలుగురు ఎంఎల్‌ఎలను ప్రలోభపెట్టి బిజెపిలోకి చేరేలా చూసేందుకు కుట్ర జరిగిందని తాండూరు ఎంఎల్‌ఎ పైలట్ రోహిత్ రెడ్డి మొయినాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేయడం తెలిసిందే. ఈ ఫిర్యాదు మేరకు పోలీసులతో పాటు రోహిత్ రెడ్డిలు కలిసి స్టింగ్ ఆపరేషన్ నిర్వహించడం విదితమే. ఈ క్రమంలో ఫరీదాబాద్‌కు చెందిన రామచంద్ర భారతి అలియాస్ సతీష్ శర్మతో పాటు ఎపిలోని చిత్తూరుకు చెందిన సింహయాజీ అలియాస్ సింహయాజులు, హైదరాబాద్‌కు చెందిన నందకుమార్ ఉరఫ్ నందగోపాల్‌లు పట్టుబడ్డారు. ఈ ముగ్గురు రోహిత్ రెడ్డితో ఫోన్‌లో టిఆర్‌ఎస్ ఎంఎల్‌ల కొనుగోలుకోసం ఫోన్‌లో మాట్లాడిన వ్యవ ≫2

# ఎఒబిలో భారీ డంప్

## స్వాధీనం చేసుకున్న పోలీసులు

**ముంచంగిపుట్టు, అక్టోబర్ 29 ప్రభాతవార్త :** ఆంధ్రా-ఒడిశా సరిహద్దులో మావోయిస్టులకు చెందిన భారీ డంప్‌ను పోలీసులు శనివారం స్వాధీనం చేసుకున్నారు. మావోయిస్టులకు చెందిన పక్కా సమాచారం రావడంతో మల్కన్‌గిరి జిల్లా పోలీసులు, బీఎస్ఎఫ్ బలగాలు కటాఫ్ ఏరియాలో పెద్దఎత్తున గాలింపు చర్యలు నిర్వహించారు. ఈ నేపథ్యంలో ఏవోబీలోని మల్కన్‌గిరి జిల్లాలోని జోడాంబో పరిధిలోని కుసుముపుట్టు అటవీప్రాంతంలోని భారీ డంప్‌ను పోలీసులు గుర్తించారు. ఈ డంప్‌లో ఆయుధాలతో బాటు భారీ పేలుడు సామాగ్రిను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

ఈ డంప్‌లో 303 రకం తుపాకీలు -3, గ్యాస్ గన్‌లు-2, దేశవాళీ తుపాకీలు -4, మందుపాతరలు-2, గ్రెనెడ్లు-2, డిటోనేటర్లు-20తో పాటు భారీఎత్తున పేలుడు సామగ్రి, విప్లవ సాహిత్యం, తదితర సామగ్రిను స్వాధీనం చేసుకున్నారు. ఈ పేలుడు పదార్థాలు ఏవోబీ ఎస్‌జెడ్‌సీ మావోయిస్టు క్యాడర్‌కు చెందినదిగా పోలీసులు భావిస్తున్నారు. ఈ పేలుడు సామగ్రి, ఆయుధాలను అమాయక పౌరులు, భద్రతా బలగాలను లక్ష్యంగా చేసుకుని వారిని హతమార్చడానికి ఈ డంప్‌ను ఉంచినట్టు పోలీసులు భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో గాలింపు చర్యలను కొనసాగిస్తున్నట్టు బీఎస్ఎఫ్ అధికారులు పేర్కొన్నారు.

# టిటిడి 'టూర్‌ప్యాకేజీ' ఊసేదీ?

### అనుబంధ ఆలయాలతో బాటు కొత్త ఆలయాల సందర్శన భాగ్యం ఎప్పుడో?

**తిరుమల, అక్టోబరు 29ప్రభాతవార్తప్రతినిధి:** దేశవిదేశాల నుంచి హిందూ భక్తులు తమ ఇష్టదైవం, ఆపదమొక్కులవాడు తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామిని దర్శించుకునేందుకు వచ్చిన సమయంలో, కొండపైకి చేరుకోవడానికి ముందు కడప,చిత్తూరు.తిరుపతి జిల్లాల్లోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రాల సందర్శనకు టిటిడి ఆలోచన కార్యరూపం దాల్చేదెన్నడనేది భక్తుల్లో వినిపిస్తున్న ప్రశ్నలు. ఈ ప్రయోగం భక్తులకు అనుకూలంగానే ఉన్నా ఆ దిశగా కార్యాచరణ సిద్ధం కాలేదు.సాధారణంగానే తిరుమలకు వచ్చే భక్తులు గంటలతరబడి వైకుంఠమ్ క్యూకాంప్లెక్స్ కంపార్టుమెంట్లలో వేచివుండకుండా, భక్తులు తిరుపతిలోనే బసచేసి ఆలయాల సందర్శన పేరుతో టిటిడి నూతనంగా తీసుకురానున్న 'టూర్‌ప్యాకేజీ' ప్రతిపాదనలు కార్యరూపందాల్చలేదు. వారాంతం శుక్ర,శని, ఆదివారాల్లోనేగాక సాధారణ రోజుల్లోకూడా తిరుమల కొండపై 90వేలమంది వరకు భక్తులుఉంటున్నారు. వారిలో 70వేలమంది వరకు భక్తులకు రోజువారీగా సరాసరి టిటిడి దర్శనం చేయిస్తోంది. మిగిలిన 20వేలమంది అలాగేగంటల తరబడి కొండపై కంపార్టుమెంట్లలో, రద్దీ పెరిగితే అదనపు క్యూలైన్లలో నిరీక్షిస్తుండటంకనిపిస్తోంది. ఈ కారణంగా కొండపై గదులుకూడా సరిపోకపోతుండటంతో తిరుపతిలోనే భక్తులు బసచేసే అవకాశం తీసుకురావాలని టిటిడి నిర్ణయం మంచిదే అయినా అందుకు కొన్ని ప్రయోగాత్మక నిర్ణయాలు ఆచరణకు రావడం లేదు. కొండపై భక్తులకు కష్టాలు తొలగించే ప్రయత్నంలో తిరుపతి పరిస రాలతోబాటు టిటిడి అనుబంధంగా ఉన్న పలు పుణ్యక్షేత్రాల సందర్శనకు 'టూర్‌ప్యాకేజీ' పేరుతో ప్రతిపాదనలను గత జూన్‌నెలలోనే టిటిడి అధికా రులు ఆలోచన చేశారు. అయితే ఈ ఆలోచనకు ఇంతవరకు కార్య రూపం దాల్చలేదు. ప్రస్తుతం తిరుపతిలో పర్యాటకశాఖ ఆధ్వర్యంలో స్థానిక ఆలయాల సందర్శన పేరుతో జిల్లాలోని కొన్ని ఆలయాలకు ప్రత్యేక ప్యాకేజీ బస్సులను పరిమితంగానే నడుపుతోంది. టిటిడి ఇందుకు భిన్నంగా జిల్లాలోనేగాక పక్కజిల్లాల్లో ఉన్న అనుబంధ ఆలయాలకు 'టూర్‌ప్యాకేజీ' బస్సులు నడపాలని, దీనివల్ల భక్తులకు సమయం కలిసివచ్చి, కొత్త ప్రాంతాలను, ఆలయాలను సందర్శించిన అనుభూతి కలుగుతుందని అభిప్రాయం వ్యక్తమైంది.

సామాన్యభక్తులకు గోవిందుని సులభ దర్శనం కల్పించేందుకు తిరుపతిలో సర్వదర్శన సమయనిర్దేశిత టోకెన్లుజారీవిధానం అమలైతే,టోకెన్లు కలిగిన భక్తులు నేరుగా తిరుమలకు చేరుకుని ఇబ్బంది పడే అవసరం లేకుండా చూడటానికి 'టూర్‌ప్యాకేజీ' ఉపయోగపడుతుంది. టైమ్‌స్లాట్ సర్వదర్శన టోకెన్లు అందుకున్న భక్తులు నిర్ధేశించిన సమయంలో ఆ రోజు గంట ముందు కొండపైకిచేరుకుని నేరుగా వైకుంఠంక్యూలైన్లద్వారా ఆలయంలోనికి ప్రవేశించేలా చూడనున్నారు. భక్తుల రద్దీనిబట్టి జారీచేయనున్న టైమ్ స్లాట్ దర్శనటోకెన్లు భక్తులను "పుణ్యక్షేత్రాల సందర్శన"పేరుతో టూర్ ప్యాకేజీ నిర్ణయించి, తిరుపతి జిల్లాలో తిరుపతి పరిసరాల్లోని స్థానిక ఆలయాలైన కపిలతీర్థం, తిరుచానూరు పద్మావతి అమ్మవారి ఆలయం, శ్రీనివాసమంగాపురం, అప్పలాయగుంటతోబాటు కాణిపాకం,శ్రీకాళహస్తి, కడప జిల్లాలోని ఒంటిమిట్ట ఆలయాలను సందర్శించే అవకాశం కల్పించాలనేది టూర్‌ప్యాకేజీ ఉద్దేశ్యం.







# ఇక టిటిడి ఉద్యోగులకు విద్యుత్ స్కూటర్లు!



## కొండపై విధులు నిర్వహించేందుకు ద్విచక్రవాహనాలు

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** శేషాచలంకొండల్లోని సప్తగిరుల్లో వెలసిన తిరుమల పుణ్యక్షేత్రాన్ని పర్యావరణ పరిరక్షణతో బాటు కాలుష్య రహితంగా తీర్చిదిద్దేందుకు ధార్మికసంస్థ తిరుమల తిరుపతి దేవస్థానం యాజమాన్యం మరో అడుగు వేసింది. ఇందుకోసం తిరుపతి నుంచి తిరుమలలో విధులు నిర్వహించేందుకు రోజువారీగా కొండకు వస్తున్న టిటిడిలోని పలు విభాగాల ఉద్యోగులు వినియోగిస్తున్న పెట్రోల్‌తో నడిచే మోటారుసైకిళ్ల స్థానంలో విద్యుత్‌తో నడిచేవి అందుబాటులోకి తీసుకురావడానికి చర్యలు తీసుకుంటున్నారు. కొందరు దాతలు కూడా టిటిడికి ద్విచక్రవాహనాలు విరాళంగా అందించేందుకు సుముఖత చూపుతున్నారు. దాదాపు వందవరకు విద్యుత్‌తో నడిచే ద్విచక్రవాహనాలను విరాళంగా ఇవ్వనున్నారనేది టిటిడి వర్గాల సమాచారం. ఇవిగాక మిగిలిన ఉద్యోగులు కూడా విద్యుత్‌తో నడిచే మోటారుసైకిళ్ల (ద్విచక్ర వాహనాలు) వాడాలని తాజాగా టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి సూచించారు. ఇందుకు టిటిడి ఉద్యోగులు సుముఖత చూపి ఆసక్తితో ముందుకు వస్తే బ్యాంకు రుణాలు ఇప్పించి వారికి విద్యుత్ వాహనాలను అందించే ఏర్పాటు చేస్తామని భరోసానిచ్చారు. ఈ నేపథ్యంలో ఇప్పుడు టిటిడి ఉద్యోగులు కూడా యాజమాన్యం కల్పించే సదుపాయాన్ని వినియోగించుకోవాలని సుముఖంగా ఉంటున్నారు. ఇప్పటికే తిరుమలతో బాటు తిరుపతిలో వివిధ విభాగాల్లో, అనుబంధ ఆలయాల్లో విధులు నిర్వహిస్తున్న డిప్యూటీ ఇఒ స్థాయి అధికారులు, విద్యుత్ విభాగం, వాటర్‌వర్క్స్, రెవెన్యూ,శ్రీవారి ఆలయం విభాగాల్లో ఉన్న అధికారులు, అర్చకులకు 25వరకు విద్యుత్‌తో నడిచే కార్లను టిటిడి అందించి ఏడాదిన్నరకాలంగా ఈ కార్లు తిరుమల ఘాట్‌లో ప్రయాణిస్తున్నాయి. దీనివల్ల పర్యావరణ పరిరక్షణ, కాలుష్యనివారణ కూడా కొంతశాతం తగ్గిందని అంచనా. తిరుమలకొండపై కాలుష్య శాతం పెరిగిపోయిందని, రానున్న రోజుల్లో ఇలాగే ఉంటే పర్యావరణానికి ముప్పు ఏర్పడుతుందని ఐదేళ్ళ క్రిందట పర్యావరణ శాస్త్రవేత్తలు, కాలుష్యనివారణ మండలి హెచ్చరించింది. దీంతో టిటిడి పాలక మండలి, అధికారులు కూడా కాలుష్యనివారణకు ప్రణాళికాబద్ధంగా చర్యలకు ఉపక్రమించింది. ప్లాస్టిక్ వినియోగాన్ని సంపూర్ణంగా నిషేధించి విజయవంతమయ్యారు. ఇప్పుడు టిటిడి కాలంచెల్లిన డీజిల్‌తో నడిచే కార్లను,కొండపై తిరిగే ఉచిత ధర్మరథాలను కూడా పక్కనపెట్టి విద్యుత్‌తో నడిచేవాటిని తీసుకువచ్చారు. భక్తులను తిరుమలకు చేర్చడంలో ప్రధాన పాత్ర పోషిస్తున్న ఆర్టీసి బస్సులను 10వరకు విద్యుత్‌తో నడిచేవి ప్రవేశపెట్టారు. భక్తులు కూడా విద్యుత్ బస్సుల్లో ప్రయాణానికి సుముఖత చూపుతున్నారు. ఈ సమయంలో టిటిడి ఉద్యోగులకు బ్యాంకు రుణాలపై విద్యుత్‌తో నడిచే మోటారు సైకిళ్లు, కార్లను ఇప్పించేందుకు ముందుకువచ్చింది. రాష్ట్రప్రభుత్వం పాలన వ్యవహారాలు పర్యవేక్షించే సచివాలయం తరహాలో ధార్మిక సంస్థ తిరుమల తిరుపతి దేవస్థానం పాలనవ్యవహారాలు పర్యవేక్షించేందుకు మినీసచివాలయంగా అలరారుతున్న టిటిడిలో సుమారు 7వేలమందికిపైగా శాశ్వత ఉద్యోగులు పనిచేస్తున్నారు. వీరిలో తిరుమలలో శ్రీవారి ఆలయం, రెవెన్యూవిభాగం, నిఘాభద్రత విభాగం, విద్యుత్, ఉద్యానవనం, రవాణావిభాగం, వసతికల్పనవిభాగం, వాటర్ వర్క్స్ పలు విభాగాల్లో శాశ్వత ఉద్యోగులు 400మంది వరకు ఉన్నారు. వీరంతా తిరుపతి నుంచి రోజువారీగా తిరుమలకు ప్రయాణిస్తున్నారు. యాభై శాతం మందివరకు ఉద్యోగులు వారివారి సొంత ద్విచక్ర వాహనాలు, కొందరు కార్లలో విధులకు హాజరవుతున్నారు. వీళ్లుగాక ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు మరో 2వేలమందివరకు ఆర్టీసి బస్సుల్లో ప్రయాణిస్తున్నారు. ఇప్పుడు తిరుమలలో 400మంది ఉద్యోగుల్లో వందవరకు దాతల సహకారంతో విద్యుత్‌తో నడిచే ద్విచక్ర వాహనాలు హోదాను బట్టి అందిస్తే మిగిలిన మరో 300మంది వరకు ఉద్యోగులకు బ్యాంకురుణాల ద్వారా విద్యుత్‌తో నడిచే ద్విచక్ర వాహనాలను ఇప్పించేందుకు టిటిడి యాజమాన్యం ఆలోచన మంచిదేననే అభిప్రాయం ఉద్యోగుల్లో వ్యక్తమవు తోంది. దీనివల్ల తిరుమల పర్యావరణ పరిరక్షణకు మరింత దోహదపడినవారవుతామని చెబుతు న్నారు. రానున్న మార్చిలోపు పూర్తిగా తిరుమలకు విద్యుత్‌తో నడిచే వాహనాల వినియోగం పెరగ నుందనేది వాస్తవం.



## నాగులచవితి పర్వదినాన
# పెద్దశేషునిపై దేవదేవుడు

**తిరుమల,అక్టోబరు 29 ప్రభాతవార్తప్రతినిధి:** కార్తీకమాసాన...శనివారం సాయంత్రం చల్లటి గాలులు వీస్తుండగా నాగులచవితి పర్వదినాన మలయప్పస్వామి ఏడుతలల పెద్దశేషుని వాహనంగా చేసుకుని ఊరేగారు. కలియుగవైకుంఠం తిరుమలలో దీపావళి పర్వదిన ఆస్థానం వేడుకగా జరుపుకున్న నాల్గవరోజు నాగులచవితి పర్వదినం రావడం, పెద్దశేషునిపై ఆలయ మాఢవీధుల్లో ఊరేగడం ప్రత్యేకత. ఇందులో భాగంగా శనివారం సాయంత్రం నిత్యకైంకర్యాలు ముగిసిన తరువాత స్వామివారిని విశేష ఆభరణాలంకృతుడ్నిచేసి మాడవీధుల్లో ఊరేగించారు. చిరుజల్లులు పడుతుండగా చల్లటిగాలులు వింజామరలా వీస్తుండగా మలయప్ప భక్తులకు దర్శనమిచ్చారు. శ్రీవేంకటేశ్వరస్వామి సహస్రనామాలతో శేషసాయి, శేషస్తుత్యం, శేషాద్రి నిలయం అంటూ నిత్యపూజలందుకుంటున్నాడు. అటు రామావతారంలో లక్ష్మణుడిగా, కృష్ణావతారంలో బలరాముడిగా స్వామివారికి అత్యంత సన్నిహితునిగా వ్యవహరించే ఆదిశేషువు శ్రీవైకుంఠంలోని నిత్యసూర్యులలో ఆద్యుడు. పెద్దశేషవాహనాన్ని వీక్షించిన భక్తులు గోవిందనామస్మరణలతో భక్తితో లీనమయ్యారు. ఈ వాహనసేవలో టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి దంపతులు, డిప్యూటీ ఇఒ హరీంద్రనాథ్,ఆలయ ప్రధాన అర్చకులు వేణుగోపాలదీక్షితులు, పేష్కార్ శ్రీహరి, అర్చకులు పాల్గొన్నారు.



## వారాంతంలో తిరుమల కిటకిట!
## సర్వదర్శనానికి 30గంటలు

**తిరుమల,అక్టోబరు 29 ప్రభాతవార్తప్రతినిధి:** అనూహ్యంగా పెరిగిన భక్తుల రద్దీ,వారాంతం శనివారం ఉదయానికి తిరుమలలో లక్షమంది భక్తులు చేరారు. ఉదయం 7గంటలకే వైకుంఠమ్ 1,2 క్యాకాంప్లెక్స్‌లు భక్తులతో నిండిపోయాయి. సాధారణ సర్వదర్శనానికి 20గంటల పైగానే సమయం కేటాయించగా సాయంత్రానికి ఈ రద్దీ మరింతగా పెరగడంతో సర్వదర్శనానికి 30గంటలు సమయం పడుతుంది. పెరటాసి మాసం రద్దీ తగ్గిన వారం రోజులకు మళ్లీ ఏకంగా వరుసగా శని, ఆదివారాలు వారాంతం రావడంతో ఈ రద్దీ విపరీతంగా పెరిగింది. లక్షమందికి పైగాభక్తులు తిరుమలకు చేరుకోవడంతో శనివారం సాయంత్రానికి కొండ కిటకిటలాడుతోంది.

ఓ వైపు చిరుజల్లులు కురుస్తున్నా, చలి వాతావరణం నెలకొన్నా భక్తులు గోవిందుని దర్శనానికి వెనుకంజ వేయడంలేదు. భక్తుల లైన్లు వైకుంఠమ్ క్యూకాంప్లెక్స్‌లు వెలుపల ఐదుకిలోమీటర్లు చేరాయి. టిటిడి అధికారులు ముందస్తుగా అన్ని ఏర్పాట్లు సిద్ధంచేసి శ్రీవారి సేవకులతో భక్తులకు నిరంతరాయంగా సేవలంది స్తున్నారు. శనివారం సాయంత్రం వరకు 53వేల మంది భక్తులకు మహాలఘు దర్శనం చేయించారు. ఇంకా 20వేలమంది భక్తులు అర్ధరాత్రివరకు దర్శనం చేసుకునే వీలుందని టిటిడి వర్గాలు తెలి పాయి. శనివారం నాగులచవితి పర్వదినం కావడం, స్వామివారి పెద్దశేషవాహనసేవలో కూడా భక్తులు మాఢవీధుల్లో నిరీక్షించి మలయప్పస్వామిని మరింతమంది దర్శనం చేసుకున్నారు.

# రెడ్‌క్రాస్ సొసైటీ అందిస్తున్న సేవలు ప్రశంసనీయం



రెడ్‌క్రాస్‌సొసైటీ అవార్డుల కార్యక్రమంలో ప్రసంగిస్తున్న గవర్నర్ హరిచందన్

## గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్

**విజయవాడ,అక్టోబరు29,ప్రభాతవార్తప్రతినిధి:** అవసరత,ఆపద సమయంలో ఉన్నవారికి మానవత్వంలో సాయం అందించాలని గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ వ్యాఖ్యానించారు. మానవీయ విలువలను పాటించడం ఉత్తమోత్తమన్నారు. రక్తదానంతో సహా అనేక సేవలు అందిస్తున్న రెడ్ క్రాస్ సొసైటీ కృషి ప్రశంసనీయమన్నారు.రక్తదానం అన్ని దానాల్లో కెల్లా ఉత్కృష్టమైందన్నారు. ప్రతి పౌరుడు బాధ్యతగా రక్తదానం చేయాలన్నారు.రెడ్ క్రాస్ సొసైటీ రక్తదానాన్ని ప్రోత్సహించడంతో పాటుగా ప్రకృతి వైపరీత్యాలు, ఇతర సమయాల్లో అత్యున్నత రీతిలో సేవలందిస్తుందన్నారు.కీలకంగా కోవిడ్ విపత్కర పరిస్థితుల్లో సంస్థ అందించిన సేవలు ప్రశంసనీయమన్నారు.రక్తదాన శిబిరాలు,కోవిడ్ సంక్షోభ సమయంలో సేవలు.మొక్కల పెంపకం తదితర సంక్షేమ కార్యక్రమాలను నిర్వహించిన వివిధ ప్రాంతాల్లోని రెడ్ క్రాస్ సొసైటీలకు, బాధ్యులకు గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ విజయవాడ ఎస్ఎస్ కన్వెన్షన్‌లో జరిగిన కార్యక్రమంలో అవార్డులను ప్రధానం చేసారు.ఈ సందర్భంగా కరోనా వంటి విపత్కర పరిస్థితుల్లో రక్తదానం చేసిన వారిని, రక్తదానాన్ని ప్రోత్సహిస్తున్న వారిని ఆయన అభినందించారు. 201-20, 2020-21 సంవత్సరాలకు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో 94 మందికి అవార్డులు అందజేసారు.వివిధ కార్యక్రమాలు నిర్వహించి జిల్లా శాఖలను బలోపేతం చేయడంలో కీలక పాత్ర వహిస్తున్న జిల్లా కలెక్టర్లు, రెడ్‌క్రాస్ జిల్లా అధ్యక్షులను ఏపీ గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ అభినందించారు.వారికి పురస్కారాలను అందించారు.ఈ సందర్భంగా గవర్నర్ హరిచందన్ మాట్లాడుతూ పర్యావరణ కాలుష్యంలో కీలకంగా ఉన్న ప్లాస్టిక్ నియంత్రణకు వ్యతిరేకంగా అంతా కృషి చేయాలన్నారు.సింగిల యూజ్ ప్లాస్టిక్ నిషేదమే కీలకం కావాలన్నారు.,ఈ కార్యక్రమంలో గవర్నర్ ముఖ్య కార్యదర్శి ఆర్‌పి సిసోడియా,రాష్ట్ర రెడ్‌క్రాస్ సొసైటీ ఛైర్మన్ డాక్టర్ శ్రీధర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎకె ఫరీదా, ఉపాధ్యక్షుడు జగన్మోహనరావు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# రాష్ట్ర సమగ్రాభివృద్ధికే మూడు రాజధానులు



## ఎమ్మెల్యే భూమన కరుణాకర్‌రెడ్డి
### రాయలసీమ ఆత్మగౌరవ యాత్రకు పోటెత్తిన జనం

**తిరుపతిరూరల్, అక్టోబరు 29 ప్రభాతవార్త:** రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి మూడు రాజధానులు తప్పనిసరి అని తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర్‌రెడ్డి పునరుద్ఘాటించారు. రాష్ట్రాన్ని అన్ని విధాలఅభివృద్ధి చేయాలనే దృఢ సంకల్పంతో రాష్ట్రానికి మూడు రాజధానులు అవశ్యమని తెలిపారు. ఎమ్మెల్యే భూమన కరుణాకర్‌రెడ్డి రాయలసీమ ఆత్మగౌరవ యాత్ర పిలుపు మేరకు ప్రజలు తండోపదండాలుగా తరలివచ్చారు. శనివారం ఎమ్మెల్యే భూమన ఆధ్వర్యంలో స్థానిక కృష్ణాపురం ఠాణా నుండి నగరపాలక సంస్థ కార్యాలయం వరకు చేపట్టిన రాయలసీమ ఆత్మ గౌరవ మహా పాదయాత్రకు జనం పోటెత్తారు. రాయలసీమ జిల్లాల నుండి ప్రజలు, ఉద్యోగులు, న్యాయవాదులు, వివిధ ప్రజా సంఘాలు, పొదుపు సంఘాల మహిళలు, విద్యార్థులు, వివిధ పార్టీనాయకులు, కార్యకర్తలు, సమాజంలోని అన్నిరంగాల ప్రజలు పాల్గొని ఆత్మగౌరవ పాదయాత్రకు సంఘీభావం తెలిపారు. మహాప్రదర్శనలో కళారూపాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఆత్మగౌరవ యాత్రలో భారీగా తరలివచ్చిన ప్రజలు 'మన ఆత్మ గౌరవాన్ని కాపాడుకుందాం - న్యాయ రాజధాని సాధించుకుందాం, 'ఒక రాజధాని వద్దు - మూడు రాజధానులు ముద్దు', రాజధాని కర్నూలు - మన ఆత్మ గౌరవ అనవాలు, జై భూమన, జై జై భూమన అంటూ నినాదాలతో హోరెత్తించారు.

రాయలసీమ ఆత్మ గౌరవసభలో ఎమ్మెల్యే భూమన కరుణాకర్‌రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్.జగన్మోహన్‌రెడ్డి కర్నూలును న్యాయ రాజధానిగా ప్రకటన అందరికి అమోదమైనదన్నారు. శ్రీబాగ్ ఒప్పందాన్ని అమలు చేయడం జగనన్నకే సాధ్యం అన్నారు. స్వర్గీయ ముఖ్యమంత్రి వైయస్.రాజశేఖర్‌రెడ్డి వల్లే సీమకు నీటి ప్రాజెక్టులు వచ్చాయన్నారు. వైయస్సార్ మదిలో పుట్టిన శిశువు శ్రీసిటీ అయితే, ఆ క్రెడిట్‌ను తన ఖాతాలో వేసుకోవాలని బాబు పరితపిస్తున్నాడని ఎద్దేవా చేసారు. చంద్రబాబునాయుడు పాలనలో ఇటు రాయలసీమకు అటు ఉత్తరాంధ్రకు అన్యాయం జరిగిందన్నారు. ఇలాంటి తరుణంలో విశాఖపట్నం పరిపాలనా రాజధానిగా ప్రకటించడం ఉత్తమం అని అన్నారు. న్యాయ రాజధానిగా కర్నూలుకు పెరుగుతున్న మద్దతుకు తిరుపతి స్పందనను గ్రహించాలన్నారు. జాతీయ, రాష్ట్ర నాయకుణ్ని కాదని, కనీసం మంత్రిని కూడా కాదని, కేవలసం సాధారణ ఎమ్మెల్యే పిలుపుకు ప్రజలు స్వచ్ఛంధం భారీగా తరలివచ్చారని ఎమ్మెల్యే భూమనఅన్నారు. ఈ జనాన్ని చూస్తే బాబుకు దుష్టచతుష్టయనికి నిద్ర కూడా పట్టదన్నారు. ఆత్మగౌరవ మహాప్రదర్శన ప్రజల స్పందనకు ఓ రిహార్సిల్స్ గానే భావించాలన్నారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్. జగన్మోహన్‌రెడ్డి పారదర్శక పాలన పట్ల, నిర్ణయం పట్ల ప్రజల్లో వున్న విశ్వాసానికి ఆత్మగౌరవ యాత్ర నిదర్శనం అన్నారు. గత 50 యేళ్ల తిరుపతి చరిత్రలో మునుపెన్నడూ లేని ప్రజలు వచ్చారన్నారు. ఆత్మ గౌరవ సభలో తిరుపతి పార్లమెంట్ సభ్యుడు డాక్టర్ గురుమూర్తి మాట్లాడుతూ రాయలసీమ ఆత్మగౌరవ యాత్రకు వచ్చిన జనాన్ని మునుపెన్నడూ చూడలేదన్నారు. తిరుపతిలో యువతకు ఉపాధిని కల్పించేలా ఐటి కాన్సెప్ట్ సిటీకి రంగం సిద్ధమైందన్నారు. మూడురాజధానులకు వ్యతిరేకంగా జరుగుతున్న దుష్ప్రచారాన్ని ఎవరూనమ్మవద్దని, సిఎం పిలుపుకు అందరూ అండగా ఉండాలన్నారు. రాయలసీమ మేధావుల ఫోరమ్ అధ్యక్షుడు పురుషోత్తంరెడ్డి మాట్లాడుతూ మూడు రాజధానుల నిర్ణయం సరైనది కాదని, స్వార్ధప్రయోజనాలు కోసం, రియల్ ఎస్టేట్ వ్యాపారాల కోసం ప్రాకులాడుతున్న దుష్టచతుష్ట్యానికి తిరుపతిలో జరిగిన ఆత్మగౌరవ యాత్ర ఓ చెంప పెట్టుగా వర్ణించాడు.

# లోన్ యాప్‌ల పేరుతో మోసం
## తెలంగాణ, కర్ణాటక రాష్ట్రానికి చెందిన నలుగురి అరెస్టు
### హాంకాంగ్‌కు చెందిన లీసా అనే మహిళ ద్వారా ఈ మోసం జరిగిందని గుర్తించిన పోలీసులు

**నెల్లూరు కార్పొరేషన్, అక్టోబరు 29, ప్రభాతవార్త:** శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు నగరంలోని శనివారం ఉమేష్ చంద్ర కాన్ఫరెన్స్ హాలులో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో నెల్లూరు జిల్లా ఎస్పీ సి.హెచ్.విజయరావు మాట్లాడుతూ యువతనే ప్రధానంగా టార్గెట్‌చేస్తూ సైబర్‌మోసాలకు పాల్పడుతున్న వివిధ ప్రాంతాలకు చెందిన నలుగురిని అరెస్టు చేసి వీరిని విచారించగా విస్తుపోయే నిజాలు వెలుగు చూశాయన్నారు. సైబర్ నేరగాళ్లు మొబైల్ ఫోన్లకు లింకులు పంపుతూ వీటిని ఓపెన్ చేయడం ద్వారా లిజనింగ్ యాప్ ద్వారా మన ఫోన్‌లోని డేటాతో పాటు కాంటాక్ట్ లిస్ట్ మొత్తం సైబర్ నేరగాళ్లకు చేరుతుందని తెలిపారు. దీంతో వారు బాధితుల ఫోటోలు మార్ఫింగ్ చేయడం, అకౌంట్‌లలోని నగదు దొంగలించడం, మనకు తెలిసిన కాంటాక్ట్స్ ద్వారా బెదిరించడం లాంటి పనులకు పాల్పడే వారని తెలిసిందన్నారు. సైబర్ నేరగాళ్లు ఓపెన్ చేసిన 29 అకౌంట్‌ల ద్వారా రూ.34 కోట్లను సీజ్ చేశామన్నారు. అలాగే వివిధ రకాల పేర్లతో 12 కంపెనీలు ఓపెన్ చేయడం ద్వారా పలువురిని మోసం చేశారని వెల్లడించారు. లీసా అనే విదేశీ మహిళ ఫిలిప్పీన్స్, హాంకాంగ్ దేశాల ద్వారా ఇన్‌స్టాగ్రామ్ అనే సోషల్ ప్లాట్‌ఫారం ద్వారా వివిధ రకాల మెసేజ్‌లు పంపుతూ వర్క్ ఫ్రమ్ హోం అనే మెసేజ్ ద్వారా ఫోన్‌ను హ్యాక్ చేస్తూ, లిసనింగ్ యాప్ ద్వారా మీ మొబైల్‌లో ఇన్‌స్టాల్ అయి ఫోన్‌లోని ఫోటోలు, డేటా మొత్తం మోసగాళ్ల చేతిలోకి వెళ్లిపోతాయని వివరించారు. నగరాల్లో యువత ఎక్కువగా ఈ ముఠా బారిన పడుతున్నారని, కావున పై విషయాలు దృష్టిలో ఉంచుకుని యువత జాగ్రత్తగా ఉండాలని జిల్లా ఎస్పీ విజయరావు కోరారు. ఇంత పెద్ద సైబర్ కేసు ఛేధించడంలో ప్రధాన పాత్ర వహించిన నెల్లూరు జిల్లా క్రైం ఎఎస్పీ చౌడేశ్వరితో పాటు ఉదయగిరి సిఐ గిరిబాబు, బాలాజీనగర్ సిఐ రాములు నాయక్, సైబర్ టీం సిబ్బందికి జిల్లా ఎస్పీ విజయరావు నగదు ప్రోత్సాహకంతో పాటు ప్రశంసా పత్రాలు అందించారు.

# మరో ఎల్‌విఎం3 ప్రయోగానికి ఇస్రో సిద్ధం
## మహేంద్రగిరిలో కీలక క్రయోజనిక్ ఇంజన్ పరీక్ష విజయవంతం

**శ్రీహరికోట (తడ), అక్టోబరు 29 ప్రభాతవార్త:** శ్రీహరికోట నుంచి మరో భారీ ఉపగ్రహ ప్రయోగ వాహక నౌక ప్రయోగానికి శాస్త్రవేత్తలు సిద్ధమవుతున్నారు. న్యూ స్పేస్ ఇండియా లిమిటెడ్ సహకారంతో ఎల్‌వీఎం3 ఎం3 పేరుతో రాకెట్‌ను రూపొందిస్తున్నారు. ఇందులో భాగంగా మహేంద్రగిరిలోని ఎల్‌పీఎస్‌ఈ కేంద్రంలో క్రయోజనిక్ మోటారు స్థిర పరీక్ష విజయవంతంగా పూర్తి చేసినట్లు ఇస్రో శనివారం ప్రకటించింది. ఈ స్థిర పరీక్ష 25 సెకన్లపాటు విజయవంతంగా మండింది. ఘన, ద్రవ ఇంధనాలతో కూడిన ఇంజన్లతో పాటు ఎల్‌వీఎం 3 రాకెట్‌తో క్రయోజనిక్ దశ కూడా కీలకంగా ఉంది.

ఈ దశలో 25 టన్నుల అతిశీతల క్రయో ఇంధనాన్ని వాడతారు. కీలకమైన ఈ పరీక్ష విజయవంతం కావడంతో వచ్చే జనవరి, ఫిబ్రవరిలలో రాకెట్‌ను ప్రయోగించడానికి మార్గం ఏర్పడినట్లు ఇస్రో శాస్త్రవేత్తలు అంటున్నారు. యూకేకి చెందిన వన్‌వెబ్ ఇండియా వారి మరో 36 ఉపగ్రహాల శ్రేణిని ఈ రాకెట్ ద్వారా అంతరిక్షంలోని లోఎర్త్ ఆర్బిట్‌లో ప్రవేశపెట్టాల్సి ఉంది. ఇటీవలే ఇందులో మొదటి ప్రయోగాన్ని శ్రీహరికోట నుంచి విజయవంతంగా ప్రయోగించి విశ్వవ్యాప్తంగా ఇస్రో జేజేలు అందుకుంది.

# దేశం వేగంగా రూపాంతరం
## సైన్స్ అండ్ టెక్నాలజీలో భారత్ అద్వితీయ ప్రగతి
### రక్షణ మంత్రి సైంటిఫిక్ అడ్వయిజర్ డా॥ సతీష్‌రెడ్డి


సతీష్‌రెడ్డిని సన్మానిస్తున్న వీసీ ప్రొఫెసర్ రాజశేఖర్ తదితరులు

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,అక్టోబరు29, ప్రభాతవార్త:** సైన్స్ అండ్ టెక్నాలజీ రంగంలో భారత దేశం వేగంగా రూపాంతరం చెందుతుందని రక్షణ శాఖా మంత్రి సైంటిఫిక్ అడ్వయిజర్ డా॥ జి. సతీష్‌రెడ్డి అన్నారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో జరిగిన ఇంటరాక్షన్‌లో పాల్గొన్న సతీష్‌రెడ్డి మాట్లాడుతూ గడిచిన కొన్నేళ్ళుగా శాస్త్ర సా ంకేతిక రంగాలలో అద్వితీయ ప్రగతి కనబర్చిన భారత్ ఇతర దేశాలకు ఆదర్శంగా నిలుస్తుందన్నారు. దేశం చాలా రంగాలలో దూసుకుపోతుందని ఇందులో స్పేస్, డిఫెన్స్, సైన్స్ అండ్ టెక్నాలజీ, ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్, డ్రోన్ వ్యవస్థ, క్వాంటమ్ టెక్నాలజీ, ఐ.టి రంగాలు ఉన్నాయని పేర్కొన్నారు. విద్యార్థులు సవాళ్ళను ధీటుగా ఎదుర్కోవాలని సూచించారు. ఆతరువాతే విజయాలు వస్తాయని అన్నారు. స్పేస్ టెక్నాలజీ అందుబాటులోకివచ్చాక ఇస్రో నుంచి ఎస్ఎల్‌వి, ఏఎస్ఎల్‌వి, పిఎస్ఎల్‌వి, మార్స్‌మిషన్, మూన్ మిషన్, జియో శాటిలైట్ లాంచింగ్ స్టేషన్ ద్వారా ఘననీయవృద్ధిని సాధించినట్లు పేర్కొన్నారు. సైన్స్ అంట్ టెక్నాలజీలో అకామిక్ ఎనర్జీ, న్యూక్లియర్, పోక్రాన్, డిఫెన్స్‌లో 1988 నుంచి విజయాలు సాధిస్తూనే ఉన్నామన్నారు. ప్రధానమంత్రి ఇచ్చిన పిలుపుతో మేక్ ఇన్ ఇండియాను విజయవంతం చేశామని, ఇక ఆత్మ నిర్భర్ భారత్‌ను ఆదిశగా నడిపేందుకు అడుగులు పడుతున్నాయని వివరించారు. గతంలో 75శాతం వరకు పేరున్న విద్యాసంస్థల్లో విద్యనబ్యసించిన విద్యార్థులు ఇతర దేశాలకు వెళ్తున్నారన్నారు. నేడు ఆస్థితిలో మార్పులు వచ్చాయని పేర్కొన్నారు. డ్రోన్ వ్యవస్థకు మనదేశం హబ్‌గా నిలుస్తుందన్నారు.

# ఆప్కాస్ పరిధిలోకి గురుకులపాఠశాలల్లోని వంట కార్మికులు

**విజయవాడ,అక్టోబరు29,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలోని గురుకులాల్లో పనిచేసే వంటకార్మికులను ఎపి కార్పోరేషన్ ఫర్ అవుట్ సోర్సుడ్ సర్వీసెస్(ఆప్కాస్) పరిధిలోకి తీసుకుని వచ్చేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటున్నట్లు సంబంధిత శాఖాధికారులు వెల్లడించారు. రాష్ట్ర వ్యాప్తంగా గురుకులాల్లో 1100 మంది పనిచేస్తున్నారు.వీరిలో 600మందిని గత ఏడాది డిసెంబరులో ఆప్కాస్ పరిధిలోకి తీసుకున్నారు.పోస్టుల మంజూరు కానందున వీరిని ఆప్కాస్ పరిధిలోకి తీసుకోలేమని అప్పట్లో ఆ సంస్థ ఎండి లిఖిత పూర్వకంగా లేఖ రాసారు. కుకింగ్, క్యాటరింగ్ పరిధిలోని ఈ ఉద్యోగులకు పోస్టింగ్‌లను ఆప్కాస్ పరిధిలో చూపించే విషయం వివాదస్పదంగా మారింది.వారు తమ విధుల్లో కొనసాగుతున్నారు.ఈ క్రమంలో మిగిలిన 500 మందిని ఆప్కాస్ పరిధిలో చేరుస్తున్నామని సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ ఉన్నతాధికారులు స్పష్టం చేస్తున్నారు. ఈ సందర్భంలోనే గతంలో మాదిరిగా సాంకేతిక అంశాలు తలెత్తకుండా ఈ కార్మికులను ఆప్కాస్ పరిధిలోకి తీసుకుని వెళ్లామని, వారికి నిబంధనలను అనుసరించి జీతభత్యాలు ఇబ్బంది ఉండదని చెబుతున్నారు.

# చంపావతి నదిలోదిగి ఇద్దరు యువకులు మృతి
## మృతులు విజయనగరం వాసులు

**నెల్లిమర్ల, అక్టోబరు 29 ప్రభాతవార్త :** విజయనగరం జిల్లా నెల్లిమర్ల మండల పరిధిలోని సారిపల్లి వద్ద చంపావతి నదిలో స్నానానికి దిగి ఇద్దరు యువకులు శనివారం ప్రాణాలు కోల్పోయారు.ఫలితంగా పండుగ పూట వారి కుటుంబాల్లో తీవ్ర విషాదంచోటు చేసుకుంది. నాగులచవితి పర్వదినాన్ని పురస్కరించుకుని విజయనగరం నగరానికి చెందిన ఒకే కుటుంబానికి చెందిన 16 మంది చంపావతి నదీ తీరానికి పుట్టలో పాలువేసేందుకు వచ్చారు. అందరు కుటుంబీకులతో నెల్లిమర్ల మండలం సారిపల్లి సమీపంలోని చంపావతి నదీ తీరంలో ఉన్న తోటలోని పుట్టలో పాలువేసిన తర్వాత తల్లిదండ్రులు, కుటుంబీకులు చంపావతి నదికి సమీపంలో సేద తీరుతున్నారు.

ఆ కుటుంబాలకు చెందిన ఇద్దరు యువకులు వనమాలి సతీష్‌కుమార్ (21),కర్రి సత్యవీర వెంకట సాయి హర్షవర్ధన్ (14) అందరి చూస్తుండగానే నదిలో స్నానానికి దిగి మునిగిపోయి కానరాని లోకాలకు వెళ్లిపోయారు.పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి.విజయనగరం అద్దేపల్లివారి వీదికి చెందిన ఒకే కుటుంబానికి చెందిన సుమారు 16 మంది పిల్లా పాపలతో సుమారు 6 కిలోమీటర్ల దూరంలో ఉన్న సారిపల్లి చంపావతి నది తీరానికి శనివారం ఉదయం 10 గంటల సమయంలో చేరుకున్నారు. నదీ తీరంలో ఉన్న పుట్టల్లో పాలు, గుడ్లు వేసి ఎంతో ఆనందంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం సమీపంలో ఉన్న పురాతన దిబ్బేశ్వరాలయాన్ని దర్శించుకుని పూజలు చేశారు. తర్వాత నది పక్కనే ఉన్న ఆయుర్వేద ఆసుపత్రి వద్ద తల్లిదండ్రులు,పెద్దలు సేదతీరుతుండగా వనమాలి సతీష్‌కుమార్ (21), కర్రి సత్యవీర వెంకట సాయి హర్షవర్ధన్ (14) ఇద్దరు అందరూ చూస్తుండగానే సరదాగా స్నానానికి దిగారు. ఇంతలోనే అక్కడ లోతైన ప్రాంతం ఉండడంతో మునిగిపోవడాన్ని కుటుంబీకులు గమనించారు. వారిని రక్షించేందుకు కుటుంబీకులు, స్థానికులు ప్రయత్నించినప్పటికి ప్రయోజనం లేకపోయింది. వారికి బయటకు తీసుకువచ్చి సపర్యలు చేసి 108 వాహనం ద్వారా నెల్లిమర్ల మిమ్స్ ఆసుపత్రికి తరలించినప్పటికి అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించినట్లు చెబుతున్నారు. మృతుల్లో సతీష్‌కుమార్ ఇటీవలే పోలిటెక్నిక్ డిప్లోమో పూర్తిచేసి ఉద్యోగ ప్రయత్నంలో ఉన్నాడని చెబుతున్నారు. ఈయన తండ్రి విజయనగరం మార్కెట్‌లో ఉల్లిపాయల వ్యాపారం చేస్తున్నారు. తల్లిదండ్రులకు సతీష్‌కుమార్ ఒక్కడే కుమారుడు కావడం, ఈ ప్రమాదంలో ఆయన మరణించడం తల్లిదండ్రులు, బంధువులు జీర్ణించుకోలేకపోతున్నారు.ఈయన ప్రస్తుతం శివమాలధారణలో ఉన్నారు. కాగా మరో మృతుడు హర్షవర్ధన్ విజయనగరం లోని కస్పా ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్నాడు. ఈయనకు అక్క ఉంది. ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరు ఒకే సారి మరణించడంతో ఆ కుటుంబాల్లో తీవ్ర విషాదం నెలకొంది. నెల్లిమర్ల ఎస్ఐ పి.నారాయణరావు సంఘటనా స్థలానికి చేరుకుని పూర్తి వివరాలను సేకరించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తు న్నారు. మృతదేహాలను పోస్టు మార్టం నిమిత్తం విజయనగరం సర్వజన ఆసుపత్రికి తరలించారు.

నాలుగు వందల కోట్ల రూపాయలతో నలుగురు అధికార టిఆర్ఎస్ ఎమ్మెల్యేలను కొనుగోలు చేసే భారీడీల్ ప్రకంపనలు సృష్టించింది. పార్టీ ఫిరాయిస్తే ఒక్కొక్కరికీ రూ.100 కోట్లతోపాటు కాంట్రాక్టుల ఆశచూపుతూ ఢిల్లీలో అధికార బిజెపికి చెందిన ఒక అగ్రనేతతో ఫోన్‌లో మాట్లాడించే యత్నంచేసిన మధ్యవర్తులను రాష్ట్ర పోలీసులు రెడ్‌హ్యాండెడ్‌గాపట్టుకున్నారు. ఎమ్మెల్యేలు ఇచ్చిన సమాచారంతోనే పక్కాగా వల పన్ని, మొత్తం బేరసారాలనూ దాదాపు గంటన్నరపాటు ఆడియో,వీడియో రికార్డింగ్ చేసిన ఆధారాలతో సహా వారిని అదుపులోకి తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు. మునుగోడు ఉప ఎన్నికలకు సమయం దగ్గరపడుతున్న వేళ తెలంగాణ రాజకీయాల్లో పెనుప్రకంపనలుచోటు చేసుకున్నాయి.అధికార టిఆర్ఎస్ ఎమ్మెల్యేలను రూ.400 కోట్లతో కొనుగోలు చేసేందుకు కొందరు చేసిన యత్నాని సైబరాబాద్ పోలీసులు భగ్నం చేశారు.ఎమ్మెల్యే కొనుగోలుకు యత్నించిన మధ్యవర్తులను రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. వ్యవహారం ట్విస్ట్ చోటు చేసుకుంది. ఈ విషయంలో తెలంగాణ బిజెపి హైకోర్టును ఆశ్రయించింది. కేసును సీబిఐకి బదిలీ చేయాలని కోరుతూ ఉన్నత న్యాయస్థానంలో రిట్‌పిటీషన్ దాఖలు చేసింది.ఘటనపై సిట్‌ను నియమించాలని పిటీషన్‌లో కోరింది.బిజెపి తెలంగాణరాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జల ప్రేమేందర్‌రెడ్డి హైకోర్టులో పిటీషన్ దాఖలు చేశారు. బిజెపి పార్టీ ప్రతిష్ట దెబ్బతీసే విధంగా టిఆర్ఎస్ ప్రభుత్వం వ్యవహరిస్తుందని ఆ పిటీషన్‌లో పేర్కొన్నారు. మునుగోడు ఉపఎన్నికల నేపథ్యంలో తమపార్టీకి వస్తున్న ఆదరణ చూడలేకనే టిఆర్ఎస్ కుట్ర చేసిందని పిటీషనర్ పేర్కొన్నారు.సిబిఐ,సిట్టింగ్ జడ్జితో ఈకేసును సమగ్రంగా విచారణ జరిపించాలని కోరారు.పిటీషన్‌లో 8 మందిని ప్రతివాదులుగా చేర్చారు. తెలంగాణ హోం ప్రిన్సిపల్ సెక్రటరీ,తెలంగాణ డిజిపి,సైబరాబాద్ పోలీస్ కమీషనర్,రాజేంద్రనగర్ ఏసీపీ,మొయినాబాద్ ఎస్‌హెచ్‌వో,కేంద్ర హోంఅఫైర్స్,సిబిఐ,ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డిని ప్రతివాదులుగా చేర్చారు.

# హీటెక్కిన పార్టీ ఫిరాయింపుల వ్యవహారం

**డాక్టర్ వై.నాగేశ్వర్‌రావు**

ఫిరాయింపు తెలంగాణ రాజకీయాలకు పర్యాయపదంగా మారింది. 2014లో ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఈ హోరు పెరిగింది. రాజకీయ ఫిరాయింపులు దేశంలో అందునా తెలుగు రాష్ట్రాల్లో కొత్తేమీ కాదు. సందర్భాన్ని బట్టి ప్రభుత్వాన్ని కూల్చడానికో, ప్రభుత్వాన్ని ఏర్పటు చేసేందుకో ఫిరాయింపులు జరగిన ఉదంతాలు ఉన్నాయి. ఎన్నికల్లో విజయం సాధించి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రతిపక్షాలు లేకుండా చేసేందుకు ఫిరాయింపులను ఒక నిరంతర వ్యూహంగా మార్చుకోవడం అనేది తెలంగాణ రాష్ట్ర సమితి వినూత్న ప్రయోగమన్న విమర్శల ప్రతిపతాల నుంచి వినిపిస్తూ ఉంటుంది. ఇప్పుడు తాజాగా టిఆర్ఎస్ ఎమ్మెల్యేలు నలుగురిని బిజెపిలోకి ఆ పార్టీ యత్నాలు చేసిందని, రూ.100 కోట్లకు ఒకరు చొప్పున కొనుగోలు చేసేందుకు బేరసారాలు ఆడిందని వీడియో,ఆడియో లీక్‌లు బయటకు వస్తున్నాయి. ఎమ్మెల్యేల కొనుగోలు వ్యవహారానికి బిజెపి డబ్బుఆశ చూపినట్లుగా ఆరోపణలు ఉన్నా,రెడ్‌హ్యాండెడ్‌గా డబ్బులు దొరకనందున ఏసీబీ న్యాయమూర్తి సదరు ముగ్గురు వ్యక్తులను పోలీసుల రిమాండ్‌కు అంగీకరించలేదు. 41 సిఆర్‌పిసీ నోటీసు జారీచేసి నిందితులపై విచారణ జరపాలని ఆదేశించారు.ఈ మేరకుముగ్గురు నిందితులకు 41 సిఆర్పీసీ కింద నోటీసులు ఇచ్చారు. 24 గంటల్లోగా పోలీస్ స్టేషన్‌లో హాజరవ్వాలని అందులో పేర్కొన్నారు. కానీ ఎమ్మెల్యేల కొనుగోలుకు ఎమ్మల్యే రోహిత్‌రెడ్డితో నిందితులు బేరసారాలు జరిగినట్లు శుక్రవారం సాయంత్రం కూడా రెండు ఆడియోలీక్‌లు వచ్చాయి. మొత్తంగా రోహిత్ రెడ్డితోపాటు మరో ముగ్గరు టిఆర్ఎస్ ఎమ్మెల్యేలను పార్టీ ఫిరాయించి బిజెపిలోకి వచ్చేందుకు వీలుగా ప్రోత్సహించారన్న ప్రయత్నం జరిగినప్పటికీ, ఆ ఫిరాయింపు జరగలేదు. పైగా తమను కొనుగోలు చేసేందుకు యత్నాలు జరుగుతున్నాయనే ఎమ్మెల్యేలు స్వయంగా సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్‌కు ఫిర్యాదు చేశారుకూడా. దీనికి సంబంధించి మొయినాబాద్‌లో రోహిత్‌రెడ్డి ఫామ్‌హౌజ్‌పై దాడులు చేసి ఎమ్మెల్యేల కొనుగోలు వ్యవహారంలో ఉన్నట్లుగా భావిస్తున్న ముగ్గురు నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. నలుగురు టిఆర్ఎస్ ఎమ్మెల్యేల కొనుగోలు వ్యవహారం (మొయినాబాద్ ఫామ్ హౌస్) కేసులో అరెస్టయిన ముగ్గురు నిందితులను గురువారం రాత్రి సరూర్‌నగర్‌లోని ఏసీబీ కోర్టున్యాయమూర్తి ఎదుట హాజరు పర్చారు. పోలీసులు భారీ బందోబస్తు నడుమ 8 పోలీస్ వాహనాల్లో నిందితులను నివాసానికి తీసుకొచ్చారు. కాగా, ఈ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. పోలీసుల విజ్ఞప్తి మేరకు నిందితులను రిమాండ్‌కు ఇచ్చేందుకు న్యాయమూర్తి తిరస్కరించారు.సరైన ఆధారలు లేవని న్యాయ



మూర్తి పేర్కొన్నారు. ప్రివెన్షన్ ఆఫ్ కరప్షన్ పీసీయాక్ట్ కింద ఈ కేసువచ్చిందని, 41 సిఆర్‌పిసీ నోటీసు ఇచ్చి విచారించాలని ఆదేశించారు. కాగా, బుధవారం రాత్రి హైదరాబాద్ శివారు మొయినాబాద్ అజీజ్‌నగర్‌లోని తాండూరు ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డి ఫాంహౌస్‌లో సోదాలు చేసిన పోలీసులు ఫరీదాబాద్‌కు చెందిన రామచంద్ర భారతి, హైదరాబాద్‌కు చెందిన నంద కుమార్,ఏపీలోని అన్నమయ్య జిల్లా చిన్న మండెం మండలంలో శ్రీమంత్రరాజ పీఠం నిర్వహిస్తున్న సింహయాజ్‌లను అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. రాత్రి నుంచి శంషాబాద్ గ్రామీణ పోలీస్‌స్టేషన్‌లోనే ముగ్గరు నిందితులను విచారించారు. అనంతరం గురువారం సాయంత్రం శంషాబాద్ గ్రామీణ పోలీస్‌స్టేషన్‌లోనే వైద్య పరీక్షలు నిర్వహించారు. ఆ తర్వాత నిందితులను సరూర్‌నగర్‌లోని న్యాయమూర్తి ముందు పోలీసులు హాజరుపరిచారు. జడ్జిఇంటి ముందు పోలీసులు పటిష్ట భద్రతను ఏర్పాటు చేశారు. కాగా, శంషాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ ఆవరణలోనే వైద్య పరీక్షలు పూర్తి చేసినట్లు వైద్యులు చెప్పారు.నర్కుడ పీహెచ్‌సీ వైద్యుడు పీఎస్‌కు వచ్చి నిందితులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ముగ్గరి సెల్ ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఫోన్ డేటా ఆధారంగా వీరు ఎవరితో టచ్‌లో ఉన్నారన్న కోణంలో ఎంక్వయిరీ చేస్తున్నారు. ఈ ముగ్గరూ, టిఆర్ఎస్‌కు చెందిన అచ్చంపేట,పినపాక,కొల్లపూర్,తాండూరు ఎమ్మెల్యేలు గువ్వల బాలరాజు, రేగా కాంతరావు, హర్షవర్ధన్‌రెడ్డి, రోహిత్ రెడ్డిలు పార్టీ మారితే డబ్బు,కాంట్రాక్టులు,పదవులుఇస్తామంటూ ప్రలోభ పెట్టారని పోలీసుల అభియోగం.ఈ కుట్రను సైబరాబాద్ పోలీసులు భగ్నం చేయడంతో దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. సిఎం కెసిఆర్ ప్రెస్‌మీట్ పెడతారని ఎమ్మెల్యే రేగా కాంతారావు అన్నారు. ఈ ప్రెస్‌మీట్‌లో ఎమ్మెల్యేలకు ఎరపై అన్ని వివరాలు చెబుతారని అంటున్నారు. ప్రగతి భవన్‌లో నలుగురు ఎమ్మెల్యేలు మూడు రోజులుగా ఉన్నారు. రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఫాంహౌస్ వేదికగా టిఆర్ఎస్ ఎమ్మెల్యేలు కొనుగోలుకు యత్నించిన ఘటనలో పోలీసులు లోతుగా దర్యాప్తు చేస్తున్నారు. ప్రలోభాలకు గురిచేసేందుకు ప్రయత్నించిన ముగ్గరు నిందితుల్ని పోలీసులు విచారించారు. ఎమ్మెల్యేల బేరసారాల వెనుక ఎవరున్నారనే విషయంపై ప్రశ్నిస్తున్నారు. అవినీతి నిరోధక చట్టంలోని సెక్షన్-8,సెక్షన్-120 బి కింద మెయినాబాద్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఎమ్మెల్యేల కొనుగోలు వ్యవహారంలో ఏ1గా ఢిల్లీకి చెందిన రామచంద్ర భారతి,ఏ2గా హైదరాబాద్‌కు చెందిన నందకిశోర్,ఏ3గా తిరుపతికి చెందిన సింహయాజులును చేర్చారు. నిందితుల నుంచి వివరాలను సేకరించిన తర్వాత ఏసీబీ న్యాయమూర్తి ముందు హాజరుపరిచారు. కాగా, ఎమ్మెల్యే పైలట్ రోహిత్‌రెడ్డి ఇచ్చిన ఫిర్యాదుతో పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. బిజెపిలో చేరితే వంద కోట్లు ఇప్పిస్తామని సతీశ్ శర్మ అలియాస్ రామచంద్ర భారతీ ఆఫర్ చేశారని రోహిత్ రెడ్డి పేర్కొన్నారు. నందు మధ్యవర్తిత్వంతో ఫామ్‌హౌజ్‌కు సతీశ్‌శర్మ,సింహయాజులు వచ్చారని ఫిర్యాదులో తెలిపారు. టిఆర్ఎస్‌కు రాజీనామా చేసి బిజెపిలో చేరితే వంద కోట్ల రూపాయలు ఇస్తామని హామీ ఇచ్చినట్లు రోహిత్‌రెడ్డి ఆరోపించారు. బిజెపిలో చేరకపోతే ఈడీ,సిబిఐ వంటి దర్యాప్తు సంస్థలతో కేసులు నమోదు చేస్తామని బెదిరించినట్లు ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్నారు. టిఆర్ఎస్ ఎమ్మెల్యేల కొనుగోలు వ్యవహారం దేశవ్యాప్తంగా పెను సంచలనం రేపింది.ఇప్పుడు ఈ వ్యవహారం ఢిల్లీకి చేరింది. పూర్తి సమాచారం కోసం కెసిఆర్ వేచి చూస్తున్నారు. పూర్తి సమాచారం రాగానే బిజెపికి వ్యతిరేకంగా ఢిల్లీ కేంద్రంగా దేశవ్యాప్తంగా మద్దతు కూడగట్టేందుకు యత్నాలు చేయనున్నారు. ఈ పర్యటనలో పలువురు జాతీయ,ప్రాంతీయ పార్టీల నేతలను కెసిఆర్ కలవనున్నారు.ఎమ్మెల్యేల కొనుగోలు వ్యవహారాన్ని హైదరాబాద్‌లో ఎండగట్టాలని మొదట్లో భావించినా ఢిల్లీ వేదికగా మీడియా సమావేశం నిర్వహించాలని కెసిఆర్ నిర్ణయం తీసుకున్నారని సమాచారం.2014 ఎన్నికల్లో మెజారిటీ సాధించి ప్రభుత్వం ఏర్పాటు చేసినప్పటి నుంచి తిరుగులేని శక్తిగా మారేందుకు టిఆర్ఎస్ నిరంతరం వాడుతూ వస్తున్న ఆయుధం ఇది. 2020 దాకా ఫిరాయింపులనేవి కేవలం ప్రముఖంగా టిఆర్ఎస్‌లోకి మాత్రమే జరిగేవి. అప్పుడు కాంగ్రెస్,బిజెపిలకు రాష్ట్రంలో భవిష్యత్తు ఉన్నట్లు ఎవరికీ అనిపించలేదు.అందువల్ల ఫిరాయింపుదారుల ఏకైక గమ్యస్థానం టిఆర్ఎస్ మాత్రమే. దుబ్బాక ఉప ఎన్నికల్లో బిజెపి విజయం సాధించాక పరిస్థితి మారింది. జిహెచ్ఎంసీ, హుజురాబాద్ ఎన్నికల తర్వాత బిజెపి మరింత స్పష్టంగా కనిపిస్తోంది. దీంతో పార్టీలు మారాలనుకునే వారికి బిజెపి మరొక గమ్యం అయింది. ఈ విషయంలో కాంగ్రెస్ వెనుకబడింది. ఇలా 2014లో మొదలైన ఫిరాయింపుల మునుగోడు ఉప ఎన్నికల నాటికి వికార రూపం తీసుకున్నాయి. పంచాయతీ వార్డు మెంబర్ నుంచి మాజీ ఎంపీలు,ఎమ్మెల్యేల దాకా ఫిరాయింపు వార్తలకెక్కని నాయకుల పేర్లు తక్కువ. పొద్దున ఒక పార్టీలోకి దూకి సాయం కాలానికి మరొక పార్టీలో తేలినవారూ ఉన్నారు. ఒక పార్టీ మారబోతున్నారని ఉహాగానాలకెక్కిన పేర్లకు లెక్కే లేదు. ఇప్పుడు పార్టీ అధ్యక్షులు, కుటుంబ సభ్యులు తప్ప మిగతా వాళ్లంతా పార్టీ మారరన్న గ్యారంటీ లేదు. ఇప్పుడు టిఆర్ఎస్‌లో ఉన్నా, కాంగ్రెస్‌లో ఉన్నా, బిజెపిలో ఉన్నా రేపు ఎక్కడ ఉంటారో వాళ్లు కూడా చెప్పలేరని వ్యాఖ్యానాలు వస్తున్నాయి. ●

# 'ఆధిక్య'పోరు!

కేరళ

**ఎ.వి.వి ప్రసాద్**

వివాదం మొదలవకూడదు.. కానీ మొదలైతే అది తాడుతెగే దాకా వెడుతుంది. కేరళలో కనిపిస్తున్న పరిస్థితి అదే. అక్కడ వామపక్ష ఎల్‌డిఎఫ్ ప్రభుత్వం అధికారంలో ఉంది. గవర్నర్‌గా కేంద్రంలోనిబిజెపి ప్రభుత్వం నియమించిన ఆరిఫ్ మహ్మద్ ఖాన్ ఉన్నారు. ఇద్దరిమధ్య మొదటి నుంచి పచ్చగడ్డి వేస్తే భగ్గుమనే పరిస్థితే ఉన్నా, అది ఇటీవల మరింతగా రాజుకొని ఒకరి ఆధిక్యతను మరొకరు ప్రశ్నించుకునే స్థాయి వరకు వెళ్లింది. ముఖ్యమంత్రిగా ఉన్న వామపక్ష నేత, పినరైవిజయన్, గవర్నర్ ఇద్దరూ కత్తులు ఝుళిపిస్తున్నారు.ఎవరి కత్తికి ఎక్కువ పదును ఉందన్నదే ప్రస్తుతం ప్రశ్నార్థకం.విజయన్ ప్రభుత్వం, గవర్నర్ ఆరిఫ్‌ఖాన్ మధ్య చాలాకాలం నుండి వివాదాలు నడుస్తున్నా,తాజాగా చెలరేగిన విసిల వివాదంతో అవి మరింత ముదురు పాకాన పడినట్లు కనిపిస్తుంది. అక్రమంగా నియామకాలు జరిగినట్లు ఆరోపణలు రావడంతో 11మంది వైస్‌ఛాన్సలర్లు పదవులకు రాజీనామా చేయాలంటూ గవర్నర్ ఇటీవల ఆయా విసిలకు రాసిన లేఖలు ఇప్పుడు పెద్ద దుమారాన్నే సృష్టిస్తున్నాయి. అక్కడితో ఆగకుండా, రాష్ట్ర ఆర్థిక మంత్రిగా ఉన్న కె.ఎన్. బాలగోపాల్‌ను పదవి నుంచి తొలగించాలని సూచిస్తూ ముఖ్యమంత్రి విజయన్‌కు రాసిన లేఖ కూడాపెద్ద సంచలనాన్నే సృష్టిస్తోంది. గవర్నర్ ఈ రెండు చర్యలు సమర్థనీయమా, కాదా అన్నది పక్కన పెడితే, అసలు గవర్నర్ ప్రభుత్వాన్ని, ప్రభుత్వ చర్యలను ఎందుకు ఇంతలా టార్గెట్ చేస్తున్నారనేది పెద్ద ప్రశ్నగా కనిపిస్తోంది. ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకోవడం సహజమే అయినా, గవర్నమెంట్ అత్యున్నత రాజ్యాంగబద్ధ పదవిలో ఉన్న వ్యక్తి ఎందుకు ఈవిధంగా వివాదాస్పదమవుతున్నాడనేది పరిశీలించవలసి ఉంది. 11మంది విసిలు రాజీనామా చేయాలని గవర్నర్ డిమాండ్ చేయడంతోలుత అందరిని సంభ్రమాశ్చర్యాలకు గురిచేస్తే,ఆర్థికమంత్రిని తొలగించాలని ముఖ్యమంత్రికి రాసిన లేఖ చాలా మందిలో ఆగ్రహాన్ని కూడా కలిగించింది.తాను ప్రమాణం చేయించిన వ్యక్తి తనవిశ్వాసాన్ని కోల్పోయినప్పుడు అతడిని తాను ఎలా కొనసాగించగలనంటూ గవర్నర్ వేస్తున్న ప్రశ్న కూడా వివిధ వర్గాలలో ఆలోచనను రేకెత్తిస్తోంది. గవర్నర్ లేఖకు విజయన్ సమాధానమిస్తూ ఆ మంత్రిపై తనకు విశ్వాసం తగ్గలేదనీ, అందువల్ల ఆయన్ని తాను కొనసాగించదలిచాననీ పేర్కొనడంతోరెండు మదగజాలు ఢీకొన్నట్లుగా పరిస్థితిమారింది. ఆ 11 మంది విసిలు గవర్నర్ లేఖపై హైకోర్టుకువెళ్లడంతో కోర్టు స్టేఇచ్చింది. దానితో పరిస్థితి మరింత గందరగోళంగా తయారైంది. ఎవరి కత్తులకు వారు మరింత పదును పెట్టడంలో నిమగ్నమయ్యారు. ఇటువంటి ఘటనలే కేజ్రీవాల్ ఆప్ ప్రభు త్వం అధికారంలో ఉన్న ఢిల్లీ,పంజాబ్‌లోను, మమతా బెనర్జీ అధికారంలో ఉన్న పశ్చిమ బెంగాల్‌లోను, స్టాలిన్ అధికారంలో ఉన్న తమిళనాడులో కూడా సంభవించాయి. అంత ఎక్కువగా కాకపోయినా, తెలంగాణలో కూడా గవర్నర్, రాష్ట్ర ప్రభుత్వం మధ్య రుసరుసలు సాగుతూనే ఉన్నాయి. వర్సిటీలపై గవర్నర్ పెత్తనాన్ని తొలగిస్తూ మమత, స్టాలిన్ ప్రభుత్వాలు అసెంబ్లీలో బిల్లును ప్రవేశపెట్టి ఆమోదించాయి. ఢిల్లీ, పంజాబ్‌లో రగడ కొనసాగుతోంది. అదే తరహాలో తమ గవర్నర్ అధికారాలకు కూడా కత్తెర వేయడానికి విజయన్ ప్రభుత్వం ఆలోచనలు సాగిస్తోంది. విశ్వవిద్యాలయాలకు ఛాన్సలర్‌గా వ్యవహరిస్తున్న గవర్నర్‌ను ఆపదవి నుంచి తొలగిస్తే సగం సమస్యలు పరిష్కారమవుతాయన్నది విజయన్ ప్రభుత్వ వ్యూహం. రేపోమాపో ఆ బిల్లును ప్రభుత్వం ప్రవేశపెట్టే సూచనలున్నాయి. అయితే ఈలోగానే తన ప్రత్యేకాధికారాలను ఉపయోగించి రాష్ట్రప్రభుత్వంపై గట్టి చర్యలు తీసుకోవాలన్నది ఆరిఫ్‌ఖాన్ ఆలోచన. ఈ రెండు కత్తుల్లో ఏ కత్తికి పదును ఎక్కువో కొద్ది రోజుల్లో తేలవచ్చు. ఆ మధ్య కలాం వర్సిటీ విసిగా డా.ఎం.ఎస్ రాజశ్రీ నియామకం రద్దుచేస్తూ సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసిన తర్వాత ఆయా రాష్ట్రాల్లోని వర్సిటీల్లో గవర్నర్‌జోక్యం ఎక్కువైందని పరిశీలకులు భావిస్తున్నారు. నిజానికి అవకతవకలు ఎక్కువగా జరిగేది విద్యారంగమే కావడంతో వివాదాలు కూడా వాటి చుట్టూరా ఎక్కువగా ముసురుతున్నాయి. తనకు అధికారం ఉన్న చోట గవర్నర్లు అందుకే కొరడా ఝుళిపిస్తున్నారు. ఆరిఫ్ ఖాన్ రాష్ట్ర ఆర్థిక మంత్రిపై ఇంత ఆగ్రహం వ్యక్తం చేయడానికి కొన్ని కారణాలు కనిపిస్తాయి. ఒక సందర్భంలో బాలగోపాల్ మాట్లాడుతూ 'కేరళలోని విశ్వ విద్యాలయాల గురించి యుపి నుంచి వచ్చిన వారికి ఏం తెలుస్తుంది? బెనారస్ వర్సిటీలో సెక్యూరిటీ గార్డులు ఐదుగురువిద్యార్థుల్ని కాల్చిచంపారు.అప్పట్లో ఎంపిగా ఉన్ననేను అక్కడికి వెళ్లి చూశాను. విసికి కొన్ని డజన్లమంది గార్డులు రక్షణగా ఉన్నారు. అక్కడ చాలా విశ్వవిద్యాలయాల పరిస్థితిఇంతే' అని వ్యాఖ్యానించడంతో దానిని నిరసిస్తూ గవర్నర్ సిఎంకుతొలుత ఓ లేఖరాశారు. దానికి సిఎం నుంచి స్పందన లేకపోవడంతో బాలగోపాల్ వెంటనే రాజీనామా చేయాలంటూ మరో లేఖ రాశారు. ఆ రెండో లేఖతో గవర్నర్, ప్రభుత్వం మధ్య ఉద్రిక్తపరిస్థితి పెరిగిపోయింది. యేడాదిగా గవర్నర్, ప్రభుత్వంమధ్య వివాదాలు నడుస్తుండడంతో, గవర్నర్ అధికారాలు కత్తిరించడానికి కేరళ న్యాయశాఖ కమిషన్ చేసిన సిఫారసులను అమలు చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. అవి అమలు చేయాలంటే రాష్ట్రపతి అనుమతి తీసుకోవాల్సి ఉంటుంది. రాష్ట్రపతి అనుమతిస్తారా? అన్నది సందేహమే. ఈలోగా వివాదాలు మరింత ముదిరితే అది ప్రజాస్వామ్య మనుగడకు ప్రమాదంగా పరిణమించవచ్చు. అందుకే గవర్నర్, సిఎం తమ కత్తులను ప్రస్తుతానికైనా దాచి వేయడం ఉత్తమం. ●



ఆరిఫ్ మహ్మద్‌ఖాన్

# రష్యాకు 'డర్టీబాంబ్' ముప్పు

ఉక్రెయిన్

**గన్ని మోహన్**

ప్రపంచదేశాల్లో ఇపుడు ఒకే ఒక్కపేరు వినిపిస్తోంది. అది అణుబాంబా అంటే కానేకాదు. సామూహిక విధ్వంసమా అంటే అసలే కాదు. ఒకే ఒక్క చిన్న పేరుతో ఇపుడు ఉక్రెయిన్ ప్రపంచదేశాలను సైతం కలవరపాటుకు గురిచేసింది. అందులోను దండయాత్ర చేస్తున్న రష్యా ఇపుడు నిలువెల్లా వణికిపోతోంది. కారణం ఉక్రెయిన్ దేశం ఇపుడు ఒకే ఒక్క బాంబును ప్రయోగించేందుకు సిద్ధం అవుతోందని ప్రకటించి ఆందోళన వ్యక్తంచేసింది. అదే 'డర్టీబాంబ్' ఈపేరు గతంలో విన్నా అంతగా ప్రాచుర్యంలోకి రాలేదు. అణుబాంబు విధ్వంసం, వాటివల్ల ఒనగూరే ప్రమాదాలను హిరోషిమా, నాగసాకి నగరాలు ప్రత్యక్ష సాక్షులుగా ఇప్పటికీ మనకు చరిత్రలో కనిపిస్తుంటాయి. అలాంటిది ఇపుడు రష్యా ఆరోపిస్తున్నట్లుగా ఉక్రెయిన్ ప్రయోగించే ఈ డర్టీ బాంబువల్ల వచ్చే నష్టాలేమిటి?అసలు డర్టీబాంబ్ అంటేనే అణుబాంబా? లేక ప్రత్యామ్నాయమా? అన్నదే ఇపుడు ప్రపంచ వ్యాప్తంగా నలుగుతోంది. యురేనియం వంటి అణుధార్మిక పదార్థాలను కలిపి మిశ్రమంచేసి తయారు చేస్తారు.సాంప్రదాయ పేలుడు పదార్థాలు పేలినపుడు వాటితోపాటు ఉన్న అణుధార్మిక పదార్థాలు గాలిలో కలిసి అపారమైనప్రాణనష్టం కలిగిస్తుంది.ఈ బాంబుకు అణుబాంబులో ఉపయోగించే తరహా అత్యంతశుద్ధి చేసిన అణుధార్మికపదార్థం ఏమీ అవసరం లేదని ఆసుపత్రులు,అణువిద్యుత్‌ప్లాంట్లు,పరిశోధన ల్యాబ్‌లో ఉండే అణుధార్మిక పదార్థాలనే ఈ బాంబుల్లో ఉపయోగిస్తారు. ఇప్పటివరకూ డర్టీబాంబు విజయవంతంగా ప్రయోగించలేకపోయారు. కొన్ని ప్రయత్నాలే జరిగాయి. ఇపుడు గడచిన ఏడునెలలుగా ఉక్రెయిన్‌పై దండయాత్రసాగిస్తున్న రష్యాపై ఫోకస్‌పెంచిన ఉక్రెయిన్ డర్టీబాంబు ప్రయోగిస్తోందన్న ఆరోపణలు పెంచింది. అమెరికా,ఫ్రాన్స్,తుర్కియే దేశాల రక్షణమంత్రులతోకూడా రష్యా రక్షణమంత్రి సెర్గేయి షోయిగు ఈ అంశం ప్రస్తావించారు. అంతేకాకుండా ఐక్యరాజ్య సమితి భద్రతామండలిలోకూడా రష్యా ఇదే ఆరోపణలుచేసింది. డర్టీబాంబు ఉపయోగించడం అణుఉగ్రవాదచర్యలకు బీజం వేసినట్లేనని, అదేజరిగితే రష్యా అణుయుద్ధానికి మొగ్గుచూపించక తప్పదన్న పరోక్ష హెచ్చరికలుకూడా చేసింది.అయితే రష్యా వ్యాఖ్యలను బ్రిటన్, ఫ్రాన్స్ అమెరికా దేశాలు తిరస్కరించినా రష్యా తనకుమద్దతున్న దేశాల సాయంతో ఈ ప్రచారాన్ని ముమ్మరంచేసింది. వాస్తవానికి డర్టీబాంబును ప్రయోగిస్తున్నట్లు ఉక్రెయిన్‌నుంచి కూడా ఎలాంటి నిఘా సంస్థల హెచ్చరికలులేవు.దేశ అధ్యక్షుడు వోలోదిమిర్ జెలెన్‌స్కీమాత్రం యుద్ధంలో వెలువడే చెత్త, విషవాయువు అంతా కూడా రష్యావల్లనేవస్తోందని ప్రత్యారోపణలుచేసారు. అంతేకాదు రష్యా తనకు వ్యూహాత్మక మిత్రదేశంగా ఉన్నభారత్‌ను కూడా ఈ విషయమై సంప్రదింపులు జరిపి ఉక్రెయిన్ చర్యలను ఖండించేవిధంగా ప్రయత్నాలుచేసింది.అందులో భాగమే రక్షణమంత్రి చేసిన ప్రకటన అని తెలుస్తోంది.అణ్వాయుధాలకంటే చౌకగా వేగంగా ఇలాంటిపదార్థాలతో డర్టీబాంబును తయారు చేయవచ్చని అణుపరిశోధనరంగాల నిపుణుల విశ్లేషణ. వీటిని వాహనాల్లోకూడా సులువుగా తీసుకుపోవచ్చు. ఈ అణుధార్మికత సోకితే కేన్సర్ వంటి తీవ్రజబ్బులు వస్తాయి.ఈ బాంబుపేలిన ప్రాంతం చుట్టూ అత్యంత భారీ విస్తీర్ణంలో జనావాసాలను పూర్తిగాఖాళీచేయాలి. అమెరికా శాస్త్రవేత్తల సమాఖ్య లెక్కలప్రకారంతొమ్మిది గ్రాముల కోబాల్ట్60ని, ఐదు కిలోల టిఎన్‌టిని న్యూయార్క్‌లోని మన్‌హట్టన్ శిఖరాగ్రంపై పేల్చితే ఈ నగరం దశాబ్దాలపాటు నివాసయోగ్యంకాకుండాపోతుంది. అందువల్లనే ఈ డర్టీబాంబులను'సామూహికవిధ్వంసక ఆయుధం'గా కూడాపిలుస్తారు.ఈ డర్టీబాంబులోనింపే పొడి మరీపలుచగా ఉండి బాంబుపేలినపుడుగాలిలోకి విడుదలై భారీప్రాంతాలను చుట్టుముట్టేస్తుంది. ఫలితంగా అత్యధికశాతం ప్రాణనష్టం, విధ్వంసం కూడా జరుగుతుందని అంచనా.1996లో చెచెన్యా తిరుగుబాటుదారులు మాస్కోలోని ఇజమాయిలోవోపార్కులో డైనమైట్ సిజిఎం137 బాంబును పెట్టినా భద్రతా సంస్థలు నిర్వీర్యం చేసాయి.1998లో చెచెన్యాలోని రైల్వేస్టేషన్‌వద్ద పెట్టిన డర్టీబాంబుకూడా ఆ దేశ ఇంటెలిజెన్స్ సర్వీస్ నిర్వీర్యం చేసింది.అల్‌ఖైదా సంబంధాలున్న బ్రిటిషర్ ధీరేన్‌బాలోట్‌ను డర్టీబాంబుతో అమెరికా బ్రిటన్‌లలో దాడిచేసాడన్న అభియోగాలపై30ఏళ్ల జైలుశిక్ష విధించారు.అలాగే ఆల్‌ఖైదాతో లింకులున్న మరోఅమెరికన్ డర్టీబాంబుదాడికి ప్లాన్‌చేసాడన్నఆరోపణలపై చికాగోలో అరెస్టుచేసి 21సం॥ జైలుశిక్ష విధించారు.దీన్నిబట్టే చరిత్రలో 'డర్టీబాంబ్'కుఉన్న ప్రాధాన్యత తెలిసిపోతోంది.రష్యాకు ఇప్పటివరకూ చెచెన్యా, చైనా,పాకిస్థాన్ వంటిదేశాలు ఉక్రెయిన్‌పై దండయాత్రలో మాటసాయం చేస్తున్న సంగతి తెలిసిందే. కొన్ని దేశాలనుంచి పరోక్షంగామిలిటరీ వలంటీర్లు సైనిక సేవలందిస్తూనాటో చర్యలను తిప్పికొట్టే యత్నాలు చేస్తున్నారు.ఈ నేపథ్యంలో ఉక్రెయిన్ డర్టీబాంబు ప్రకటించిన పక్షంలో కేవలం అది రష్యాను టార్గెట్ చేసుకుని మాత్రమే ఉంటుంది.రష్యాపై డర్టీబాంబు ప్రయోగం మద్దతిస్తేరానురాను ప్రపంచదేశాల్లో ఈ అణుధార్మికశక్తి ఉన్న డర్టీబాంబు ప్రయోగాలు పెచ్చుమీరిపోతాయి. అందుకే ముందు రష్యాను'అణుయుద్ధం'మాటలనుంచి తప్పించేందుకు ప్రపంచదేశాలు నడుంబిగించాయి.అమెరికా అధ్యక్షుడు జోబైడెన్‌సైతం అణు యుద్ధానికి తెరతీస్తే తీవ్రపరిణామాలుంటాయని హెచ్చరించిన సంగతి తెలిసిందే. ఇపుడు ఉక్రెయిన్‌పై రష్యాచేస్తున్న 'అణు' హెచ్చరికలకు దీటుగా జెలెన్‌స్కీ'డర్టీబాంబు' ప్రయోగానికి తెరతీస్తే రష్యాకే ఎక్కువముప్పు ఉంటుంది.అంతేకాకుండా పరిసరాల్లోని బెలారస్, మాల్డోవా, హంగరీ, స్లోవేకియా,పోలెండ్ వంటిదేశాలకు అణుధార్మికముప్పు ఎదురవుతుంది. ఇందుకోసమే రష్యాతోపాటు ఇపుడు ఉక్రెయిన్‌ను కూడా ఈ చర్యలనుంచి వారించేపరిస్థితి అగ్రరాజ్యాలకు ఎదురైందని చెప్పకతప్పదు. ●



డర్టీబాంబ్

# మాటల్లోనే పర్యావరణ పరిరక్షణ!



రుద్రరాజు

వాతావరణ మార్పులతో కలిగే వినాశకరమైన పర్యవసానాల నుంచి భూగ్రహాన్ని రక్షించేందుకు భారత్ నేతృత్వంలో అంతర్జాతీయ కార్యాచరణకు మరోఅడుగుపడింది. అదే మిషన్ లైఫ్ (ఎల్ఐఎఫ్ఇ) లైఫ్‌స్టైల్ ఫర్ ది ఎన్విరాన్‌మెంట్. అంటే పర్యావరణ పరిరక్షణను ఒక సామూహిక ఉద్యమంగా మార్చే దిశగా ప్రజలందరూ తమ జీవన శైలిని మార్చుకోవడం.ప్రధాని నరేంద్రమోడీ ఈ మధ్యగుజరాత్‌లో కేవడీయాలోని ఐక్యతా విగ్రహం వద్ద ప్రధానితోపాటు ఐక్యరాజ్య సమితి ప్రధాన కార్యదర్శి ఆంటోనియో గుటెర్రస్ ఈమిషన్‌ఆరంభించారు.గ్లాస్గోలో నిర్వహించిన కాప్ 26 సమావేశంలోనే భారత ప్రధాని ఈ లైఫ్ కార్యక్రమాన్ని ప్రతిపాదించడం జరిగింది. ఈ కార్యక్రమ ప్రతిపాదనకు గల కారణాలు పరిశీలిస్తే ప్రపంచంలో ప్రతిచోట వాతావరణ మార్పుల ప్రభావం కనిపిస్తూ ఉంది. అయితే వాతావరణ మార్పుల ప్రభావం అనేది విధానపరమైన సమస్య తప్ప వ్యక్తిగత బాధ్యతకాదు అనేఅభిప్రాయం సాధారణంగా ఎక్కువ మంది ప్రజల్లో నెలకొని ఉంది. దీని కారణంగానే పర్యావరణానికి జరిగే హానిని అరికట్టవలసిన బాధ్యత దేశీయ ప్రభుత్వాలు, అంతర్జాతీయ సంస్థలదే అనే భావం అందరిలో నాటుకుపోయింది. అయితే ఈ వాతావరణ మార్పులకు ప్రజలు కూడా కారణం అనేది దానికి విస్తృత ప్రచారం కలుగలేదనే చెప్పవచ్చు. ముఖ్యంగా పర్యావరణ విధ్వంసానికి ప్రపంచంలో గల కొన్ని దేశాలు ఎక్కువ కారణం కాగా దాని ఫలితాన్ని మాత్రం అన్ని దేశాలు భరిస్తున్నాయి.అయితే ఈ విషయంలో సదస్సులు పేరిట ప్రభుత్వాలు అంతర్జాతీయ సంస్థలు చర్చలు చేయడం లక్ష్యాలు ప్రకటించడం తప్ప వాస్తవంలో వాతావరణ మార్పులను అరికట్టగలగడం అనేది జరగడం లేదనే చెప్పవచ్చు. ఈ విషయంలో ప్రజలను దీనిలో భాగస్వామ్యం చేసి పర్యావరణ పరిరక్షణ కోసం ప్రజల జీవన శైలిని మార్చుకోవడం తప్పనిసరి అని వారిని చైతన్యవంతులను చేయగలిగితే మంచి ఫలితాలు సాధించగలం అనేది లైఫ్ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యం. అంటే ప్రతీ ఒక్కరూ దీనిని ప్రాథమిక బాధ్యతగా గుర్తించాలి. అప్పుడే జీవన శైలిలో వచ్చే మార్పుల ద్వారా పర్యావరణానికి గొప్పలు చేసిన వారం అవుతాం. అయితే ఈ విషయాన్ని పరిగణనలోకి తీసుకోవడంలో మాత్రం మన శ్రద్ధ చూపడం లేదు. ముందుగా మనం తీర్చుకునే అవసరాలు, పొందే సౌకర్యాలవలన పర్యావరణానికి ఎంత హాని కలుగుతుంది అనేది మనం గుర్తించగలగాలి. అంటే ఇక్కడ అవసరాలు వాయిదా వేయమని కాదు. సహజ వనరులు దుర్వినియోగం జరగకుండా వాటిని వినియోగించగలగాలి. అప్పుడే మనం పర్యావరణానికి మేలు చేసిన వాళ్లం అవుతాం. దీనికి భిన్నంగా ఇదొక విధానపర సమస్యగా భావించి సదస్సులు తీర్మానాలు థీమ్‌లు ప్రకటించుకుంటూపోతే ప్రయోజనం మాత్రం శూన్యమనే చెప్పాలి. వాతావరణ మార్పుల వలన గ్లోబల్ వార్మింగ్ ఉధృతమై హిమానీనదాలు కరిగి సముద్ర మట్టాలు పెరిగిపోయే ప్రమాదం పొంచి ఉంది. నదులు ఎండిపోతున్నాయి. మరొకపక్క మనం అవసరానికి మించి వినియోగించే వనరులవలన పరిశ్రమలనుంచి వెలువడే వాయువులు వలన,వాహనాలు నుంచి వెలువడే వాయువుల వలన రోజురోజుకు భూతాపం పెరిగిపోవడం చూస్తూనే ఉన్నాం. ఎడారీకరణ తీవ్రత కూడా రోజురోజుకూ పెరిగిపోతూ ఉంది. ఇటువంటి క్లిష్ట సమయంలో ఈ భూగోళంపై మెరుగైన జీవనాన్ని మనం కొనసాగించాలంటే భూగోళాన్ని కూడా మెరుగ్గా ఉంచాలి.దానికి ఈ భూగోళంపై గల మనందరమూ వ్యక్తిగతంగానూ,సమూహంగానూ బాధ్యతలు చేపట్టవలసిన అవశ్యకత ఉంది. దానికి అవసరం అయిన, మనం చేపట్టవలసిన కార్యక్రమాలపై మిషన్ లైఫ్ మనకు దిశానిర్దేశం చేస్తోంది. ఈ కార్యక్రమం మనల్ని భూగోళ హితాన్ని కోరేవారుగా మారుస్తుంది. మన లక్ష్యాన్ని మనకు ఎల్లవేళా గుర్తుచేస్తూ ఉంటుంది.పర్యావరణానికి ప్రియమైన జీవన శైలిని ఇది ప్రసాదిస్తుంది. అంటే పర్యావరణంపై మనకు వ్యక్తిగత బాధ్యత లేకపోవడం వలన గతంలో ఎంత నష్టపోయాం అనేది గుర్తెరిగేలా చేస్తూ వర్తమానంలో పర్యావరణ హితంగా మన బాధ్యతలను చేపడుతూ భావితరాల వారి ప్రయోజనాలను కాపాడే దిశగా ఇది మార్గనిర్దేశం చేస్తుంది. ప్రభుత్వాలు



విధానపరంగానే కాదు వ్యక్తులు కూడా తమ ప్రాథమికబాధ్యతగా చేపట్టినప్పుడే సుస్థిర అభివృద్ధి సొంతం అవుతుంది. అందరూ కలిసికట్టుగా,దృఢంగా పనిచేసినప్పుడే సుస్థిరఅభివృద్ధి ముందుకు సాగుతుంది. సులువుగా,సమర్థవంతంగా ఉండే పర్యావరణ హితకరమైన పనులు చేసేవిధంగా ప్రజలను ప్రోత్సహించడం, ఈ పనులను ప్రజలు తమ దైనందిన జీవితంలో ఆచరించే విధంగా ప్రేరేపించడం, మారుతున్న డిమాండ్‌కు తగినట్లుగా వేగంగా స్పందించే విధంగా పరిశ్రమలు, మార్కెట్లను ప్రోత్సహించడం, సుస్థిర వినియోగానికి,ఉత్పత్తికి మద్దతునిచ్చే విధానాలను రూపొందించాలని ప్రభుత్వాలను, పరిశ్రమలను ప్రోత్సహించడం ఈ కార్యక్రమం లక్ష్యాలు. భారతదేశం దృష్ట్యా చూస్తే రీయూజ్, రెడ్యూస్, రీసైకిల్ అనేవి మన సంస్కృతిలో ఎప్పటి నుండో భాగంగా ఉన్నప్పటికీ క్రమేపీ వాటికి మనం తిలోదకాలు ఇస్తూ వస్తున్నాం.దానివల్లనే నేడు వాతావరణంలో ప్రతికూల మార్పులు చవిచూస్తున్నాం. ఈ మార్పుల ప్రభావాన్ని అరికట్టాలి అంటేమన ఆలోచనలు ప్రపంచంతో పంచుకుని మనం ప్రపంచానికి మార్గదర్శకంగా నిలవాలి అనేది భారతప్రభుత్వ ఆశయం.ఈ ఆశయం సాధనకు ప్రజల భాగస్వామ్యం ప్రధానం. దీనికోసం ప్రభుత్వ త్రిముఖ వ్యూహాన్ని కూడా సిద్ధం చేసింది. వాతావరణ మార్పుల ప్రభావంతో ఏదో ఒక దేశానికి చెందినదికాదు. దీనికి సరిహద్దులు లేవు.మనం ఒక్కరమే జాగ్రత్తలు పాటించినా ప్రయోజనం ఉండదు. ఈ భోగోళంపై సమిష్టిపోరు జరపాలి. ఎందుకంటే వాతావరణ మార్పుల ఫలితంగా ఏర్పడిన గ్లోబల్ వార్మింగ్ అరికట్టాలి. ఇది మొత్తంగా భూగోళం సమస్య దీనిపై సమిష్టి పోరు జరిపితేనే తప్ప సత్ఫలితాలు సాధించలేం. ఇది ఈ భూమిపై ఉన్న ప్రజలందరి బాధ్యత. మన మనుగడ మాత్రమే కాదు భావితరాల వారి మనుగడ కూడా దృష్టిలో పెట్టుకుని మనం బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన అవసరం ఎంతైనా ఉంది అనేది ప్రతి ఒక్కరు గమనించే సమయం నేడు ఆసన్నమయింది.దీనికి ప్రకృతి పట్ల మనం చూపే సంప్రదాయాలకు సాంకేతికతను జోడించి చేయడం ద్వారా మిషన్ లైఫ్ ఉద్యమ లక్ష్యం సఫలీకృతం అవుతుంది అని భారత్ భావన. మనకు ఉన్నది ఒకే భూమి. దానిని కాపాడుకోవాలి అంటే పలు ప్రయత్నాలు చేయాలి. అప్పుడే వాతావరణ మార్పులను అరికట్టగలుగుతాం. దీనికి అత్యుత్తమ మార్గం పొదుపుగా వినియోగం, రీ సైకిల్ అనే సూత్రాలను అనుసరించడం అనేది అందరి తక్షణ కర్తవ్యంగా గుర్తెరగాలి. ఆనాడే రాబోయే తరాలకు మనం భద్రమైన భవిష్యత్తును అందించి సుస్థిర అభివృద్ధిని సాధించగలుగుతాం. మెరుగైన పర్యావరణాన్ని ప్రపంచ ఆరోగ్యాన్ని సాధించడానికి గాను చేసే ప్రయత్నమే మిషన్ లైఫ్. గతంలో కూడా పర్యావరణం పరిరక్షణకై శిలాజేతర ఇంధనాలు అవశ్యకతను దృష్టిలో ఉంచుకుని భారత్ అంతర్జాతీయ సౌరవేదిక అనే ప్రతిపాదనను తీసుకువచ్చింది. ఒక సూర్యుడు, ఒక ప్రపంచం, ఒకే గ్రిడ్, అనే కార్యక్రమాన్ని ప్రపంచం ముందు ఉంచింది. చాలా దేశాలు ఈ విషయంలో భారత్ కృషిని ప్రశంసించాయి. ఈ వ్యూహంలో భాగస్వామ్యం కావటానికి కొన్ని దేశాలు తమ సంస్థితను వ్యక్తం చేశాయి. అయితే విధానపరంగా భారత ప్రభుత్వ ప్రతిపాదనలు బాగానే ఉన్నా కార్యాచరణలో మాత్రం వెనుకబడి ఉన్నాయి. పర్యావరణ పరిరక్షణలో అడవులు కూడా ప్రధాన పాత్ర వహిస్తాయి. అయితే ఈ మధ్యకాలంలో ప్రభుత్వం అటవీ చట్టానికి చేపట్టిన సవరణలు చూస్తే 33 శాతం అడవులు కొనసాగింపు అనేది సాధ్యం కాదు అనేది స్పష్టం అవుతోంది. అదేవిధంగా పర్యావరణ కాలుష్యానికి తీవ్రహాని కలిగింపచేసే ప్లాస్టిక్ ఉత్పత్తుల విషయంలో ముఖ్యంగా సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను జులై1వ తేదీ నుండిబ్యాన్ చేస్తున్నాం అని ప్రకటించినా వాస్తవంలో మాత్రం అవి అమలు చేయలేకపోతున్నారు. ఉత్పత్తి దశలోనేవాటిని కట్టడి చేయడంలో విఫలం కావడం మనం చూస్తూనేఉన్నాం. యధేచ్ఛగా నీటి కాలుష్యం వాయు కాలుష్యం జరిగిపోతూనే ఉంది. వెరసి కర్బన ఉద్గారాల కట్టడిలో ఆశించిన లక్ష్యాలను చేరుకోలేకపోయాం. ఈ సందర్భంలో ప్రభుత్వాలు విధానపరంగా పర్యావరణ పరిరక్షణకు చిత్తశుద్ధితో కఠిన చర్యలు చేపట్టిన నాడు ప్రజలు కూడా అదే రీతిలో తమ బాధ్యతలు గుర్తెరిగి ముందుకు వచ్చే అవకాశం ఉంటుంది. ప్రభుత్వ విధానాల పట్ల చిత్తశుద్ధి చూపకుండా ప్రజల బాధ్యతలు గురించి ఎన్ని అవగాహన కార్యక్రమాలు నిర్వహించినా దాని వలన పెద్ద ఫలితం ఉండకపోవచ్చు. మనం ప్రపంచానికి మార్గదర్శనం చేసే ముందు మన దేశంలో వాటి అమలు ద్వారా సత్ఫలితాలు సాధించిన నాడు మిగిలిన దేశాలు మనల్ని అనుసరిస్తాయి అనడంలో ఎటువంటి సందేహం లేదు. ఆనాడే సుస్థిర అభివృద్ధి లక్ష్యానికి సార్థకత చేకూరుతుంది.●



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి , జిల్లా న్యాయసేవాధికార సంస్థ చైర్మన్ వైవిఎస్‌బిజి పార్ధసారధి

# గుంటూరు వార్త




ఉన్నతి పథకం ద్వారా గుంటూరు జిల్లాలోని 1020 మంది ఎస్సీ, ఎస్టీ స్వయం సహాయక సంఘ సభ్యులకు రూ.5.10 కోట్ల చెక్కును అందజేస్తున్న చిత్రం

## ప్రజల్లో మార్పు, సమాజం పట్ల బాధ్యతతోనే
# సమస్యల పరిష్కారం

**గుంటూరు జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయసేవాధికార సంస్థ చైర్మన్ వైవిఎస్‌బిజి పార్ధసారధి**








**గుంటూరు, అక్టోబర్ 29, ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రజల్లో మార్పు వచ్చి సమాజం పట్ల బాధ్యతగా వ్యవహరిస్తూ అవకాశవాదంను విడనాడినపుడే సమస్యల పరిష్కారం సాధ్యమవుతుందని జిల్లా ప్రధాన న్యాయమూర్తి , జిల్లా న్యాయసేవాధికార సంస్థ చైర్మన్ వైవిఎస్‌బిజి పార్ధసారధి అన్నారు. శనివారం స్థానిక విద్యానగర్ ఎక్స్ టెన్షన్ ఏరియా సుగాలి కాలనీలోనిర్వహించిన న్యూ మాడ్యూల్ లీగల్‌సర్వీస్ క్యాంపులో జిల్లా న్యాయసేవాధికార సంస్థ చైర్మన్ వైవిఎస్‌బిజీ పార్ధసారధి, జిల్లా సంయుక్త కలెక్టర్ జి.రాజకుమారి, అదనపు జిల్లా న్యాయమూర్తి , ఎస్సీ,ఎస్టీ స్పెషల్ కోర్టు జడ్జి రామ్ గోపాల్, జిల్లా ఎస్పీ ఆరిఫ్ హఫీజ్ , జిల్లా న్యాయసేవాధికార సంస్థ సెక్రటరీ రత్నకుమార్, నగరపాలక సంస్థ కమిషనర్ కీర్తి చేకూరిలతో కలిసి పాల్గొన్నారు. ఈసందర్భంగా జరిగిన సభలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి పార్ధసారధి మాట్లాడారు.. ప్రజలందరూ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని,సహజ న్యాయ సూత్రాలను గౌరవిస్తూ ఇతరులకు ఇబ్బందులు కల్గించే పనులు చేయరాదన్నారు. చట్టాలపై ప్రతి ఒక్కరికీ అవగాహన కల్పించి వారి హక్కులకు భంగం వాటిల్లినపుడు న్యాయస్థానాలను ఆశ్రయించటంపై అవగాహన కల్పించటం కోసం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ద్వారా న్యూ మాడ్యూల్‌లీగల్ సర్వీస్ క్యాంపులు నిర్వహిస్తునానమన్నారు. బడుగు, బలహీన వర్గాలు నివసిస్తున్న ప్రాంతమైన సుగాలీ కాలనీలో ఈ క్యాంపు నిర్వహించటం ద్వారా క్షేత్రస్థాయిలోఉన్న సమస్యలను తెలుసుకుని వాటికి జిల్లా యంత్రాంగం సహకారంతో పరిష్కార మార్గం చూపించటం జరుగుతుందన్నారు.ప్రభుత్వం కల్పిస్తున్నఅవకాశాలను సద్వినియాఎగం చేసుకుని పిల్లలకు చదువుచెప్పించాలని, దీని వలన సమాజంలో ఉన్న ఉన్నత అవకాశాలను వినియోగించుకోగలుగుతారన్నారు. ఇక్కడ నివసిస్తున్న ఎక్కువ మంది ఆటోలు నడుపుతూ జీవనోపాధి పొందుతున్నారని ,మీరు ఆటో నడుపుతున్నపుడు మీ కుటుంబాల వలే ఎదుట వారి కుటుంబాలు కూడ ఇబ్బంది పడకూడదనిరహదారి భద్రత నియామాలు కచ్చితంగా పాటించాలని అన్నారు. ఆస్తి వివాదాలు, భార్యభర్తల మధ్య గొడవలు తదితర రాజీ పడదగ్గ కేసులు వీటిలో40 వేల వరకు ఉన్నాయని, న్యాయసేవాధికార సంస్థ కల్పిస్తున్న ఫ్రీ సెటిల్మెంట్‌ను సద్వినియాగం చేసైఉకుని కక్షిదాఉలు పరిష్కరించుకోవాలన్నారు. జిల్లా న్యాయసేవాధికరా సంస్థలో జాతీయ లోక్‌అదాలత్ నవంబర్ 12న నిర్వహిస్తున్నందున రాజీపడదగ్గ కేసులకు సంబంధించి కక్షిదారులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని కేసులు పరిష్కరించుకుని సుఖంగా, సంతోషంగా ఉండాలని కోరారు. సంయుక్త కలెక్టర్ జి.రాజకుమారి, అదనపు జిల్లా న్యాయమూర్తి , ఎస్సీ,ఎస్టీ స్పెషల్ కోరు జడ్జి రామ్‌గోపాల్, జిల్లా ఎస్పీ ఆరిఫ్ హఫీజ్, జిల్లా న్యాయసేవాధికార సంస్థ సెక్రటరీ రత్నకుమార్, జిఎంసి కమిషనర్ కీర్తి చేకూరి తదితరులు రప్రసంగించారు.. ఈసందర్భంగా ఉన్నతి పథకం ద్వారా గుంటూరు జిల్లాలోని 1020 మంది ఎస్సీ, ఎస్టీ స్వయం సహాయక సంఘ సభ్యులకు రూ.5.10 కోట్ల చెక్కును, విద్యార్థులు భోజనం పళ్లెం, గ్లాసులను అందించారు. సమావేశం అనంతరం ముఖ్యఅతిథులు కాలనీలోపర్యటించారు. డిఆర్డీఎ పీడీ హరిహరనాథ్, జ్యుడీషియల్ అధికారులు, జిల్లా అధికారులు, ప్యానల్ లాయర్లు, పారాలీగల్ వాలంటీర్లు, సుగాలీ కాలనీ పెద్దలు,స్థానికప్రజలు పాల్గొన్నారు.

## రక్షణశాఖ సైంటిఫిక్ సలహాదారు సతీష్‌రెడ్డికి ఘనస్వాగతం





**గుంటూరు, అక్టోబర్ 29, ప్రభాతవార్త ప్రతినిధి:** శనివారం సాయంత్రం ఆచార్య నాగార్జున వర్సిటీకి విచ్చేసిన భారత దేశ రక్షణ శాఖ మంత్రి సైంటిఫిక్ సలహాదారు డాక్టర్ జి.సతీష్‌రెడ్డిని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి, వర్సిటీ రాజశేఖర్, అసిస్టెంట్‌కలెక్టర్ శివనారాయణ శర్మ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలుఅందించి స్వాగతం పలికారు. సైంటిఫిక్ సలహాదారు డాక్టర్ జి.సతీష్‌రెడ్డిని కలిసినవారిలో గుంటూరు ఆర్డీఒ ప్రభాకరరెడ్డి, పెదకాకాని తహశీల్దార్ రత్నం, ఎఎన్‌యు అధికారులున్నారు.

## 80శాతం పక్షవాతాలు నివారించదగినవే

**గుంటూరు మెడికల్, అక్టోబర్ 29, ప్రభాతవార్త :** పక్షవాతం పట్ల ప్రజల్లో అవగాహన లేమి కారణంగా మరణాలు సంభవిస్తున్నాయని,80శాతం పక్షవాతాలు నివారించదగినవేనని న్యూరో సైన్సస్ అసోసియేషన్ అధ్యక్షులు సీనియర్ న్యూరాలజిస్టు డాక్టర్ రామా తారక్ నాథ్ పేర్కొన్నారు.వరల్డ్ డేని పురస్కరించుకొని న్యూరో సైన్సస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నగరంలోని న్యూరాలజిస్టులు సంయుక్తంగా పక్షవాతంపై అవగాహన నడకను నిర్వహించారు.ఈ సందర్భంగా సంఘ కోశాధికారి




డాక్టర్ చక్కా శివరామకృష్ణతో కలసి డాక్టర్ తారక్ నాథ్ మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా సంభవించే మరణాల్లో గుండెపోటు తర్వాత పక్షవాతం అతిపెద్ద మృత్యుకారకంగా పరిగణిస్తుందన్నారు.గతంలో వయస్సు పైబడిన వారిలో మాత్రమే కనిపించే పక్షవాత నేడు తీవ్ర మానసిక ఒత్తిడి కారణంగా చిన్న వయస్సు వారిలో సంభవిస్తుందన్నారు. సీనియర్ న్యూరాలజిస్టు డాక్టర్ చక్కా శివరామకృష్ణ మాట్లాడుతూ మధుమేహం,రక్తపోటును నియంత్రణలో ఉంచుకుంటూ ధూమపానం,మధ్యపానం వంటి చెడు వ్యసనాలకు దూరంగా ఉండటం శ్రేయస్కరం.అనుదిన వ్యాయామం,ఒత్తిడిని అధిగమించేలా జీవనశైలి ప్రమాణాల్లో మార్పులు చేసుకోవడం వలన పక్షవాతమే రాకుండా నివారించవచ్చని స్పష్టం చేశారు.కార్యక్రమంలో న్యూరాలజిస్టులు కుమారవేలు,నూతక్కి శ్రీనివాస్,బిందు నర్మద,హరిత చౌదరి,హిమబిందు,పెంచలయ్య,శరత్‌చంద్ర,పవన్,చందన,గంటా శ్రీనివాస్,నటరాజ్ ప్రవీణ్,రాజేంద్ర,సజ్జా కళ్యాణ్ చక్రవర్తి,సుజాత తదితరులు పాల్గొన్నారు.

## లాలుపురంలో ఘనంగా నాగులచవితి వేడుకలు

**లాలుపురం(గుంటూరు), అక్టోబరు 29, ప్రభాతవార్త:** గుంటూరు మండలం లాలుపురంలో శనివారం నాగులచవితి వేడుకలను ప్రజలు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. జాతీయరహదారి సమీపంలోని సుబ్రహ్మణ్యస్వామి ఆలయం సమీపంలోని పుట్ట వద్ద భక్తులు ఉదయాన్నే బారులు తీరారు. పుట్టవద్ద పసుపుకుంకుమలతో పూజలు చేశారు. ఈ సందర్భంగా శ్రీవల్లీసమేత సుబ్రహ్మణ్యస్వామి వారికి ప్రత్యేక అలంకారాని ఏర్పాటు చేశారు. అలాగే చెరువు కట్ట లక్ష్మీతిరుపతమ్మ ఆలయం సమీపంలోని పుట్ట వద్ద పూజలు నసాగించారు. అంకిరెడ్డిపాలెం బీసీ కాలనీ పుట్టవద్ద భక్తులు పూజలు జరిపారు.



## సైన్స్ అండ్ టెక్నాలజీలో భారత్ అద్వితీయ ప్రగతి




వర్సిటీలో రక్షణశాఖ సైంటిఫిక్ సలహాదారు సతీష్‌రెడ్డిని సన్మానిస్తున్న వీసి ప్రొఫెసర్ రాజశేఖర్ (మెయిన్‌లో)

## 'పోలీసుల సేవలు ప్రశంసనీయం'

**గుంటూరు, అక్టోబరు 29, ప్రభాతవార్త:** సమాజానికి పోలీసులు అందిస్తున్న సేవలు అమూల్యమని ఏఆర్ ఏఎస్పీ కె.కోటేశ్వరరావు సూచించారు. జిల్లా ఎస్పీ అరిఫ్ హాఫీజ్‌ఆదేశాల మేరకు అమరవీరుల సంస్మరణ ఉత్సవాల్లో భాగంగా శనివారం నల్లచెరువులోని మహావీర్ మెమోరియల్ జూనియర్ కళాశాలతో పాటుగా పలు విద్యాలయాల్లోపలు కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్బ ంగా శాంతి భద్రతల పరిరక్షణకు పోలీసులు తీసుకొంటున్న చర్యలు, పోలీసుల చట్టాలు తదితర అంశాల గురించి ఆయనవిద్యార్థులకు చక్కగా వివరించారు. కార్యక్రమంలో లాలాపేట సీఐ సుబ్బారావు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



## బాలల హక్కుల పరిరక్షణకు కృషిచేయాలి

**గుంటూరు, అక్టోబరు 29, ప్రభాతవార్త:** సమాజంలోని ప్రతి ఒక్కరూ బాలల హక్కుల పరిరక్షణకు కృషిచేసి వారి ఎదుగుదలకు తోడ్పడాలని రాష్ట్ర వాత్సల్య ప్రాజెక్ట్ మేనేజర్‌సీహెచ్ విజయ్‌కుమార్ అన్నారు. నగరంలోని బ్రాడీపేట బీహెచ్ కళాశాలలో శనివారం జాయ్ ఫౌండేషన్ ఇండియా ఆధ్వర్యంలో 'బాలల హక్కులు–సంపూర్ణ ఎదుగుదలకు తోడ్పాటు' అనే అంశంపై సమావేశం జరిగింది. కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిధిగా విచ్చేశారు. జాయ్ ఫౌండేషన్ ఇండియా అధ్యక్షులు రవి కొత్తపల్లి మాట్లాడుతూ పిల్లలవికాసానికి దోహదపడే అంశాలను వివరించారు. కార్యక్రమంలో చైల్డ్‌లైన్ కౌన్సిలర్ పి.ప్రమీలారాణి, సహాయ కార్మికశాఖ అధికారి టి.అంబాశేఖర్, జిల్లా బాలల రక్షణాయూనిట్‌లీగల్ అండ్ ప్రొబేషన్ అధికారి బి.వాసంతి, బచ్చన్ బచావో ఆందోళన్ రాష్ట్ర కోఆర్డినేటర్ జి.తిరుపతిరావు తదితరులు సదస్సులో పాల్గొని ప్రసంగించారు. కార్యక్రమంలోఅధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




## బైక్ దొంగలు అరెస్ట్ - 11 వాహనాలు స్వాధీనం

**గుంటూరు క్రైం, అక్టోబరు 29, ప్రభాతవార్త:** నగర ప్రాంతంలో బైక్‌లను చోరీ చేసే ముఠాను శనివారం కొత్తపేట పోలీసులు అరెస్ట్ చేశారు. వారి నుంచి సుమారు రూ.6.5లక్షల విలువచేసే 11 బైక్‌లను స్వాధీనం చేసుకున్నారు. అరెస్ట్ వివరాలను ఈస్ట్ డీఎస్పీ సీతారామయ్య విలేకరులకు తెలిపారు. గుంటూరు నల్లచెరువు అర్కర్స్ కాలనీకి చెందినచల్లా ఏసుబాబు, , డీఎస్ నగర్ 11వ లైనుకు చెందిన నుసుం విష్ణు, కాకాని రోడ్డుకు చెందిన గుంజి లక్ష్మీమోహన్, నల్లచెరువు వర్కర్స్ కాలనీకి చెందిన తురకా వెంకటస్వామి,సంగడిగుంటకు చెందిన చల్లా గణేష్‌లు ఒక ముఠాగా ఏర్పడ్డారు. వీరు చిన్ననాటి నుంచి స్నేహితులు. దుర్వసనాలకు బానిసలుగా మారి చోరీలకు అలవాటు పడ్డారు. దొంగిలించిన వాహనాలను విక్రయించాలంటే వాటికి సంబంధించిన పత్రాలు లేక పోవడంతో విడిభాగాలను అమ్మాలని ఆలోచన చేశారు. వారు దొంగిలించిన వాహనాలు కుగ్లర్ హాస్పటల్ ప్రాంగణంలోని చెట్లపొదల్లో దాచారు. వాటిని విక్రయించడానికి ప్రయత్నించగా కొత్తపేట సీఐ శీలం శ్రీనివాసులురెడ్డి ఆధ్వర్యంలో ఎస్సై షేక్ మహ్మద్ మీరజ్ సిబ్బందితోదాడి చేసి పట్టుకున్నారు. వారి నుంచి బైక్‌లను స్వాధీనం చేసుకున్నారు. వారిని కోర్టులో హాజరుపరచనున్నట్లు డీఎస్పీ వివరించారు. కేసులో ప్రతిభ కనబరచిన సీఐ,ఎస్సైలతో పాటుగా ఏఎస్సై ఆంటోని, హెడ్‌కానిస్టేబుళ్లు ఎం.కోటేశ్వరరావు, కె.కోటేశ్వరరావు, కానిస్టేబుళ్ల దాసు, బి.ప్రవీణ్‌కుమార్, వై.ఏడుకొండలురెడ్డి, కె.వీరాస్వామిలను జిల్లా ఎస్పీ అరిఫ్ హాఫీజ్ అభినందించారు.





ఇవిఎంలు, వివిపాట్స్ భద్రపరిచిన గోదాములను పరిశీలించిన జిల్లా రెవెన్యూ అధికారి కె.చంద్రశేఖరరావు (గుంటూరు–ప్రభాతవార్త ప్రతినిధి)

## గ్రంథాలయ వారోత్సవాలకు కలెక్టర్‌కు ఆహ్వానం

**గుంటూరు, అక్టోబరు 29, ప్రభాతవార్త:** నవంబరు 14 నుంచి నిర్వహించే జిల్లా గ్రంథాలయ వారోత్సవాలకు హాజరుకావాలని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డిని జిల్లాగ్రంథాలయసంస్థ చైర్మన బత్తుల దేవానంద్ కోరారు. ఆయన సిబ్బందితో కలసి శనివారం కలెక్టర్‌ను క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. మొదటి రోజుజరిగే కార్యక్రమానికి ముఖ్యఅతిథుగా విచ్చేసి వారోత్సవాలను ప్రారంభించాలని విన్నవించారు. కార్యక్రమంలో గ్రంథాలయసంస్థ కార్యదర్శి చిన్నసాని శ్రీనివాసరెడ్డి, ఉపగ్రంథపాలకులు కె.ఝాన్సీ లక్ష్మి, గ్రంథాలయాధికారి నంద్యాల నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## హత్యా యత్నాన్ని భగ్నం చేసిన నగరంపాలెం పోలీసులు

**- ముగ్గురు అరెస్ట్, 5 కత్తులు స్వాధీనం**

**గుంటూరు క్రైం, అక్టోబరు 29, ప్రభాతవార్త:** లిఫ్ట్ పనిచేయని విషయంలో అతనికి ప్లాట్‌లో నివాసం ఉండే వారితో వివాదం ఏర్పడింది. ఈపథ్యంలో కొందరు అతనిపై దాడి చేయగా, తనకు జరిగిన విషయాన్ని మిత్రులతో చెప్పగా వారు ఏకంగా హత్యకు పథకాన్ని రూపొందించారు. కత్తులను సైతం సిద్ధం చేశారు. విషయం నగరంపాలెం పోలీసులకు చేరడంతో మైనర్ బాలుడుతో పాటుగా మరొక ఇద్దరు యువకులను శనివారం అరెస్ట్ చేశారు. మరొక ముగ్గురు పరారీలో ఉన్నారు. దీనికి సంబంధించిన వివరాలను నగరంపాలెం పోలీసులు శనివారం విలేకరులకు తెలిపారు. ఈనెల 26వ తేదీన ఏటి అగ్రహారం 11వ లైనుకు చెందిన రాజేష్, బాలకోటేశ్వరావులు చల్లావారిపాలెం పరిధి అంకిరెడ్డిపాలెం బైపాస్ రోడ్డులోని కలర్స్ పార్క్‌లో ఉంటున్న మిత్రడు పవన్ నివాసం ఉండే అపార్ట్‌మెంట్ వద్దకు వెళ్లారు. వారు ముగ్గురు లిఫ్ట్‌లో పవన్ నివాసంకు వెళుతుండగా లిఫ్ట్ అకస్మాత్తుగా నిలిచిపోయింది. ఈ నేపథ్యంలో అపార్ట్‌మెంట్ సూపర్ వైజర్ ప్రశాంతితో వీరు ముగ్గురూ లిఫ్ట్‌కు ఎందుకు మరమ్మతులు చేయించలేదని వాగ్వాదానికి దిగారు. అదే సమయంలో అక్కడ నివాసం ఉంటున్నఆరిఫ్ భాషతో పాటుగా మరొక ముగ్గురు ప్రశాంతికి సపోర్టుగా మాట్లాడుతూ పవన్‌పై దాడి చేశారు. ఈ నేపథ్యంలో అక్కడ తన పరువు పోయిందని, తనను ఒక వెథవలాచూస్తునా న్నరంటూ వవన్ మిత్రులు ఎదుట ఆవేదన వ్యక్తం చేశారు. తనపై దాడి చేసిన నలుగుర్ని ఎలాగైనా చంపాలని పవన్ తన మిత్రులైన రాజేష్, బాలకోటేశ్వరావు, తాటిపాముల వీరబాబు, సుంకర రవితేజతో పాటుగా మైనర్ బాలుడు(17)తో కలసి పథకాన్ని రూపొందించారు. దీనిలో భాగంగా వారు ఐదు కత్తులను కొనుగోలుచేసి రాజేష్ ఇంట్లోదాచారు. ఆదివారం ఎలాగైన నల్లపాడు వెళ్లి వారిని హత్య చేయాలని ఆలోచన చేశారు. విషయం నగరంపాలెం పోలీసులకు చేరడంతో సీఐ హైమారావు ఆధ్వర్యంలో ఎస్సై కృష్ణారెడ్డి సిబ్బందితో కలసి రాజేష్ ఇంటిపై దాడి చేశారు. దాడిలో భాగంగా వీరబాబు, ధనుష్, బాలుడిని అరెస్ట్ చేశారు. ఇట్లో దాచిన కత్తులను స్వాధీనం చేసుకున్నారు.రాజేష్, బాలకోటేశ్వరరావు, పవన్‌లు పరారీలో ఉన్నారని పోలీసులు తెలిపారు. రాజేష్‌కు నగరంపాలెం స్టేషన్‌లో, బాలకోటేశ్వరావుకు నల్లపాడు స్టేషన్‌లో రౌడీషీట్ ఉంది.వీరు ఇరువురూ 2016లో ముగ్గురు యువకుల హత్య కేసులో నిందితులుగా ఉన్నారని పోలీసులు తెలిపారు. త్వరగా పరారీలో ఉన్న ముగ్గురు యువకులను అరెస్ట్ చేస్తామనిసీఐ తెలిపారు. కేసులో ప్రతిభ కనబరచిన సీఐ, ఎస్సైతో పాటుగా సిబ్బందిని జిల్లా ఎస్పీ అరిఫ్ హాఫీజ్ అభినందించారు.



# బర్నబాస్ కుటుంబానికి న్యాయం చేయాలి

**పొన్నూరు, అక్టోబరు 29,ప్రభాతవార్త:** ఇటీవల హత్యకు గురైన బియ్యం వ్యాపారి అంజి బర్నబాస్ కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ టిడిపి ఆధ్వర్యంలో శనివారం ఐలాండ్ సెంటర్‌లో కొవ్వొత్తులతో నిరసన తెలిపారు.



ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ పొన్నూరులో జరుగుతున్న రేషన్ మాఫియా ముఠాకి నాయకుడు ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్యేయన్నారు. కిడ్నాప్, ఆ తర్వాత హత్యకు గురైన బర్నబాస్ భార్య స్వయంగా ఎమ్మెల్యే రోశయ్య, ఆయన అనుచరుల ప్రమేయం ఉందని చెబుతున్నప్పటికీ రోశయ్య దీనిపై ఎందుకు సమాధానం చెప్పడం లేదని ప్రశ్నించారు. హత్యకు గురైన బర్నబాసు ఫిర్యాదులోని ప్రధాన అనుమానితులు నన్నపనేని వీరయ్యచౌదరి, కొఠారు వెంకటరమణలను ఇప్పటి వరకు ఎందుకు అరెస్టు చేయలేదన్నారు. ఎందుకు ఎమ్మెల్యే వారిని రక్షిస్తున్నారో సమాధానం చెప్పాలన్నారు. మీ అనుచరులు కేసులో జైలుకు వెళితే మామూళ్ళు ఎక్కడ ఆగుతాయోననే భయంతోనే వారిని కాపాడుతున్నారా? అని ప్రశ్నించారు. గతంలో ఎన్నడూ పొన్నూరు చరిత్రలో లేని కిడ్నాప్ హత్య మీ పాలనలో జరగడం మీరు చెప్పే ప్రశాంతత నియోజకవర్గంలో ఇదేనా అని ప్రశ్నించారు. రోశయ్య ఎమ్మెల్యేగా గెలుపొందాక నియోజకవర్గంలోని ప్రజలు బిక్కు బిక్కుమంటూ భయంతో గడుపుతున్నారన్నారు. వీరయ్యచౌదరి, వెంకటరమణల ప్రమేయం కేసులో ఉండబట్టే వారు గ్రామాన్ని విడిచిపెట్టి పారిపోయారన్నారు. ఎమ్మెల్యే రోశయ్య వీరయ్యచౌదర, వెంకటరమణలను అరెస్టు చేయించి తమ చిత్తశుద్ధిని చాటుకోవాలని నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బండ్లమూడి బాబూరావు, మాదల వెంకటేశ్వరరావు, బొర్రు రామారావు, పఠాన్ అహ్మద్‌ఖాన్, పఠాన్ ఫిరోజ్‌ఖాన్,బండారు వంశీ, చలమశెట్టి సీతారామయ్య, పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఓటర్ల జాబితా పారదర్శకంగా ఉండాలి

**పొన్నూరు, అక్టోబరు29,ప్రభాతవార్త:** ఓటర్ల జాబితా పారదర్శకంగా ఉండాలని, అందులో బియల్వోలదే కీలక పాత్ర అని తహశీల్దార్ కె.సుజాత అన్నారు. చేబ్రోలు తహశీల్దార్ కార్యాలయంలో శనివారం జరిగిన బియల్వోల సమావేశంలో ఆమె మాట్లాడారు.



ఎన్నికలకు సంబంధించిన అంశాలపై బియల్వోలు అవగాహన పెంచుకొని వస్తున్న మార్పులను గమనిస్తూ ఓటర్ల జాబితా పక్కాగా రూపొందించాలన్నారు. డిప్యూటీ తహశీల్దార్ సివియల్ ఫణికుమార్(ఎన్నికలు) మాట్లాడుతూ ఓటర్ల జాబితాలో మరణించినవారు, డూప్లికేట్ ఓటర్లు ఉంటే వారిని తొలగించాలన్నారు. అదే విధంగా వచ్చిన క్లెయిములను సరైన పద్ధతిలో విచారణ చేసి పరిష్కరించాలన్నారు. ఓటరుకు ఆధార్ లింకుకు సంబంధించి కూడా వేగవంతం చేయాలన్నారు. 18సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించాలన్నారు. జనవరిలో నూతన ఓటర్ల జాబితా విడుదల చేస్తున్న సందర్భంగా ఓటర్ల జాబితాను పక్కాగా, నాణ్యతతో ఉండాలన్నారు. సమావేశంలో బియల్వోలు, సూపర్‌వైజర్లు, తహశీల్దార్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# పుట్ట హుండీ ఆదాయం రూ.89వేలు

**పొన్నూరు, అక్టోబరు 29,ప్రభాతవార్త:** నాగుల చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని కట్టెంపూడి శ్రీ నాగేంద్రస్వామి దేవాలయం(పుట్ట)లో స్వామివారికి భక్తులు సమర్పించిన కానుకలను లెక్కించగా రూ.89,633ఆదాయం సమకూరిందని మేనేజర్ మామిడాల శ్రీనివాసరావు చెప్పారు.



భక్తులు చదివింపుల ద్వారా రూ.71,953, తాత్కాలిక గుడ్డ హుండీల ద్వారా రూ.14,680, ప్రసాదాల అమ్మకం ద్వారా రూ.3వేలు వెరశి రూ. 89,633 వచ్చిందన్నారు. కార్యక్రమంలో ధర్మకర్తల మండలి ఛైర్మన్ వడాలశెట్టి శివనాగేంద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ధూళిపాళ్ల..దుష్ప్రచారం మానుకోవాలి

### - ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య

**పొన్నూరు, అక్టోబరు 29,ప్రభాతవార్త:** బియ్యం వ్యాపారి అంజి బర్నబాస్ హత్య వెనుక వైకాపా నాయకులు ఉన్నారని మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ దుష్ప్రచారం చేయడం హాస్యాస్పదంగా ఉందని ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య అన్నారు. స్థానిక వైకాపా కార్యాలయంలో శనివారం జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. బర్నబాస్ కిడ్నాప్‌కు గురయ్యాక పోలీసులను అప్రమత్తం చేసి కుటుంబానికి న్యాయం జరగాలని చెప్పడం జరిగిందన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య, నాయకులు

ఈ కేసు విషయంలో ఎవరి ఒత్తిడి లేకుండా నిష్పక్షపాతంగా విచారణ చేయాలని చెప్పడం, పోలీసు వారు కూడా అదేవిధంగా కేసును విచారణ చేసి అందులో కొంత మందిని అరెస్టు చేయడం జరిగిందన్నారు. అరెస్టు అయిన వారిలో ఉన్నటువంటి వ్యక్తులు టిడిపి సానుభూతిపరులని, అలాంటి వ్యక్తులు ఈ కేసులో ఉంటే వాస్తవాలు తెలుసుకోకుండా నరేంద్రకుమార్ వైకాపా నాయకుల ప్రమేయం ఉందని ఎలా చెప్తాడని కిలారి ప్రశ్నించారు. బర్నబాస్ కేసులో అరెస్టు అయిన వారిలో ఎ1 ముద్దాయి కుర్రా శ్రీనివాసరావు అలియాస్ వాసు టిడిపి వ్యక్తి కాదా.? కుర్రా వాసు రైస్ మిల్లులను ప్రారంభించింది నరేంద్రకుమార్ కాదా..? అబద్దాలు మాట్లాడటానికి సిగ్గుండాలన్నారు. బర్నబాస్ కేసు విషయంలో ముద్దాయిలను కోర్టులో హాజరుపరిచే సమయంలో కోర్టు దగ్గరకు వచ్చినవారు టిడిపి వారు కాదా.? అని ప్రశ్నించారు. నరేంద్రకుమార్ తన ఉనికిని కాపాడుకునేందుకే ఇలాంటి దుష్ప్రచారాలకు తెరలేపారన్నారు. ఈ అంశాలన్ని నరేంద్రకుమార్ దిగజారుడు రాజకీయాలకు నిదర్శనమన్నారు. పొన్నూరు తాము అధికారంలోకి వచ్చాక మాత్రమే ప్రశాంతంగా ఉందన్నారు. పొన్నూరులో అక్రమ కేసులు పెట్టి ఎంతో మందిని వేధించిన ఘనత ధూళిపాళ్ళదేనన్నారు. పొన్నూరు ప్రజలు అన్ని గమనిస్తూనే ఉన్నారని ఇలాంటి బురద జల్లే కార్యక్రమాలు ఎన్నో రోజులు సాగవన్నారు. ఇకనైనా నరేంద్రకుమార్ వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలని హితవు పలికారు. సమావేశంలో మండల పరిషత్ అధ్యక్షురాలు భవనం పద్మలీల, ఇరిగేషన్ కార్పోరేషన్ డైరెక్టర్ దాసరి నారాయణరావు, శ్రీ సహస్రలింగేశ్వరస్వామి దేవాలయం ధర్మకర్తల మండలి ఛైర్మన్ నాగసూరి ప్రతాప్‌కుమార్, సర్పంచులు భవనం వంశీరెడ్డి, ముద్రబోయిన తిరుపతయ్య, చుండూరి వీరయ్య, నాయకులు ఆకుల వెంకటేశ్వరరావు, అంబటి వెంకటేశ్వరరావు, షేక్ సైపుల్లా, గేరా సంజీవ్, పెరికల కృష్ణమోహన్, రుద్రపాటి ఆదిశేషు, కందుల వెంకట సుబ్బారావు, తదితరులున్నారు.

# యువత సామాజిక కార్యక్రమాల్లో పాల్గొనాలి

### - తెనాలి డిఎస్పీ డాక్టర్ కె.స్రవంతి రాయ్

**పొన్నూరు, అక్టోబరు 29,ప్రభాతవార్త:**
ఆరోగ్యవంతమైన ప్రతి ఒక్కరూ రక్తదానాన్ని చేసి మరొకరికి ప్రాణదానం చేయాలని తెనాలి డియస్పీ డాక్టర్ కె.స్రవంతి రాయ్ కోరారు. మండల కేంద్రమైన చేబ్రోలులో పోలీసు అమరవీరుల వారోత్సవాలలో భాగంగా శనివారం రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు.



ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న డియస్పీ స్రవంతి రాయ్ మాట్లాడుతూ యువత సామాజిక కార్యక్రమాల్లో పెద్ద ఎత్తున పాల్గొని సమాజాభివృద్ధికి కృషి చేయాలని కోరారు. పోలీసు అమరవీరుల త్యాగాలను ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలన్నారు. డిగ్రీలు సాధించిన యువత సైన్యంలో చేరేందుకు వెనుకడుగు వేయకుండా దేశ సేవకు అంకితం కావాలని కోరారు. రక్తదానం చేసే విషయంలో కొంత మందికి అపోహ ఉందని, రక్తదానం చేయాలనుకొనేవారు అపోహలకు తావులేకుండా రక్తదానాన్ని చేయాలని సూచించారు. చేబ్రోలు ఎస్పై వై.సత్యనారాయణతోపాటు సిబ్బంది కొండమీద గణేష్, ఆవుల అప్పలనాయుడు, గేరా నాగరాజు, తోడేటి సురేష్ రక్తదానం చేశారు. రక్తదానం చేసిన వారికి డియస్పీ స్రవంతిరాయ్ చేతుల మీదుగా సర్టిఫికెట్లను అందజేశారు. కార్యక్రమంలో పొన్నూరురూరల్ ఎస్పై బండ్ల భార్గవ్, సిఐ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# బాపట్ల జిల్లా వార్త



• వేమూరు • రేపల్లె • బాపట్ల • పర్చూరు • అద్దంకి • చీరాల

# భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కల్గకుండా చర్యలు తీసుకోవాలి

**బాపట్ల, అక్టోబర్29,ప్రభాతవార్త:** కార్తీక మాసం సందర్భంగా సముద్రతీరానికి వచ్చేటువంటి భక్తులకు,పర్యాటకులకు ఎటువంటి అసౌకర్యాలు కల్గకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని మాజి డిప్యూటీస్పీకర్ కోనా రఘుపతి తెలిపారు.స్థానిక మున్సిపల్ కార్యాలయంలోని కౌన్సిల్ సమావేశపు మందిరంలో శనివారం కార్తీకమాస పుణ్యస్నానాలు అచరించడానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం వారికితీసుకోవాల్సిన రక్షణ,సౌకర్యాల విషయం పై అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.



మాట్లాడుతున్న మాజి డిప్యూటీస్పీకర్ కోనా రఘుపతి

ఈ సందర్భంగా కోనా రఘుపతి మాట్లాడుతూ గత ఏడాది కరోనా కారణంగా భక్తులు,పర్యాటకులు అధిక సంఖ్యలో స్నానాలు అచరించడానికి రాలేదన్నారు. ఈ ఏడాది భక్తులు పుణ్యస్నానాలు అచరించడానికి అధిక సంఖ్యలో పాల్గొనే అవకాశం ఉందన్నారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కల్గకుండా అధికారులు ముందస్తు చర్యలు చెపట్టాలన్నారు.జాయింట్ కలెక్టర్ కె.శ్రీనివాసులు మాట్లాడుతూ అన్ని శాఖల అధికారుల సమన్వయంతో పనిచేస్తేనే పున్యస్నానాలు అచరించే భక్తులందరికి సరైనసేవలు అందించ గలమన్నారు. విద్యుత్‌శాఖ,రెవిన్యూశాఖ,పారిశుద్యశాఖ ఆరోగ్యశాఖ,రవాణాశాఖ,రోడ్డుభవణాలుశాఖ,రక్షణ శాఖ వంటి ముఖ్యమైన అధికారులందరూ సమన్వయంతో పనిచేస్తే మంచి ఫలితాలు సాధించి ప్రజలకు ఎటువంటి అసౌకర్యాలు కల్గకుండా చూడగలమన్నారు.భక్తుల అవసరాల కోసం మహిళలకు దుస్తులు మార్చుకునేందుకు ప్రత్యేక గదులు ,సాగునీటి సౌకర్యం,ఆరోగ్య శాఖ వారిచే ప్రాధమిక చికిత్సా కేంద్రాలు,సౌకర్యాలను ఇప్పటికే ప్రారంబించామన్నారు.కార్తీకమాసం పూర్తయ్యే వరకు భక్తులకు కనీస అవసరాలు తీర్చడానికి ఎట్టి పరిస్థితుల్లో వెనకాడేది లేదన్నారు.అడిషనల్ ఎస్పీ మహేష్ మాట్లాడుతూ పున్యస్నానాలుఅచరించే భక్తుల రక్షణ అవసరాల దృష్ట్యా ఇప్పటికే అన్ని ఏర్పాట్లుచేశామన్నారు. గజ ఈతగాళ్ళను అందుబాటులోఉంచామన్నారు.గస్తీ బోట్లను కూడా అందుబాటులో ఉంచి ,ప్రమాదసూచిన బోర్డులు,జెండాలను ఏరా ్పటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు.పార్కింగ్‌సమస్యలు తలెత్తకుండా తగిన చర్యలు తీసుకున్నామన్నారు.ఈ క్యాక్రమంలో సబ్‌డివిజన్ పోలీసు అధికారి ఎ.శ్రీనివాసరావు,మున్సిపల్ కమీషనర్ బానుప్రతాప్,రూరల్ సిఐ వేణుగోపాల్‌రెడ్డి,ఎపిఎస్‌ఆర్‌టిసీ ,ఆరోగ్యశాఖ,విద్యుత్‌శాఖ,మత్స్య శాఖ,రెడ్‌క్రాస్స ంస్థలకు చెందిన అధికారలు పాల్గొన్నారు.

# కోమలిలో వైద్య శిబిరం

**పిట్టలవానిపాలెం,అక్టోబర్29,ప్రభాతవార్త:**
మండల పరిదిలో ని కోమలి గ్రామంలో ఫ్యామీలి ఫిజిషియన్ కాన్సెప్ట్ ప్రకారం శనివారం వైద్య శిభిరాన్ని నిర్వహించారు.ఈసందర్భంగా వైద్యులు బ్రహ్మం మాట్లాడుతూ వైద్యశాలకు వెల్లలేని ప్రత్యేక చికిత్స అవసరం అయిన వారికి ఇంటి వద్దనే వైద్యం అందించటం జరుగుతుందన్నారు. ప్రస్తుతం సీజనల్ వ్యాదులు పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. 104 సేవలు ప్రతి ఒక్కరికి అందుబాటులో ప్రతి గ్రామంలో అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రంలో వైద్యసిబ్బంది,తదిరులు పాల్గొన్నారు.

# లింగోద్భవ స్వామి దేవాలయంలో నాగుల చవితి సందర్భంగా ప్రత్యేక పూజలు

**పిట్టలవానిపాలెం,అక్టోబర్29,ప్రభాతవార్త:**
మండల పరిదిలోని చందోలు గ్రామంలో వెంచేసి యున్న శ్రీ లింగోద్భవ స్వామి దేవాలయంలో నాగులు చవితి సందర్భంగా మహిళలు,భక్తులు శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు.దేవాలయ ప్రాంగణంలోని నాగేంద్రస్వామి పుట్టలో మహిళలు నాగేంద్రస్వామివారికి పూజలు నిర్వహించి నైవేద్యాన్ని అందించారు.



# 'కోనా'ను పరామర్శించిన మంత్రి మేరుగ,రాజ్యసభ సభ్యుడు మోపిదేవి

**బాపట్ల, అక్టోబర్29,ప్రభాతవార్త:** ఇటీవల అనారోగ్య కారణంతో చికిత్స చేయించుకుని బాపట్ల వచ్చిన మాజి డిప్యూటీ స్పీకర్ కోనా రగుపతిని ఆయనస్వగృహంలో శనివారం మంత్రి





మాజీ డిప్యూటీస్పీకర్ కోనా రగుపతి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుంటున్న రాజ్యసభ సభ్యులు మోపిదేవి,రాష్ట్ర మంత్రి మెరుగ నాగార్జున

మెరుగనాగారు ్జన,రాజ్యసభ సభ్యులు మోపిదేవిలు కలిసి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు.కోనా ఇటివల రష్యా పర్యటన ముగించుకుని వచ్చిన తరువాత గుండె సంబదిత వ్యాధితో ఇబ్బందులకు గురయ్యారు.వెంటనే వైద్యుల సూచనల మేరకు హైదరాబాద్‌లోని ఒ ప్రవేటు వైద్యశాల్లో చికిత్స చేయించుకున్నారు. చికిత్స అనంతరం కొద్ది రోజులు హైదరాబాద్‌లో,మరి కోన్ని రోజులు బెంగుళూరులో ఉండి రెస్టు తీసుకున్నారు.ఇటివల బెంగుళూరు నుంచి బాపట్ల వచ్చిన కోనా రఘుపతిని మార్యాద పూర్వకంగా కలిసి యోగాక్షేమాలను అడిగి తెలుసుకున్నారు.

# 'ఎస్సీ,ఎస్టీ ఉపప్రణాళికా నిధులు సక్రమంగా అమలు చేయాలి '

**బాపట్ల, అక్టోబర్29,ప్రభాతవార్త:** ఎస్సీ ,ఎస్టీ ఉపప్రణాళికా నిధులు పక్కదారి పట్టకుండా సక్రమంగా అమలు చేయాలని దళిత గిరిజన బడ్జెట్ వాచ్ రాష్టకన్వీనర్ ఎ.దేవకుమార్ డిమాండ్ చేశారు.పట్టణంలోని ఎపిఎన్జీవో లో శనివారం జిల్లా స్థాయి సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ఉపప్రణాళికా చట్టం 10సంవత్సరాల కాల పరిమితిని ఎత్తివేసి చట్టబద్దత చేయాలన్నారు.రాష్ట ంలో దళిత,గిరిజన పిల్లలకు రెసిడెన్సీ పాఠశాల్లో తగిన అవకాశాలు కల్పించాలన్నారు.గురుకుల పాఠశాల్లో సరైన సౌకర్యాలు లేక అడపిల్లలు



ఇబ్బందులు పడుతున్నారన్నారు.ఎస్సీఎస్టీ పిల్లలు పై చదువులు చదువుకోవడానికి డీగ్రీ గురుకులాలు ఏర్పాటు చేయాలన్నారు.రాష్ట యానిది సేవా సంఘం అధ్యక్షులు ఈగ శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎస్సీలకు కెటాయించిన బడ్జెట్‌లో 80 శాతం మాత్రమే నిధులు ఖర్చు చేశారన్నారు.అదే విదంగా ఎస్టీలకు కెటాయించిన నిధులలో కూడా పూర్తిగా ఖర్చు పెట్టకుండా 79 శాతమే ప్రభుత్వాలు ఖర్చు చేసాయన్నారు.ఎస్సీ ,ఎస్టీ సబ్‌ప్లాన చట్టంద్వారా కెటాయించిన నిధులు మొత్తం ఆయా వర్గాలకు మాత్రమే ఖర్చు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బి.కోటేశ్వరరావు,జి.అశీర్వాదం, జాకబ్,ప్రసాదరావు,ఆవుల కళ్యాణి,కాంతారావు,అదేబుజ్జి,శేఖర్,ఇజ్రాయిల్,నరసింహారావు, సుందరమ్మ,తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత దంతవైద్య శిబిరం

**బాపట్లరూరల్,అక్టోబర్29,ప్రభాతవార్త:** వ్యవసాయ కళాశాల లో ఎజి బిఎస్సీ చివరి సంవత్సరం ఎన్ఎస్ఎస్ విద్యార్థులు అద్వర్యంలో మండలపరిదిలోని కంకటపాలెం గ్రామంలో శనివారం శిభార్ ఇనిస్టూ ్యట్ ఆఫ్ డెంటల్ సైన్సు సహాకారంతో ఉచిత దంత వైద్య శిభిరాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ప్రసన్న కుమారి మాట్లాడుతూ తమ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు అక్టోబర్ 26వ తేది నుంచి నవంబర్ 1వ తేది వరకు కంకటపాలెం ప్రరిసరప్రాంతాల్లో ఎన్ఎస్ఎస్‌స్పెషల్ కా ్యంపునిర్వహిస్తున్నామన్నారు. దీనిలో భాగంగా కంకటపాలెం ఊర్ధ్వా పాఠశాల్లో,ప్రభుత్వం ప్రయమరి,జడ్పీ ఉన్నత పాఠశాలల్లో ఉచిత దంత వైద్య శిభిరాన్ని నిర్వహించామన్నారు. ఈ శిభిరంలో మొత్తం 90 మంది విద్యార్థులకు దంత పరిక్షలు చేయడం జరిగిందన్నారు.అదే విధంగా నరసాయపాలెం గ్రామంలో అంబేద్కర గురుకులం ప్లే గ్రౌండ్‌లో ఉన్న పిచ్చి మొక్కలను తమ విద్యార్థులు తోలగించారన్నారు.విద్యార్థులకు క్రీడా కార్యక్రమాలు నిర్వహించుకునే విధంగా స్వచ్ఛభారత్ కార్యక్రమం ద్వారా క్రీడా ప్రాంగణాన్ని శుభ్రం చేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వినీత,వ్యవసాయ కళాశా అధ్యాపకులు జ్యోతి,రవిబాబు,ఉషారాణి,అపర్ణ,గ్రామ పెద్దలు సత్యనారాయణ,పార్ధసారదీరెడ్డి,సునీల్ చౌదరి,హారిబాబు,విద్యార్థినీ విద్యార్థులు,తదితరులుపాల్గొన్నారు.

# బాపట్ల మునిసిపల్ ఎన్నికలు వెంటనే జరిగేలా పాలకులు,అధికారులు చర్యలు తీసుకోవాలి

**బాపట్ల, అక్టోబర్29,ప్రభాతవార్త:**
బాపట్ల మున్సిపల్ ఎన్నికలు త్వరిత గతిన జరిగే విధంగా పాలకులు,అధికారులు చర్యలు తీసుకోవాలని మాజి మంత్రి గాదే వెంకటరెడ్డి అన్నారు.పట్టణంలోని పటెల్‌నగర్ లో గల ఆయన నివాస గృహంలో శనివారం విలేకరుల సమావేశాని ్న నిర్వహించారు.



మాట్లాడుతున్న మాజీ మంత్రి గాదె వెంకటరెడ్డి

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతో కాలంగా బాపట్ల మున్సిపాలిటి ఎన్నికలు జరగవల్సి ఉందని కాని ఇంత వరకు అ ఎన్నిక జరగనందు వలన వెంటనే మున్సిపల్ ఎన్నికలు జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు.తాను శాసనసభ్యునిగా ఉన్నప్పుడు 2500 లకు పైగా పేదలకు,అర్హులైన వారికి నివేశనస్థలాలు ఇవ్వడ ం జరిగిందన్నారు.దానిపై కోర్టుకు వెల్లారన్నారు. కానీ దానిపై ఇప్పటి వరకు స్పష్టత రాకపోవడం విచారకరమన్నారు.రాష్ట ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పిలువు మేరకు 175 స్థానాలకు 175 స్థానాలు గెలవాలంటే సరైన అభ్యర్థులను నిలబెట్టుకోవాల్సిన బాధ్యత వైఎస్సార్‌సిపి అధిన్యాయకత్వం పై ఉందన్నారు.ముఖ్యమంత్రి ప్రతిష్టాత్మకంగా తీసుకుని ఎర్పాటు చేసిన స్పందన కార ్యరకమానికి విషేశ అదరన లబించటం జిల్లా కలెక్టర్,ఎస్పీస్థాయిలో ప్రతి సోమవారం స్పందన కార్యక్రమం నిర్వహించటం ఎంతో స్వాగతీయమన్నారు.ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు గోపి కృష్ణ,జిట్టా శ్రీనివాసరావు,దోనెపూడి ప్రసన్నకుమార్,కుంచాల వీరరాఘవరెడ్డి,గిరిజారాణి,విజయ్‌కుమార్,తదితరులు పాల్గొన్నారు.

# క్రీడాకారులు మంచి నైపుణ్యాన్ని ప్రదర్శించాలి

**బాపట్ల, అక్టోబర్29,ప్రభాతవార్త:** విద్యార్థులు విద్యతో పాటు,క్రీడలపై కూడా ప్రత్యేక దృష్టిసారించి మంచి నైపుణ్యాన్నిప్రదర్శించాలని బాపట్ల జిల్లా విద్యాశాఖాధికారి పిజెఏ రామారావు తెలిపారు.స్థానిక మున్సిపల్ ఉన్నత పాఠశాల్లో శనివారం నియోజకవర్గ కబ్బడీ టీమ్‌ల ఎంపిక పోటీలను ఆయనప్రారంబించారు.



ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గోన్న డీఈవో రామారావు మాట్లాడుతూ బాపట్ల,కర్లపాలెం,పివిపాలెం, మండలాల్లోని అండర్ 14 బాలురు, బాలికలు,అండర్ 17 బాలురు,బాలికల కబ్బడీ ఎంపికపోటీలను నిర్వహించటంజరగిందన్నారు.ఈ ఎంపిక పోటీల్లో మొత్తం 150 మంది విద్యార్థులు పాల్గొన్నారన్నారు.వీరందరిలో మంచి నైపుణ్యతను ప్రదర్శించిన క్రీడాకారులతో బాపట్లనియోజకవర్గ స్థాయి టీమ్‌ను ఎంపిక చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. క్రీడాకారులందరూ మంచి ప్రతిభను కనపర్చి బాపట్ల నియోజకవర్గానికి మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీడీఈవో జి.వేంకటేశ్వరరావు,పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రాజశ్రీ,పిడిలు కత్తి శ్రీనివాసరావు,పి.తిరుపతిరావు,ఆర్ వెంకటరావు,ఎస్.రవికుమార్,ఎన్,శాంతి,కె.మురళీకృష్ణ, ఎస్.సుబ్బారెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# తీరంలో పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు

**బాపట్లరూరల్,,అక్టోబర్29,ప్రభాతవార్త:**
కార్తీక మాసం సముద్రస్నానాల సందర్బంగా సూర్యలంక సముద్రతీరంలో భక్తులకు,పర్యాటకులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా పటిష్టమైన భద్రతా చర్యలు చెపట్టినట్లు ఎఎస్పీ పి.మహేష్ తెలిపారు.కార్తీక మాసం సందర్భంగా కార్తీక పౌర్ణమిని పురస్కరించుకుని తీరంలో భక్తులకు ఎటువంటి ఇబ్బ ందులు తలెత్తకుండా ముందస్తు బద్రతా ఏర్పాట్లును శనివారం ఎఎస్పీ మహేష్ బాపట్ల జిల్లాఎస్పీ వకుల్ జిందాల్ అదేశాల మేరకు పరిశీలించారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ కార్తీక పౌర్ణమి నాడు తీరానికి వచ్చే బక్తులు,పర్యాటకులు పోలీసువారిసూచనలు పాటిస్తూ పుణ్యస్నానాలు అచరించాలన్నారు.భక్తులకు ఎటువంటి అసౌకర్యం



కార్తీక మాసం సందర్భంగా తీరంలో భద్రతా ఏర్పాట్లను పరిశీలిస్తున్న అడిషనల్ డిఎస్పీ పి.మహేష్

కల్గకుండా అవాచనీయ ఘటనలు కల్గకుండా పోలీసు మరియు మెరైన్ సిబ్బ ందితో భక్తులకు కావల్సిన రక్షణ పరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసామన్నారు.ట్రాఫిక్,పార్కింగ్‌సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకున్నామన్నారు.ఎటువంటి అవాచంనీయ సంఘటనలు తెలత్తకుండా ఉండెందుకు సముద్రంలో ప్రతి 100 మీటర్లకు ఒక గజ ఈతగాళ్ళను ఎర్పాటు చేశామన్నారు.నిర్దిష్ట లోతు దాటి వెల్లకుండా హెచ్చరిక జెండాలు ఏర్పాటు చేశామన్నారు.నిర్దిష్ట లోతులో పడవలో పోలీసు అధికారులు గస్తీ తిరిగేటట్టు ఏర్పాటు చేశామన్నారు.పుణ్యస్నానాలు అచరించడానికి వచ్చే భక్తులు వారి పిల్లల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు.సముద్రపు అలలు,అటుపోట్లనుగమనిస్తూ పోలీసు వారి సూచనలు పాటిస్తూ సముద్రంలో ఎక్కువ లోతు వెళ్ళకుండా పుణ్యస్నానాలు అచరించాలన్నారు.బాపట్ల జిల్లాలోని తూర్పు బాగమంతా బంగాళఖాతం తీర ప్రాంతంలో కలిసి ఉండటం వలన కార్తీక పౌర్ణమినాడు భక్తులు అధిక సంఖ్యలో పుణ్యస్నానాలుఅ చరించడానికి వస్తుంటారన్నారు.ముఖ్య తీరప్రాంతాలైన సూర్యలంక ఓడరేవు ,రామాపురం,నిజాంపట్నం సముద్రతీర ప్రాంతాలకు మన రాష్టంనుంచే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి కూడా అధిక సంఖ్యలో భక్తులు వస్తూంటారన్నారు.భక్తులకు ఎటువంటి అసౌకర్యం కల్గకుండా పోలీసు అధికారులు పటిష్ట బందోబస్తు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో చీరాల డిఎస్పీ పి.శ్రీకాంత్,ఎస్‌బి ఇన్స్‌పెక్టర్ ఎ.శ్రీనివాస్,చీరాల రూరల్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ మల్లిఖార్జున్,పోలీసు సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి రూ.18లక్షలు అందజేత

**పొన్నూరు, అక్టోబరు 29,ప్రభాతవార్త:**
సంగం డెయిరీలో పనిచేస్తూ ఇటీవల అకాల మరణం చెందిన కోగంటి హరికృష్ణ కుటుంబానికి సంగం డెయిరీ ఛైర్మన్ ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ ఆదేశాల మేరకు సిబ్బంది ఆర్థిక సహాయం అందజేశారు. చేబ్రోలు మండల పరిధి శలపాడులోని మృతుడి స్వగృహానికి వెళ్ళి హరికృష్ణ కుటుంబ సభ్యులకు రూ.18,90,773చెక్కును అందజేశారు.

ఈ కార్యక్రమంలో జియం కె.వెంకటేశ్వరప్రసాద్, హెచ్‌ఆర్ మేనేజర్ పర్వతనేని బాలాజి, పిఐ మేనేజర్ పాతూరి ఆదినారాయణ, సంక్షేమ అధికారి ఆర్.సుబ్బయ్య, గ్రామ నాయకుడు మోర్ల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. తొలుత హరికృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

## పట్టణ తెదేపా బిసి సెల్ నూతన కార్యవర్గానికి 'ప్రత్తిపాటి' అభినందన

**చిలకలూరిపేట, అక్టోబరు29, ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ సంస్థాగత ఎన్నికలలో భాగంగా బిసిసెల్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. కాగా ఆ కార్యవర్గాన్ని ముఖ్యంగా అధ్యక్షుడు తన్నీరు పుల్లారావు, ఉపాధ్యక్షులు గోవదేశి ప్రసాద్, రాచపూడి రమేష్‌బాబు, ప్రధాన కార్యదర్శి యం వెంకటశివరాం, కార్యనిర్వాహక కార్యదర్శులు యస్ వెంకటేశ ్వర్లు, యస్ శ్రీనివాసరావు, ఎ నాగరాజు, కార్యదర్శులు జి సుబానిసింగ్, షేక్ మస్తాన్, ఎ నాగేశ్వరరావు, కోశాధికారులు పి శ్రీనివాసరావు, యన్ అనీల్‌ను మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు ప్రత్తిపాటి పుల్లారావు శనివారం తన నివాసంలో అభినందించారు. అదేవిధంగా రాష్ట్ర బిసి సాధికారిక సమితి సభ్యునిగా నియమితులైన తుపాకుల హరికృష్ణను కూడా ప్రత్తిపాటి అభినందించారు. ఈ కార్యక్రమంలో బిసి నేతలు పాల్గొని వారికి మిఠాయిలు అందచేసి అభినందనలు తెలిపారు.


తెలుగుదేశం పార్టీ బిసి సెల్ సభ్యులను సత్కరిస్తున్న మాజీమంత్రి ప్రత్తిపాటి

## తాతపూడి వద్ద పొలాల్లో యువతి హత్య

**చిలకలూరిపేట, అక్టోబరు29, ప్రభాతవార్త:** మండలంలోని తాతపూడి గ్రామం వద్దపొలాలలో శనివారం ఉదయం ఒక యువతి ప్రాణంలేకుండా పడి ఉన్నది. ఆ విషయాన్ని పొలానికి వెళ్లిన రైతులు గమనించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. విషయం తెలుసుకున్న నరసరావుపేట డియస్‌పి సంఘటనా స్థలాన్ని సందర్శించి అనంతరం విలేకరులకు సంఘటన వివరాలు తెలియచేశారు. గుర్తు తెలియని యువతిగా తొలుత గుర్తించి సోషల్‌మీడియాలో, వాలంటీర్ గ్రూప్‌లో యువతి ఫోటో పెట్టగా ఆమె పట్టణంలోని మేదర బజారుకు చెందిన షేక్ బాజీ (26) గా గుర్తించినట్లు డియస్‌పి వివరించారు. దీనిని హత్యకేసుగా నమోదు చేసినట్లు తెలిపారు. అని ్న కోణాలలో హత్యకుగల కారణాలు విచారిస్తున్నట్లు డియస్‌పి వివరించారు. కేసును రూరల్ సిఐ వై అచ ్చయ్య ఆధ్వర్యంలో యస్ఐ రాజేష్ దర్యాప్తు చేస్తున్నారు. త్వరలో ఈ కేసుకు సంబందించి అన్ని విషయాలు తెలియచేస్తామని, దీనికి కారణమైన వారిని అరెస్ట్ చేస్తామని డియస్‌పి తెలిపారు.


హత్యకు గురిఅయిన యువతి షేక్ బాజి (26)

## ముస్లిం మైనారిటిలకు రూ2కోట్లు విలువచేసే భూమి కౌన్సిల్‌లో మంత్రి విడదల రజినికి సభ్యుల ధన్యవాదాలు

**చిలకలూరిపేట, అక్టోబరు29, ప్రభాతవార్త:** మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం శనివారం మైలవరపు గుండయ్య కౌన్సిల్ హల్‌లో ప్రశాంతంగా ముగిసింది. సమావేశానికి మున్సిపల్ ఛైర్మన్ షేక్ రఫాని అధ్యక్షత వహించారు. ఈ సందర్బంగా మున్సిపల్ ఛైర్మన్ షేక్ రఫాని మాట్లాడుతూ ముస్లిం మైనారిటీలకు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి రూ 2కోట్లు వెచ్చించి 2ఎకరాల స్థలాన్ని అందివ్వటం పట్ల సమావేశంలో అభినందనలు తెలిపారు. సభ్యులంతా కరతాళ ధ్వనులు చేశారు. మంత్రికి కృతజ్ఞతలు తెలియచేశారు. అనంతరం జరిగిన సమావేశంలో ఎజెండాలోని అంశాలన్నింటిని అమోదించారు. అనంతరం జరిగిన ప్రతే ్యక సమావేశంలో పెదనందిపాడు రోడ్‌నుంచి వేలూరు వెళ్లే రోడ్డును కలుపుకొని నిర్మించిన సిమెంట్‌రోడ్‌కు భారత రా ష్ట్రపతి ద్రౌపది ముర్మ్మ పేరును నామకరణంకు అనుమతి కోరుతూ పారా లీగల్ వాలంటీర్ తుమ్మలగుంట రాజేంద్రప్రసాద్ జిల్లా కలెక్టర్‌ను అర్జిద్వారా కోరియున్నారు. రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని సూచనల మేరకు ఆరోడ్డుకు రాష్ట్రపతి ద్రౌపది ముర్మ్మ పేరును ఆమోదిస్తూ తీర్మానించారు. సమావేశంలో మున్సిపల్ కమీషనర్ చక్కల గోవిందరావు, మున్సిపల్ వైస్ ఛైర్మన్‌లు వలేటి వెంకటేశ్వర రావు, కొలిశెట్టి శ్రీనివాసరావు, మున్సిపల్ డిఈ తోట వెంకటరమణ, పారిశుధ్య అదికారులు షేక్ ఇస్మాయిల్, శ్రీనివాసరావు, మున్సిపల్ ఎఇలు సిబ్బంది పాల్గొన్నారు.


సమావేశానికి అధ్యక్షత వహించిన మున్సిపల్ ఛైర్మన్ షేక్ రఫాని

## కస్తూర్బా పాఠశాలకు పిల్లల కథల పుస్తకాలు పంపిణీ

**చిలకలూరిపేట, అక్టోబరు29, ప్రభాతవార్త:** మండలంలోని పోతవరం గ్రామంలో ఉన్న కస్తూరిబా బాలికల పాఠశాలలో గ్రంధాలయానికి 50 రకాల కథల పుస్తకాలనుశనివారం ఇన్నర్‌వీల్ క్లబ్ ఆధ్వర్యంలో క్లబ్ మాజీ అధ్యక్షురాలు కారుమంచి సరళాదేవి జ్ఞాపకార ్ధం ఆమె భర్త కారుమంచి శివరావు ఆర్ధిక సహకారంతో అందించారు. ఈ సందర్బంగా క్లబ్ అధ్యక్షురాలు నల్లపాటి రాజ్యలక్ష్మీ మాట్లాడుతూ పుస్తకాలు చదవటం ద్వారా లోకజ్ఞానం అలవడుతుందన్నారు. ప్రపంచ ప్రముఖులంతా పుస్తకప్రియులే అని తెలిపారు. రోటరీ మాజీ అధ్యక్షుడు కారుమంచి శివరావు మాట్లాడుతూ విధ్యార్ధి దశనుంచే పుస్తక పఠనం అలవాటుచేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి నార్నె జయలక్ష్మీ, పూర్వ అధ్యక్షురాలు దండా రమాదేవి, చుక్కా విన్సెంట్‌పాల్, పాఠశాల ప్రత్యేక అధికారి, ఉపాధ్యాయునీలు పాల్గొన్నారు.



## తెదేపా కార్యకర్త మస్తాన్‌రావుకు ఘననివాళి

**చిలకలూరిపేటటౌన్, అక్టోబరు29, ప్రభాతవార్త:** పట్టణంలోని 30వ వార్డుకు చెందిన టిడిపి కార్యకర్త చల్లా మస్తాన్‌రావు ఇటీవల మృతి చెందారు. కాగా శనివారం మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు వారి నివాసానికి వెళ్లి మస్తాన్‌రావు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు. ప్రత్తిపాటితో పాటు మండల టిడిపి అధ్యక్షుడు జవ్వాజి మదన్‌మోహన్, వార్డు కౌన్సిలర్ పాములపాటి శివకుమారి, పార్టీ నాయకులు పాల్గొని నివాళులు అర్పించారు.

## తెదేపా నేత షేక్ అహ్మద్ భాషాకు ఘననివాళి

**చిలకలూరిపేటటౌన్, అక్టోబరు29, ప్రభాతవార్త:** పసుమర్రు గ్రామానికి చెందిన టిడిపి నాయకుడు షేక్ అహ్మద్ భాషా శనివారం మృతిచెందారు. కాగా మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు వారి నివాసానికి వెళ్లి అహ్మద్ భాషా భౌతికకాయానికి నివాళులు అర్పించారు. వారి కుటుంబసభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు. ప్రత్తిపాటితో పాటు టిడిపి రాష్ట్ర మహిళ ప్రధాన కార్యదర్శి షేక్ జరీనా సుల్తాన, టిడిపి నాయకులు జవ్వాజి మదన్‌మోహన్, షేక్ అజారుద్దిన్ గ్రామ పార్టీ నాయకులు పాల్గొని నివాళులు అర్పించారు.

## జెవివి ఆధ్వర్యంలో విద్యార్థులకు చేతిరాతపై శిక్షణ

**నాదెండ్ల, అక్టోబరు29, ప్రభాతవార్త:** చేతిరాత బాగుంటే అన్ని రంగాలలో రాణిస్తారని చేతిరాత నిపుణులు ఖాసింవలి అన్నారు. జెవివి ఆధ్వర్యలో మండలంలోని గణపవరం రాజీవ్‌గాంధీ కాలనీలో ఉన్న ప్రభుత్వ ప్రాధమిక పాఠశాలలో 5వ తరగతి చదివే విద్యార్దులకు చేతిరాత మెరుగు పరుచుకునేందుకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్బంగా విద్యార్దులకు చేతిరాత మెరుగుపరుచుకునేందుకు ఖాశింవలి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎ గురులింగం, జెవివి జిల్లా అధ్యక్షుడు దార్ల బుజ్జిబాబు, ఉపాధ్యాయునిలు పాల్గొన్నారు.



# పల్నాడు జిల్లా వార్త



పెదకూరపాడు, గురజాల , మాచర్ల , చిలకలూరిపేట , నరసరావుపేట, వినుకొండ, సత్తెనపల్లి,

## 5కె రన్ విజయవంతం

**నరసరావుపేట, అక్టోబర్ 29 ప్రభాతవార్త :** పట్టణంలో శనివారం మహాత్మాగాంధీ సూపర్ స్పెషాలిటీ హాస్పటల్ ఆధ్వర్యంలో డాక్టర్ కారసాని శ్రీనివాసరెడ్డి, డాక్టర్ ప్రదీప్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన 5కె రన్ విజయవంతమైంది. ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి, డాక్టర్ ప్రదీప్‌కుమార్‌రెడ్డి, జిల్లా ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్ మాగులూరి రమణారెడ్డి, రెడ్‌క్రాస్ ప్రతినిధులు డాక్టర్ కంజుల జగన్‌మోహన్‌రెడ్డి, బత్తుల మురళి, కె.పి.రంగారావు, వైకాపా నాయకులు కనకా పుల్లారెడ్డి, మిట్టపల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వరల్డ్ స్ట్రోక్ డే సందర్భంగా నిర్వహించిన 5కె రన్, వాక్ విజయవంతం చేసిన వారికి కృతజ్ఞతలు తెలిపారు. మహాత్మాగాంధీ న్యూరో కేర్ సెంటర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీ పెద్దచెరువు, పల్నాడు బస్టాండ్, మల్లమ్మసెంటర్, టౌన్‌హాలు వరకు అవగాహన కల్పిస్తూ సాగిందన్నారు. పక్షవాతంపై ప్రజలలో అవగాహన, చైతన్యం కల్పించేందుకు ఈ కార్యక్రమం జరిగిందన్నారు. ధూమపానం, మద్యపానం వంటి చెడు వెసనాలకు దూరంగా ఉండాలన్నారు. ప్రతి మనిషికి వ్యాయామం తప్పనిసరి అని తెలిపారు. పక్షవాతం రాగానే నాలుగు గంటల్లోపు వైద్యశాలకు తీసుకువస్తే యధావిధిగా అన్ని అవయవాలు పని చేయడం జరుగుతుందన్నారు. అవగాహన చేసుకున్న ప్రతి వ్యక్తి సమాజంలోని అన్నివర్గాల వారికి పక్షవాతంపై అవగాహన కల్పిస్తే ఆరోగ్యవంతమైన సమాజాన్ని రాణించేందుకు దోహదపడేందుకు కృషి చేసినవారు అవుతారని ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, డాక్టర్ కారసాని శ్రీనివాసరెడ్డి, డాక్టర్ ప్రదీప్‌కుమార్‌రెడ్డిలు తెలిపారు.


5కె రన్‌లో ఎమ్మెల్యే గోపిరెడ్డి, ఎస్పీ రవిశంకర్‌రెడ్డి, డాక్టర్ కారసాని, డాక్టర్ ప్రదీప్‌కుమార్‌రెడ్డి, ప్రముఖులు

## అభివృద్ధి పనులు శూన్యం

### : డాక్టర్ అరవింద్‌బాబు విమర్శ

**నరసరావుపేట, అక్టోబర్ 29 ప్రభాతవార్త :** నియోజకవర్గంలో అభివృద్ధి పనులు శూన్యమని, అవినీతి ఎక్కువని టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అన్నారు. అభివృద్ధిపై తాము చర్చకు సిద్ధమని ఆయన తెలిపారు. అన్ని ఆధారాలతో కలెక్టర్, ఎస్పీల వద్దకు వచ్చి చర్చిస్తామని డాక్టర్ అరవింద్‌బాబు సవాల్ విసిరారు. శనివారం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. వైకాపా అధికారంలోకి వచ్చిన తర్వాత టిడిపి హయాంలో జరిగిన అభివృద్ధి పనులకు సంబంధించి ఉన్న బోర్డులను ధ్వంసం చేశారన్నారు. స్థానిక పంచాయితీ ఎన్నికల్లో ఎంపిటిసి, జెడ్పీటీసీ, సర్పంచ్ పదవులకు నామినేషన్లు సైతం వేయలేదన్నారు. టిడిపి హయాంలోనే 200 పడకల ఆసుపత్రిని నిర్మించడం జరిగిందన్నారు. వైకాపా అధికారంలోకి వచ్చాక ఒక్క భవనాన్ని కూడా నిర్మించలేదన్నారు. బార్ అండ్ రెస్టారెంట్‌లలో సైతం అవినీతి జరుగుతుందన్నారు. అక్రమాలు ప్రశ్నిస్తే కేసులు బనాయిస్తున్నారని తెలిపారు. కరోనా సమయంలో టిడిపి ఆధ్వర్యంలో 40 వేల మందికి నిత్యావసర సరుకులు అందించామని తెలిపారు. అవినీతిని నిరూపించేందుకు సిద్ధంగా ఉన్నామని డాక్టర్ అరవింద్‌బాబు పేర్కొన్నారు.


మాట్లాడుతున్న డాక్టర్ అరవింద్‌బాబు

## ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన జెసి

**నరసరావుపేట, అక్టోబర్ 29 ప్రభాతవార్త :** శ్రీదత్త హాస్పటల్ ఆధ్వర్యంలో ఉచిత అవగాహన సదస్సును స్థానిక ఎస్ఎస్ఎన్ కళాశాల ఆడిటోరియంలో ఛైర్మన్ డాక్టర్ గార్లపాటి కృష్ణకాంత్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమానికి జాయింట్ కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్, బులియన్ మర్చంట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కపలవాయి విజయ్‌కుమార్ ముఖ్యఅతిథులుగా హాజరై సదస్సును ప్రారంభించి సందేశాన్ని అందించారు. ప్రపంచ పక్షవాత దినోత్సవం సందర్భంగా డాక్టర్ కృష్ణకాంత్ ఆధ్వర్యంలో సదస్సు, మెడికల్ క్యాంప్ నిర్వహించడం అభినందనీయమన్నారు. డాక్టర్ కృష్ణకాంత్ మాట్లాడుతూ వరల్డ్ స్ట్రోక్ డే సందర్భంగా ఇటువంటి కార్యక్రమం నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమానికి హాజరైన అతిథులకు కృతజ్ఞతలు తెలిపారు. మారుతున్న కాలంలో బిపి, షుగర్ వంటి రోగాలు అధికంగా వస్తున్నాయన్నారు. సాధ్యమైనంత వరకు మానసిక ఒత్తిడిని తగ్గించుకోవాలన్నారు. పక్షవాతం గురించి అవగాహన, చైతన్యం కలిగి ఉండాలని డాక్టర్ కృష్ణకాంత్ సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ గార్లపాటి జ్ఞానేశ్వరి, లయన్స్, వాసవి క్లబ్స్ ప్రతినిధులు పాల్గొన్నారు.


కార్యక్రమంలో మాట్లాడుతున్న జేసి శ్యామ్‌ప్రసాద్, ఛైర్మన్ డాక్టర్ కృష్ణకాంత్, బులియన్ మర్చంట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కపలవాయి విజయ్‌కుమార్

## నెల్లూరి సూపర్ స్పెషాలిటీ హాస్పటల్ ఆధ్వర్యంలో ఉచితవైద్యశిబిరం

**నరసరావుపేట, అక్టోబర్ 29 ప్రభాతవార్త :** నెల్లూరి సూపర్ స్పెషాలిటీ హాస్పటల్ ఆధ్వర్యంలో శనివారం ఉచిత మెడికల్ క్యాంప్‌ను నిర్వహించారు. కార్యక్రమానికి హాస్పటల్ ఛైర్మన్ డాక్టర్ నెల్లూరి రమేష్, బెల్లం అనూష పర్యవేక్షణలో ప్రత్యేకంగా రోగుల కొరకు క్యాంప్‌ను ఏర్పాటు చేశారు. ఎంఐఎం ఫార్మసీ కళాశాల ఛైర్మన్ ఎంఆర్ శేషగిరిరావు ముఖ్యఅతిథిగా హాజరై మెడికల్ క్యాంప్‌ను ప్రారంభించి సందేశం అందించారు. ఆరోగ్యమే మహాభాగ్యమని తెలిపారు. వైద్యుల సూచనలను తప్పకుండా పాటించాలని, ఆరోగ్యంగా ఉండాలన్నారు. డాక్టర్ నెల్లూరి రమేష్ మాట్లాడుతూ రక్తపోటు, షుగర్, రోగులకు కావాల్సిన ఇతర ఆరోగ్య సూచనలు చేశారు. అదే విధంగా వ్యాధుల లక్షణాలను తక్షణమే గుర్తించి వైద్యశాలలకు తీసుకురావాలన్నారు. సకాలంలో చికిత్స అందించి మంచి ఫలితాలను సాధించవచ్చని డాక్టర్ నెల్లూరి రమేష్ వివరించారు. కార్యక్రమంలో హాస్పటల్ సిబ్బంది, ఫార్మసీ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.


ఉచిత వైద్యశిబిరంలో డాక్టర్ నెల్లూరి రమేష్, ఎంఏఎం ఛైర్మన్ శేషగిరిరావు, వైద్యులు, సిబ్బంది

## అవినీతి నిరూపిస్తే రాజీనామా చేస్తా : ఎంపిపి

**నరసరావుపేట, అక్టోబర్ 29 ప్రభాతవార్త :** నిరాధారమైన ఆరోపణలు చేస్తున్న టిడిపి నాయకులు సాక్ష్యాలతో నిరూపణ చేస్తే తమ పదవికి రాజీనామా చేస్తానని ఎంపిపి మూరబోయిన సుబ్బాయమ్మ – శ్రీనివాసరావు సవాల్ విసిరారు. శనివారం స్థానిక పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకర్ల సమావేశంలో నాయకులు మూరబోయిన శ్రీనివాసరావు, జెడ్పీటీసీలు పిల్లి ఓబుల్‌రెడ్డి, పదమొత్తం చిట్టిబాబులు మాట్లాడారు. గంజాయి, గుట్కా అంటూ ఆరోపణలు చేయడం అన్యాయమన్నారు. ఎస్పీ వద్దనైనా, కోటప్పకొండ శ్రీ త్రికోటేశ్వరస్వామి సన్నిధిలోనైనా ప్రమాణం చేస్తామన్నారు. ఆధారాలను తీసుకురావాలన్నారు. బిసి వర్గానికి చెందిన తమపై ఆరోపణలు చేయడం ఏమిటని ప్రశ్నించారు. టిడిపి హయాంలో శిలాఫలకాలను పగులకొట్టారని, విగ్రహాలను ధ్వంసం చేశారని గుర్తు చేశారు. ఏ నియోజకవర్గంలో ఏం జరిగినా తమ నాయకుడు గోపిరెడ్డిపై ఆరోపణలు చేయడం తగదన్నారు. సాక్ష్యాలు ఉంటే చూపించాలని డిమాండ్ చేశారు. మతిస్థిమితం లేనివారిగా మాట్లాడటం వలన విలువలు కోల్పోతారని ఎంపిపి మూరబోయిన శ్రీనివాసరావు, జెడ్పీటీసీలు పిల్లి ఓబుల్‌రెడ్డి, చిట్టిబాబులు అన్నారు.

## వైకాపా భూదోపిడీ, దౌర్జన్యాలను సహించం

### తెదేపా శ్రేణులే టార్గెట్‌గా వైకాపా దాడులు

**బొల్లాపల్లి, అక్టోబర్29, ప్రభాతవార్త:** బొల్లాపల్లి మండలాన్ని అభివృద్ధి చేయడంలో స్థానిక ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు విఫలమయ్యారని, సొంత లాభం కోసం పని చేసే ఎమ్మెల్యే నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత ్వం నుంచి ఎన్ని నిధులు తెచ్చారని పల్నాడు జిల్లా తెదేపా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు ప్రశ్నించారు. మండలంలోని చక్రాయపాలెం, రాజానాయక్ తండా గ్రామాల్లో బాదుడే–బాదుడు కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో పాల్గొన్న జీ.వీ ఆంజనేయులు గ్రామంలో కలియతిరుగుతూ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టారు. రాష్ట్రంలో వైకాపా అధికారంలోకి వచ్చిన తరువాత పేద, మధ్యతరగతి ప్రజలు, సామాన్యులు బ్రతకలేని పరిస్థితులు సృష్టించారన్నారు. భూ దోపిడి, అక్రమ మద్యం, అధిక పన్నులతో వైకాపా రాక్షస పాలన చేస్తుందని మండిపడ్డారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం, రాష్ట్రం అభివృద్ధి కోసం టీడీపీ పోరాడుతుందన్నారు. టీడీపీ శ్రేణులే టార్గెట్‌గా వైకాపా దాడులు అక్రమ కేసుల బనాయిస్తుందని దీన్ని చూస్తూ ఊరుకోం అని హెచ్చరించారు. కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షులు జరపాల గోవిందనాయక్, నాగేశ్వరరావు, హనుమాన్‌నాయక్, పెసల వెంకటనారాయణ, వెంకటేశ్వరరెడ్డి, నారాయణ, బాబురావు, గుండెనాయక్ తదితరులు పాల్గొన్నారు.



## కేజే రమేష్‌కు 'కవిరత్న' ప్రదానం

**శావల్యాపురం, అక్టోబర్29, ప్రభాతవార్త:** వినుకొండ పట్టణానికి చెందిన ప్రముఖ కవి, విశ్రాంత ఉపాధ్యాయులు కే.జే రమేష్‌కు తెనాలి పట్టణానికి చెందిన గుర్రం జాషువా స్మారక కళాపరిషత్ వారు కవిరత్న బిరుదు ప్రధానం చేవారు. వినుకొండ నుంచి విశ్వనరుడు, దేవునితో మహాప్రయాణం వంటి కే.జే రచనలు విశేష ప్రాచుర్యం పొందాయి. ఆయన సేవలను గుర్తించి ఈ బిరుదు ప్రధానం చేసి సన్మానించారు. ఈ సందర్బంగా పలువురు పట్టణానికి చెందిన కళాకారులు, పుర ప్రముఖులు ఆయనకు అభినందనలు తెలిపారు.



## 'పౌష్టికాహారంతో రోగనిరోధక శక్తి'

**నూజెండ్ల, అక్టోబర్29, ప్రభాతవార్త:** మండలంలోని పాత ఉప్పలపాడు గ్రామంలోని ఎంపిపిఎస్ మెయిన్ స్కూల్ నందు ఉచిత ఆయుష్ వైద్య శిబిరం శనివారం నిర్వహించారు. ఆయుష్ డాక్టర్ ఆర్. శ్రీనివాస్ విద్యార్థులకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి ఆయుష్ మందులు పంపిణీ చేశారు. చలికాలం ఎక్కువగా వైరస్, బ్యాక్టీరియా వంటివి ప్రభావం చూపుతాయని జాగ్రత్తగా ఉండాలని చెప్పారు. కాచిన నీరు, పాలలో కొద్దిపాటి పసువు వేసుకొని తాగాలన్నారు. శరీరంలో రోగనిరోధక శక్తి పెంపు దోహదపడే ఆహారాన్ని ఎక్కువగా తీసుకోవాలని తెలియజేశారు. కార్యక్రమంలో స్కూల్ హెచ్‌ఎం, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.




## పేదల సంక్షేమమే వైకాపా లక్ష్యం: ఎమ్మెల్యే 'బొల్లా'

**బొల్లావల్లి, అక్టోబర్29, ప్రభాతవార్త:** పేదలకు అన్ని విధాలుగా మేలు చేసి ఆదుకునే పార్టీ వైకాపా అని స్థానిక ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు అన్నారు. గడప–గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మండలంలోని గండిగనుమల గ్రామంలో ఆయన శనివారం పర్యటించారు. ఇంటింటికి వెళ్లి నవరత్న పథకాలుతో పొందిన లబ్ధి వివరాలు తెలియజేసి మద్దతు కోరారు. తిరిగి వైకాపాను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. జగనన్న అధికారంలోకి వచ్చిన నాటి నుంచి రాష్ట్రంలో పేదల బ్రతుకులు ఎంతో మెరుగుపడ్డాయని గత టీడీపీ పాలనకు తమ ప్రభుత్వ పాలనకు తేడా గుర్తించాలని చెప్పారు. కార్యక్రమంలో మండల వైకాపా నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## 31వ వార్డులో అభివృద్ధి పనుల పరిశీలన

**వినుకొండ, అక్టోబర్29, ప్రభాతవార్త:** పట్టణంలోని అన్ని వార్డుల్లో నెలకొన్న సమస్యలు గుర్తించి పరిష్కరించేందుకు, అభివృద్ధి పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని మున్సిపల్ ఛైర్మన్ షకీలా దస్తగిరి అన్నారు. శనివారం 31వ వార్డు పరిధిలో ఆ వార్డు కౌన్సిలర్ మునగాల లక్ష్మిరెడ్డితో కలసి పర్యటించారు. వార్డులో జరుగుతున్న అభివృద్ధి పనులు పరిశీలించారు. వార్డు ప్రజలు ఎదుర్కొంటున్న లో ఓల్టేజీ సమస్య పరిష్కరించేందుకు నూతన ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేయడానికి పనులు ప్రారంభించారు. కార్యక్రమంలో పలువురు పట్టణ వైకాపా నాయకులు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## పేదలకు సేవ చేయడమే లక్ష్యం

### - మాజీ ఎమ్మెల్యే జీవి

**వినుకొండ, అక్టోబర్29, ప్రభాతవార్త:** మానవసేవే మాధవ సేవగా భావించి పేద ప్రజలకు అన్ని విధాలుగా సేవ చేసి ఆదుకోవాలన్న సంకల్పంతో శివశక్తి లీలా అంజన్ ఫౌండేషన్ స్థాపించి 23 ఏళ్ళుగా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించడం మనస్సుకు సంతృప్తి, ఆనందంగా ఉందని ఆ ఫౌండేషన్ వ్యవస్థాపకులు, మాజీ శాసనసభ్యులు జీ.వీ ఆంజనేయులు అన్నారు. శివశక్తి ఫౌండేషన్ ద్వారా గుంటూరు కాకాని శంకరకంటి వైద్యశాలలో కంటి ఆపరేషన్లు చేయించుకున్న 745 మందికి ఉచిత కళ్ళజోళ్ళు, మందులు పంపిణీ కార్యక్రమం శనివారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జీ.వీ కళ్ళజోళ్ళు, మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జీ.వీ మాట్లాడుతూ ఇప్ప టి వరకు 35వేల మందికి పైగానే శివశక్తి ఫౌండేషన్ తరుపున ఉచితంగా కంటి ఆపరేషన్లు చేయించడం జరిగిందన్నారు. నియోజకవర్గంలోని పేదలకు ఏ కష్టమొచ్చినా శివశక్తి ఫౌండేషన్ ఆదుకుంటూ అండగా ఉంటుందన్నారు. నిరంతర సేవా కార్యక్రమాలతో కొనసాగుతున్న శివశక్తి సేవలు మరింత ముందుకు తీసుకెళాతామన్నారు. గ్రామ గ్రామాన ఉచిత కంటి వైద్యశిబిరాలు ఏరా ్పటు చేసికంటి సమస్యలు ఉన్న వారిని గుర్తించి మందులు, కళ్ళజోళ్ళు పంపిణీ చేయడం, అవసరమైన వారికి కంటి ఆపరేషన్లు చేయించడం నిరంతర కొనసాగుతాయన్నారు. విద్యార్థులకు ఉపకార వేతనాలు, అగ్ని ప్రమాద బాధిత కుటుంబాలకు నిత్యవసర, ఆర్థిక సాయం చేయడం జరుగుతుందన్నారు. ఫౌండేషన్ సేవలను నియోజకవర్గ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో పాల్గొన్న పలువురు వృద్ధులు, మహిళలు జీ.వీతో ఆప్యాయంగా మాట్లాడారు. ఫౌండేషన్ చేస్తున్న సేవలను కొనియాడారు. కార్యక్రమంలో ఫౌండేషన్ మేనేజర్ జీ.వీ రమణారావు, శంకర్‌కంటి వైద్యులు, సిబ్బంది, టీడీపీ నాయకులు రోడ్డా వీరాంజనేయరెడ్డి, గన్నమనేని వెంకయ్య, మక్కెన కొండలు, వాసిరెడ్డి లింగమూర్తి, సౌదాగర్ జానీ, వీరగంధం ప్రశాంత్, వెంకటసాయి తదితరులు పాల్గొన్నారు.



## జగనన్న కాలనీలో పర్యటించిన ఎమ్మెల్యే గోపిరెడ్డి

**నరసరావుపేట, అక్టోబర్ 29 ప్రభాతవార్త :** మండలంలోని ఉప్పలపాడు గ్రామ సమీపంలోని జగనన్న కాలనీలో శనివారం ఎమ్మెల్యే గోపిరెడ్డి, మున్సిపల్ కమిషనర్ డి.రవీంద్ర, హౌసింగ్ అధికారులు, వైకాపా నాయకులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ



జగనన్న కాలనీలో పర్యటిస్తున్న ఎమ్మెల్యే గోపిరెడ్డి, అధికారులు

వచ్చే ఏడాది చివరి నాటికి లబ్దిదారులకు కేటాయించిన స్థలాల్లో ఇళ్ళ నిర్మాణాలను నూరుశాతం పూర్తి చేసే విధంగా చూడాలని అధికారులకు సూచించారు. ఇప్పటికే నిర్మాణం పూర్తి చేసుకొని ఇళ్ళల్లో ఉంటున్నవారికి అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామన్నారు. కాలనీలో ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలకు స్థానం లేకుండా కఠినంగా వ్యవహరిస్తామన్నారు. 1593 ఇళ్ళు ప్రారంభించడం జరిగిందని, 82 ఇళ్ళు పూర్తిగా నిర్మించడం జరిగిందన్నారు. ఆప్షన్-3 కింద 20 ఇళ్ళు నిర్మాణంలో ఉన్నాయన్నారు. మరో 1600 ఇళ్ళు ప్రైవేట్ ఏజన్సీతో ఒప్పందం చేసుకోవడం జరిగిందన్నారు. 300 మంది లబ్దిదారులు మెటీరియల్ తీసుకొని నిర్మాణం ప్రారంభించలేదని, వారు తక్షణమే ప్రారంభించాలని ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి కోరారు. కార్యక్రమంలో ఎంపిపి మూరబోయిన సుబ్బాయమ్మ - శ్రీనివాసరావు, పార్టీ నాయకులు యన్నం రాధాకృష్ణారెడ్డి, కనకా పుల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బిసి నాయకునిపై దాడి తగదు : తెదేపా

**నరసరావుపేట, అక్టోబర్ 29 ప్రభాతవార్త :** వినుకొండ నియోజకవర్గం నూజెండ్ల మండలం ఉప్పలపాడు గ్రామంలో బిసి మహిళకు చెందిన నివేశన స్థలాన్ని ఆక్రమించడం దుర్మార్గమని, వారిపై దాడి చేయడం అన్యాయమని టిడిపి నాయకులు అన్నారు. పోలీసుల దాడిలో గాయపడిన గోవిందరాజులును స్థానిక కడియాల వెంకటేశ్వరరావు వైద్యశాల నందు శనివారం టిడిపి నాయకులు పరామర్శించారు. డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు, డాక్టర్ కడియాల వెంకటేశ్వరరావు, నల్లపాటి రాము, కడియాల రమేష్,, కొట్టా కిరణ్, గొట్టిపాటి జనార్ధన్‌బాబులు పరామర్శించిన వారిలో ఉన్నారు. గ్రామంలో ఇళ్ళ మధ్య వేబ్రిడ్జి నిర్మాణం ఏమిటని వారు ప్రశ్నించారు. పోలీసులచే దౌర్జన్యం చేయించడం దుర్మార్గపు చర్య అన్నారు. పద్ధతి మార్చుకోవాలని టిడిపి నాయకులు హెచ్చరించారు.

## అంబేద్కర్ విగ్రహావిష్కరణను విజయవంతం చేయాలి

**నరసరావుపేట, అక్టోబర్ 29 ప్రభాతవార్త :** కర్నూలు జిల్లాలోని పత్తికొండ నియోజకవర్గంలోని తుగ్గాలి గ్రామంలో ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహావిష్కరణను విజయవంతం చేయాలని ఎమ్మార్పీయస్ జిల్లా అధ్యక్షులు చింతిరాల మీరయ్య కోరారు. ఈ కార్యక్రమాన్ని వ్యవస్థాపక అధ్యక్షులు బుంగ సంజయ్, ఎస్.టి.కమిషనర్ ఎం.విక్టర్‌ప్రసాద్ హాజరౌతారని తెలిపారు. నవంబర్ 10వతేదీన పల్నాడు జిల్లా నుండి ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీలు విగ్రహావిష్కరణకు తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు గంగాధరరావు, ఆనందరాజు, ఏసుబాబు, నాగరాజు, ప్రసాద్, అక్కయ్య తదితరులు పాల్గొన్నారు.

## 'స్మార్ట్‌ఫోన్‌తో విద్యుత్ బిల్లులు చెల్లించవచ్చు'

**నరసరావుపేట టౌన్, అక్టోబర్ 29 ప్రభాతవార్త :** స్మార్ట్‌ఫోన్‌తో విద్యుత్ బిల్లులు చెల్లించవచ్చని ఆశాఖ అధికారులు ఆర్.బంగారయ్య, లైన్‌మెన్ రమేష్ తెలిపారు. శనివారం విద్యుత్ బిల్లుల చెల్లింపు పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. విద్యుత్ బిల్లు స్మార్ట్‌ఫోన్ ద్వారా ఏ విధంగా కట్టవచ్చునో వివరించారు. విద్యుత్ వాడకందారుని 13 అంకెల నెంబర్‌ను ఎంటర్ చేస్తే బిల్లు ఎంత ఉందో తెలుస్తుందన్నారు. సులభంగా సమయం ఆదా చేసుకునేందుకు ఈ విధానం ఎంతో మేలు చేస్తుందని ఈ సందర్భంగా బంగారయ్య తెలియజేశారు.

## 'తెదేపా నేతలు క్షమాపణ చెప్పాలి'

**నరసరావుపేట, అక్టోబర్ 29 ప్రభాతవార్త :** తెలుగుదేశంపార్టీ నాయకులు తక్షణమే క్షమాపణ చెప్పాలని గోపిరెడ్డి యువసేన నాయకులు పంగులూరి విజయ్‌కుమార్, తలారి నాని, దేవదానం, నవబాబు తదితరులు అన్నారు. శనివారం వారు విలేకర్లతో మాట్లాడారు. కులానికి, మతానికి అతీతంగా నియోజకవర్గంలో ప్రజలను ఎమ్మెల్యే గోపిరెడ్డి కన్నబిడ్డల్లా చూసుకుంటున్నారని తెలిపారు. నియోజకవర్గంలోని గ్రామాలలో గడిచిన మూడేళ్ళలో ఎటువంటి దాడులు, గొడవలు, బాంబుల సంస్కృతి ఎక్కడా లేదన్నారు. అభివృద్ధే ధ్యేయంగా ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ముందుకుపోతున్నామన్నారు. నియోజకవర్గంలో ఉన్న పాలనపై బురద చల్లేందుకు నిత్యం ఆరోపణలు చేస్తూ టిడిపి నాయకులు బ్లాక్‌మెయిల్ రాజకీయాలు చేస్తున్నారని, వాటిని మానుకోవాలని గోపిరెడ్డి యువసేన నాయకులు పంగులూరి విజయ్‌కుమార్ తదితరులు అన్నారు.

## 'ఆరోగ్యానికి హానికల్గించే చెట్లు తొలగించాలి'

**నరసరావుపేట, అక్టోబర్ 29 ప్రభాతవార్త :** జిల్లా కేంద్రమైన నరసరావుపేట పట్టణంలో రోడ్ల మధ్య డివైడర్‌లో ఉన్న కొన్ని మొక్కలు ఆరోగ్యానికి హానికరమని, పత్రికలలో వచ్చిన కథనాలపై అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని ఎంఐఎం మాలమహానాడు నాయకులు షేక్.కరిముల్లా, చంద్రశేఖర్‌లు కోరారు. ఈ మేరకు శనివారం మున్సిపల్ కమిషనర్ డి.రవీంద్రకు వారు వినతిపత్రం అందజేశారు. ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాల్సిన మొక్కలలో కొన్ని ప్రమాదంగా ఉన్నట్లు ఇటీవల కొన్ని కథనాలు రావడం జరిగిందన్నారు. భూగర్భజలాలు సైతం ఈ మొక్కల వలన తగ్గుతాయని చెప్తున్నారని తెలిపారు. ఇతర మొక్కలు ఈ మొక్కల దగ్గర ఉంటే ఎండిపోయే ప్రమాదం ఉంటుందని పలువురు పేర్కొనడం జరిగిందన్నారు. వీటి స్థానంలో మంచి మొక్కలను నాటాలని ఎంఐఎం నాయకులు కరిముల్లా, చంద్రశేఖర్‌లు కోరారు.

## పూర్వ విద్యార్థుల సహకారంతో పాఠశాలకు నూతన హంగులు

**అచ్చంపేట, అక్టోబర్ 29 ప్రభాతవార్త :** అచ్చంపేట హై స్కూల్‌లో గత కొన్ని దశాబ్దాలుగా చదువును అభ్యసించిన పూర్వ విద్యార్థులు పాత బడిన భవనాన్ని రూ.20 లక్షలకు పైగా వెచ్చించి నూతన హంగులతో కూడిన భవనాన్ని శనివారం పాఠశాలకు అప్పగించారు. పూర్వకాలంలో చదువున్న విద్యార్థులు పాఠశాల లేకపోవడంతో విద్యార్థుల ఇబ్బందులను గుర్తిచి గ్రామానికి చెందిన



తుమ్మేపల్లి శ్రీరాములు గ్రామ నడిబొడ్డున ఐదు ఎకరాల స్థలం కేటాయించి అందులో భవనాన్ని నిర్మించారు. అప్పటి నుండి కొన్ని వేల మంది విద్యార్థులు చదువుకొని ఉన్నత విద్యావంతులు అయ్యారు. ఇప్పుడు ఆ పాఠశాల శిథిలావస్థకు చేరడంతో పూర్వ విద్యార్థులు అంతా ఏకమై కొంత డబ్బును పోగు చేశారు. దీనికి తోడు సేవా సంస్థల సహకారంతో రూ.20 లక్షలకు పైగా ఖర్చు పెట్టి పాఠశాలకు పూర్వ వైభవం తీసుకువచ్చారు. వారంతా కలిసి కట్టుగా వచ్చి భవనాన్ని ప్రారంభించి పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మీనారాయణకు అప్పగించారు. పూర్వ విద్యార్థులు అంతా ఒకచోట చేరడంతో పాత నెమరు వేసుకుంటూ ప్రేమ, ఆప్యాయతలు పంచుకుంటూ ఆనందంగా గడిపారు. ఈ సందర్భంగా గురువులను సన్మానించారు. మరికొంత మంది పూర్వ విద్యార్థులు ఇంకా పాఠశాలకు ఏం చేయాలి, ఏ పనులు ఉన్నాయో తెలుసుకొని ఆ పనులు మేము చేస్తామని ముందుకు వచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కమిటీ ఛైర్మన్ మొగిలి శ్రీను, పాపిరెడ్డి, సాంబశివరావు, కోటిలింగం, మూర్తి, రాజేష్, మురళి తదితరులు పాల్గొన్నారు.

## బీసీలు సంఘ బలోపేతానికి కృషి చేయాలి

**మాచర్ల, అక్టోబరు 29 ప్రభాతవార్త:** బీసీలంతా ఐక్యంగా ఉంటూ సంఘ బలోపేతానికి కృషి చేయాలని ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి కోరారు. శనివారం బీసీ సంక్షేమ సంఘ నియోజకవర్గ అధ్యక్షుడు కొర్రపాటి మల్లికార్జునరావు అధ్యక్షతన జరిగిన కార్తీక వనసమారాధన, బీసీల ఆత్మీయ సమ్మేళనంలో



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ జంగా

ఆయన పాల్గొని మాట్లాడారు. బీసీలు అన్ని రంగాల్లో వెనుకబడి ఉన్నారని, ఆర్థికంగా, సామాజికంగా చైతన్య వంతులుగా ఎదిగేందుకు ఒక్క తాటిపై నడవాలన్నారు. బీసీల సంక్షేమం, అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానన్నారు. సమస్యలపై ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి వివరించి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేశన శంకర్రావు మాట్లాడుతూ దశాబ్దాలు గడుస్తున్నా బీసీలు అభివృద్ధికి నోచుకోలేదన్నారు. కేవలం 25 శాతం మాత్రమే ఉన్న కులాలకు చట్టసభల్లో ప్రాధాన్యత కల్పిస్తున్నారని, నిత్యం నియోజకవర్గంలో కార్యక్రమాలు చేపడుతూ యువతను చైతన్య వంతులను చేస్తున్న మల్లికార్జునరావు కృషి అభినందనీయమన్నారు. అనంతరం వీరిని సంఘ నేతలు దుశ్శాలువలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జింకల నాగేశ్వరరావు యాదవ్, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ బృంగా రమణరావు, జిల్లా ఉపాధ్యక్షుడు గొర్రె వెంకటేశ్వర్లు, జి సైదులు, వడ్డెంగుంట శివ, గాదె రామకృష్ణ, జి శ్రీనివాసరావు, తిరుపతిరావు, బాదన్‌బాయి, జంగాల సైదారావు, శ్యాంసుందరాచారి, గోలి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## సాగర్ కుడి కాలువలో యువకుడు గల్లంతు

**మాచర్ల క్రైం, అక్టోబరు 29 ప్రభాతవార్త:** మాచర్ల పట్టణంలోని కుడి కాలువలో యువకుడు గల్లంతైన సంఘటన శుక్రవారం రాత్రి జరిగింది. పట్టణంలోని కుడి కాలువ కార్యాలయంలో అటెండర్‌గా విధులు నిర్వహిస్తున్న పచ్చ విజయ్‌కుమార్ (33) అయ్యప్ప మాల ధరించాడు. సాయంత్రం సమయంలో స్నానం చేసేందుకు పట్టణంలోని బొంబాయి కంపెనీ బ్రిడ్జి వద్ద గల కుడి కాలువకు వెళ్లాడు. కాలువలో స్నానం చేస్తుండగా ప్రమాదవశాత్తూ నీటి ప్రవాహానికి కొట్టుకుపోయాడు. విషయం తెలుసుకున్న పట్టణ పోలీసులు కాలువ వద్దకు చేరుకొని గాలింపు చేపట్టారు. కేసు నమోదు చేశారు.

## సంక్షేమ పథకాల ఘనత సీఎం జగన్‌దే

### ఎమ్మెల్యే పీఆర్కే

**కారంపూడి, అక్టోబరు 29 ప్రభాతవార్త :** రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారని ప్రభుత్వ విప్, వైసీపీ జిల్లా అధ్యక్షుడు, మాచర్ల శాసనసభ్యుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా శనివారం మండలంలోని ఒప్పిచర్లలో గల చింతలపాలెం, యర్రపాలెంలలో ఇంటింటికి తిరిగి



ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పీఆర్కే మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలను అందిస్తున్నారన్నారు. ప్రతి కుటుంబానికి కూడా ఆర్థికసాయం అందిస్తున్నామన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి చేస్తున్న అభివృద్ధిని చూసి పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మేకల శారదా శ్రీనివాసరెడ్డి, జడ్పీటీసీ షేక్ షఫి, అంతరగడ్డ ఏసోబు, చిలుకూరి చంద్రశేఖరరెడ్డి, బొమ్మిన అల్లయ్య, పాతూరి రామిరెడ్డి, మాజీ ఎంపీపీ చిన వెంకటనరసయ్య, ఓగూరి రామయ్య, రామిదేని లక్ష్మి అంజయ్య, పంగులూరి నీలంజయ్య, సర్పంచ్ ఇరిగిదిండ్ల రమణ, బుచ్చయ్య చౌదరి, శ్రీకాంత్, ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

## అల్లు వెంకటరెడ్డి కుటుంబానికి 'జూలకంటి' పరామర్శ

**విజయపురిసౌత్, అక్టోబర్ 29 ప్రభాతవార్త :** వైకాపా జిల్లా కార్యవర్గ సభ్యుడు అల్లు వెంకటరెడ్డి అనారోగ్యంతో మృతిచెందడంతో మాచర్ల నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి జూలకంటి బ్రహ్మారెడ్డి శనివారం విజయపురిసౌత్‌లోని అల్లు వెంకటరెడ్డి స్వగృహానికి వెళ్ళి ఆయన కుటుంబాన్ని పరామర్శించారు. కుటుంబ సభ్యులైన భార్య, కుమారులతో మాట్లాడి ఆ కుటుంబానికి అన్ని విధాలా ఆదుకుంటామన్నారు. అనంతరం వెంకటరెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.



ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అల్లు వెంకటరెడ్డి తుదిశ్వాస వరకు పేద ప్రజల పక్షాన నిలుస్తూ ప్రజల గుండెల్లో స్థానం సంపాదించుకున్న నాయకుడు అని అన్నారు. ఆయన కుటుంబానికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాచర్ల పట్టణ టిడిపి అధ్యక్షుడు కొమెర దుర్గారావు, మండల అధ్యక్షుడు నేరేటి వీరాస్వామి యాదవ్, మత్స్యకారుల సంఘం మాజీ అధ్యక్షుడు ఎరిపల్లి వెంకటేశ్వర్లు, బొల్లా వెంకటేశ్వర్లు చౌదరి, మండల మాజీ అధ్యక్షుడు గుండాల శ్రీను, అడెపు కోటయ్య, మైలపల్లి దేవుడు, మైలపల్లి అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నాగులచవితి పూజలు

**విజయపురిసౌత్, అక్టోబర్ 29 ప్రభాతవార్త**

: విజయపురిసౌత్ నాగులచవితి పండుగ వేడుకలు శనివారం విజయపురిసౌత్ గ్రామంలో ఘనంగా



నిర్వహించారు. చవితి సందర్భంగా భక్తులు భక్తి శ్రద్ధలతో కుటుంబసమేతంగా స్థానికంగా నాగేంద్రస్వామి, డౌన్ మార్కెట్‌లో కొలువైన ఆలయం (పుట్ట)ల వద్దకు చేరుకొని పాలు, గుడ్డు, సలివిడి ముద్దలతో ప్రత్యేక పూజలు చేశారు. పూజా కార్యక్రమం అనంతరం ఆలయానికి విచ్చేసిన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆలయ సిబ్బంది, గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.

## సిటీలో వాటర్ టన్నెల్ ఎక్స్‌పో

**గుంటూరు కల్చరల్, అక్టోబర్ 29, ప్రభాతవార్త :**

గుంటూరు నగర ప్రజలకు వాటర్ టన్నెల్ ఎక్స్‌పోతో ఆహ్లాదం లభిస్తుందని నిర్వాహకులు శ్రీనివాస కార్తీకేయ ఓ ప్రకటనలో తెలిపారు. స్థానిక గుంటగ్రౌండ్‌నందు ఏర్పాటు చేసిన చేపల అక్వేరియమ్ ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుందని తెలిపారు.

## అన్న క్యాంటిన్‌లో భోజనం - పేదల ముఖాల్లో చిరునవ్వులు

### - 47వ రోజుకు చేరిన అన్న క్యాంటీన్ ఏర్పాటు

**సత్తెనపల్లి, అక్టోబర్ 29 ప్రభాతవార్త :** ఎన్టీఆర్ భవన్ అన్న క్యాంటిన్‌లో భోజనం పేదల ముఖాల్లో చిరునవ్వులు కనిపిస్తున్నాయని, పేదవాడు పస్తులు ఉండకుండా ఆకలి తీర్చేందుకే అధిష్టానం ఆదేశాల మేరకు అన్నా క్యాంటీన్ ఏర్పాటు చేసి నిర్వహిస్తున్నామని మాజీ ఎమ్మెల్యే వై.వి.ఆంజనేయులు అన్నారు. ఆకలితో అలమటించే అభాగ్యులు, పేదల ఆకలితో ఉండకుండా కడుపు నింపుకునేందుకు ఎన్టీఆర్ భవన్ వద్ద ఉచితంగా అన్నా క్యాంటిన్ నిరంతరాయంగా కొనసాగుతోందని, గత 47 రోజులుగా వై.వి.ఆంజనేయులు సౌజన్యంతో అన్నా క్యాంటిన్ నిర్వహింపబడుతోంది. శనివారం వై.వి.ఆంజనేయులు



అన్న క్యాంటీన్ వద్ద భోజనం చేస్తున్న పేదలు, ప్రక్కన మాజీ ఎమ్మెల్యే వై.వి.ఆంజనేయులు

స్వయంగా పేదలకు, అన్నార్తులకు భోజనం వడ్డించి తన ఉదారతను చాటుకున్నారు. పల్లెల నుంచి వచ్చిన వలస కార్మికులు, కర్షకులు, కూలీలు, చిరు వ్యాపారులు, ఆటో రిక్షా కార్మికులు, వివిధ ఆసుపత్రులలో వైద్య సహాయం పొందేందుకు వచ్చిన గ్రామీణ ప్రజలు అన్నా క్యాంటిన్ వద్ద బారులు తీరి భోజనం చేస్తూ ఆకలి తీర్చుకుంటున్నారు. వై.వి.ఆంజనేయులు సైత వారితో కలిసి భోజనం చేస్తూ పలువురితో మాట్లాడారు. భోజనం ఎలా ఉంది, కూరలు రుచిగా ఉన్నాయా, కడుపు నిండా భోజనం పెడుతున్నారా అంటూ క్యాంటిన్ వద్ద బారులు తీరి భోజనం చేస్తున్న వారితో మాట్లాడుతూ వారితో కలిసి భోజనం చేశారు. వై.వి.ఆంజనేయులు మాట్లాడుతూ ఎన్టీఆర్ భవన్ అన్నా క్యాంటీన్ స్వర్గీయ నందమూరి తారక రాముని పేరుతో అన్నా క్యాంటిన్ నిర్వహించబడుతుందన్నారు. ప్రతి ఒక్కరూ ఆశీర్వదించి సహకరించాలని కోరారు.

## 'తెదేపా నేతలపై అక్రమ అరెస్టులు తగదు'

**సత్తెనపల్లి, అక్టోబర్ 29 ప్రభాతవార్త :** విశాఖ జిల్లా రిషికొండపై వైకాపా నాయకులు అక్రమంగా ఆక్రమించుకొని మైనింగ్ చేస్తూ అక్రమ సంపాదనకు పాల్పడుతున్నారని పల్నాడు జిల్లా టిడిపి ఉపాధ్యక్షులు సయ్యద్ పెద్ద కరిముల్లా, అధికార ప్రతినిధి పూజల వెంకటకోటయ్యలు ఆరోపించారు. స్థానిక ఎన్టీఆర్ భవన్‌లో శనివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ రిషికొండ పరిశీలనకు పిలుపునిచ్చిన



తెలుగుదేశం పార్టీ నాయకులను ఎక్కడికక్కడ నిర్బంధాలు, అక్రమ అరెస్ట్‌లు చేయడం దారుణమన్నారు. వైకాపా నేతల అక్రమాలు, అవినీతిని నిలదీసేందుకు బయలుదేరిన తెలుగుదేశంపార్టీ నాయకులను పోలీసులను అడ్డు పెట్టుకొని అడుగడుగునా ఆటంకాలు సృష్టించడం, అరెస్ట్‌లు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. సమావేశంలో పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి షేక్.మస్తాన్‌వలి, మున్సిపల్ మాజీ వైస్ ఛైర్మన్ ఆతుకూరి నాగేశ్వరరావు, తెలుగుయువత పట్టణ అధ్యక్షుడు గుర్రం వెంకటేశ్వరరావు, రాంబో బుడే, షేక్.చిన అబ్దుల్లా, బండారు నాగరాజు, కొల్లు రామమల్లేశ్వరరావు, పోతుగంటి నరసింహారావు, షేక్.టైలర్ సైదా, షేక్.మీరా హుస్సేన్, గాలి ఆంజనేయులు, శిఖ కొండలు, షేక్.నాగులు, మల్లాల నరసయ్య, షేక్.లాలు, షేక్.ముస్తఫా, వై.మస్తాన్‌రావు, కంభంపాటి మరియదాసు, కట్టెంపూడి కుమార్, షేక్.మౌలాలి పాల్గొన్నారు.

## 'కిశోర' బాలికలకు జీవన నైపుణ్యాలపై అవగాహన

**పెదకూరపాడు, అక్టోబర్ 29 ప్రభాతవార్త :** మండల పరిధిలోని 75 తాళ్ళూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జీవన నైపుణ్యాలపై అవగాహన కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా గుంటూరు చైల్డ్‌లైన్ సెంటర్ కోఆర్డినేటర్ కోలా సమీర్‌కుమార్ పాల్గొని మాట్లాడుతూ కిషోర్ బాలికల కొరకు ప్రపంచ ఆరోగ్య సంస్థ డబ్ల్యూహెచ్‌ఓ 10 జీవన నైపుణ్యాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం



శాంత భూలక్ష్మి, గుడ్ షెఫర్డ్ కాన్వెంట్ సుపీరియర్ సిస్టర్ విన్నెరసి, కాన్వెంట్ సిబ్బంది, బాలికలు పాల్గొన్నారు.

## వైకాపా నేత ఏసుదానంకు ఎమ్మెల్యే 'నంబూరు' ఘననివాళి

**అచ్చంపేట, అక్టోబర్ 29 ప్రభాతవార్త :** మండలంలోని కోనూరు గ్రామానికి చెందిన వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ నాయకులు నందిగం ఏసుదానం అనారోగ్యంతో శనివారం మృతిచెందారు. ఆయన మృతి సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యే నంబూరు శంకరరావు ఏసుదానం మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన ఏసుదానం మృతిపట్ల సంతాపాన్ని, వారి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## 'ప్రగతి సిబిఎస్‌ఇ' లో ఆర్ట్ మేళా

**సత్తెనపల్లి, అక్టోబర్ 29 ప్రభాతవార్త :** పట్టణంలో ప్రగతి సిబిఎస్‌ఈ స్కూల్లో శనివారం విద్యార్థులకు ఆర్ట్ మేళా నిర్వహించారు. మూడవ తరగతి నుండి 8వ తరగతి వరకు విద్యార్థులు పోటీ పడి ఆర్ట్ మేళాలో పాల్గొన్నారు. ప్రగతి స్కూల్ గ్రీన్ హౌస్ ఇన్‌ఛార్జి మంగినపూడి శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయుల సమక్షంలో విద్యార్థులు వారి



నైపుణ్యతను కనపరిచారు. విద్యార్థులలో నిగూఢమైన నైపుణ్యతను వెలికి తీసే దానిలో భాగంగా ఈ ఆర్ట్ మేళా నిర్వహించినట్లు స్కూల్ ప్రధానోపాధ్యాయులు మస్తాన్‌వలి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఆర్ట్ మేళాలో పాల్గొని ప్రతిభ కనపరిచిన విద్యార్థినీ విద్యార్థులకు బహుమతితో పాటు ప్రశంసాపత్రాన్ని అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పర్యవేక్షకులుగా పద్మశ్రీ, శాంతి, అరుణ, ప్రమిద, ప్రసన్నకుమార్ పాల్గొన్నారు.

## చైల్డ్ అర్బన్ చిల్డ్రన్ హోమ్‌ను సందర్శించిన అధికారులు

**రాజుపాలెం, అక్టోబర్ 29 ప్రభాతవార్త :** మండలంలోని కొండమోడు పరిధిలో గల వీరమ్మకాలనీలో దీనమ్మ అండ్ రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ నిర్వహిసుత్న్న చైల్డ్ అర్బన్ చిల్డ్రన్ హోమ్‌ని శనివారం పల్నాడు జిల్లా చైల్డ్ ప్రొడక్షన్ అధికారి బి.విజయ్‌కుమార్, సిడబ్ల్యూసి మెంబర్ కళ్యాణి, తిరుపతి డిప్యూటీ సూపరిండెంట్ కె.సుధాకర్‌లు సందర్శించారు. ఆశ్రమం యొక్క వసతి గృహాన్ని



వారు పరిశీలించారు. ఈ సందర్భంగా చైల్డ్ ప్రొడక్షన్ ఆఫీసర్ బి.విజయకుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం నిధులు ఇవ్వకపోయినా ప్రభుత్వ నియమ నిబంధనలతో నడపాలని జేజే యాక్ట్ ప్రకారం నిర్వాహకులు వారు వసతి కల్పించాలని చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ద్వారా కలెక్టర్ ఉత్తర్వుల మేరకు ఐదు సంవత్సరాల క్రితం లైసెన్స్ మంజూరు చేయడం జరిగిందని, మళ్ళీ వాటిని సందర్శించడం జరిగిందని ఆయన తెలిపారు. దీనమ్మ అండ్ రూరల్ డెవలప్‌మెంట్ ఛైర్మన్, ఫౌండర్ గరికపాటి శంకరరావు, రాజుపాలెం ఐసిడిసి సూపర్‌వైజర్, సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

## కొనసాగుతున్న క్రికెట్ టోర్నీ

**నరసరావుపేట టౌన్, అక్టోబర్ 29 ప్రభాతవార్త :** స్థానిక ఏసిఏ ఎస్‌కెఆర్‌బిఆర్ కళాశాల క్రికెట్ గ్రౌండ్ నందు ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం క్రికెట్ పోటీలు కొనసాగాయి. సెంట్రల్ జోన్ అంతర్ జిల్లాల మూడు రోజుల సెలక్షన్ మ్యాచ్‌లలో కృష్ణా, పశ్చిమగోదావరి జిల్లాల జట్ల మధ్య జరిగిన మ్యాచ్ డ్రాగా ముగిసింది. పశ్చిమగోదావరి జిల్లా జట్టు 335 పరుగులకు ఆలౌట్ అయ్యింది. కృష్ణాజిల్లా జట్టు ఏడు వికెట్ల నష్టానికి 357 పరుగులు చేసింది. కృష్ణా జట్టులో వరుణ్‌సాత్విక్, అనంత్ సెంచరీలు చేశారు. కృష్ణా జట్టుకు మూడు పాయింట్లు, పశ్చిమ గోదావరి జట్టుకు ఒక పాయింట్ లభించాయి. అసోసియేషన్ మెంబర్ కె.వి.పురుషోత్తమరావు పోటీలను పర్యవేక్షించారు.

# ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

**అమరావతి, అక్టోబర్ 29 ప్రభాతవార్త :** అత్తలూరులో పెత్తందారులు చేస్తున్న ఆగడాలను అరికట్టాలని సర్పంచ్ సరోజినీ విషయంలో వారి తీరుపై మండిపడ్డ శ్రావణ్‌కుమార్ 48 గంటల్లో అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. సర్పంచ్ బంక సరోజినీ పై పెత్తందారులు పెడుతున్న అవమానాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా శ్రావణ్‌కుమార్ మాట్లాడుతూ ఒక దళిత మహిళా సర్పంచ్‌ను కులం పేరుతో దూషించి అవమానపరిచి తన కుమారుడిపై చెప్పుతో దాడి యత్నం చేశారన్నారు. ఇదేమిటి అని సర్పంచ్ అడగక ఆమెను అప్రశుద్ధ భాషతో అవమానపరిచి ఖాళీ చెక్కుల తోటి సంతకాలు



పెట్టించుకుని పంచాయితీ రికార్డులు మొత్తం పెత్తందారులు చేతులలో స్వాధీన పరుచుకొని ప్రజలు ఎన్నుకున్న సర్పంచ్‌కి కనీసం రికార్డులు పరిశీలించే అవకాశం కూడా లేకుండా చేసిన పెత్తందారుల అరాచకాలని ప్రభుత్వ అధికారులు అరికట్టలేదా అని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలో పని చేసే వారిని, సామాజిక వర్గం కోసం పని చేసే వారిని, ప్రభుత్వంపై ప్రశ్నిస్తున్న వారిని ఎలాంటి వాస్తవాలు లేకపోయినా ఉద్యమ నాయకులపై అక్రమ కేసులు కట్టారని విమర్శిస్తున్నారని వారిని వివిధ రకాల హింసలకు గురి చేయడానికి సిద్ధంగా ఉన్నారని సర్పంచ్ బంక సరోజిని తన సొంత పార్టీ అయినా కూడా స్థానిక పెత్తందారుల నుండి వివక్షతకు గురి అవుతుంటే ఆమె బాధ మండలస్థాయి అధికారులకి, జిల్లాస్థాయి అధికారులకి, ఎస్సీ కమిషనర్ కి, డిఎస్‌పి కి, ఆర్డీవోకు ఫిర్యాదు చేసినా ఎస్సీ ఎస్టీ కేసు ఎఫ్ఐఆర్ చేయమని డిఎస్పీ కి మొరపెట్టుకున్నా కాలయాపనతో గత 30 రోజుల నుండి పోలీస్ అధికారులు కాలయాపన చేస్తున్నారని శ్రావణ్‌కుమార్ అన్నారు. కేసు ఫిర్యాదు చేసిన తరువాత తక్షణమే కేసు కట్టాలని చట్టం చెబుతుందన్నారు. కానీ సర్పంచ్ బంక సరోజినీ విషయంలో జిల్లా పోలీస్ యంత్రాంగం మొత్తం స్థానిక ఎమ్మెల్యే నంబూరు శంకరరావుకు వత్తాసు పలుకుతున్నారని అన్నారు. సర్పంచ్ అధికారాలకు, ఆచరణలకు అడ్డుకట్టవలె అడ్డు పడుతున్న పెత్తందారుల మద్దతుగా స్థానిక ఎమ్మెల్యే రాబోయే ఎన్నికలలో దళిత ప్రజలు, ప్రజానీకం చేదు అనుభవాన్ని చూపిస్తారని అన్నారు. బంక సరోజినీ కేసులో పెత్తందారుల పైన 48 గంటల్లో ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయకపోతే రాష్ట్ర వ్యాప్తంగా భవిష్యత్తు కార్యాచరణ దళిత సంఘాలతో రూపొందించి పల్నాడు జిల్లా కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. జిల్లా జై భీమ్ పార్టీ నాయకులు జాన్‌పాల్, రాష్ట్ర డిఫెన్స్ లాయర్ ఉ.పాపారావు, కోటేశ్వరరావు, జర్నలిస్ట్ రాష్ట్ర ఫోరం అధ్యక్షులు చెవుల కృష్ణ ఆంజనేయులు, ఎమ్మార్పీయస్ నియోజకవర్గ నాయకులు జాన్‌బాబు, సిపిఐ పట్టణ కార్యదర్శి రాజు, పల్నాడు జిల్లా కెవిపిఎస్ అధ్యక్షులు గంజి మాల రవిబాబు, ఏఐటిసి నియోజకవర్గ గౌరవ అధ్యక్షుడు సిపిఐ నాయకులు మునుగోడు శ్రీనివాసరావు, సిఐటియు నాయకులు బి.సూరిబాబు, లాయర్లు, దళిత, బిసి, మైనార్టీ, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# భక్తి శ్రద్ధలతో నాగుల చవితి వేడుకలు

## -వేకువ జామునుంచే భక్తులతో పోటెత్తిన దేవాలయం

**పొన్నూరు, అక్టోబరు 29,ప్రభాతవార్త:** నాగుల చవితి పర్వదినాన్ని భక్తులు అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకొన్నారు. కట్టెంపూడి అడ్డ రోడ్డు వద్ద వేంచేసియున్న శ్రీ నాగేంద్రస్వామి దేవాలయం(పుట్ట)లో స్వామివారిని దర్శించుకొనేందుకు శనివారం భక్తులు క్యూ కట్టారు. పొన్నూరు పరిసర ప్రాంతాల్లో అత్యంత మహిమాన్వితంగా వెలుగొందుతున్న దేవాలయం కావడంతో భక్తులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. దేవాలయానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం దేవాలయం మేనేజర్ మామిడాల శ్రీనివాసరావు అందుకు తగ్గట్లుగా ఏర్పాట్లు చేశారు. ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య, లక్ష్మీ సరస్వతి దంపతులు స్వామివారిని దర్శించుకొన్నారు. అనంతరం భక్తులకు ఎమ్మెల్యే కిలారి దంపతులు ప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య మాట్లాడుతూ దేవాలయాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పరచాలనే ఉద్దేశంతోనే ఇటీవల ధర్మకర్తల మండలిని కూడా ఏర్పాటు చేసినట్లు



చెప్పారు. ధర్మకర్తల మండలి చేపట్టే అభివృద్ధి పనులకు తనవంతు సహాయ సహకారాలు అందిస్తానని చెప్పారు. భక్తులు కూడా దేవాలయం అభివృద్ధికి సహకరించాలన్నారు. ప్రభుత్వం ఎంత అభివృద్ధి చేసినప్పటికీ భక్తులు కూడా భాగస్వాములు అయితే మరింత అభివృద్ధి జరిగే అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తల మండలి ఛైర్మన్ వడాలశెట్టి శివనాగేంద్రమ్మ, డైరెక్టర్లు పాలపర్తి సుబ్బారావు, బెల్లంకొండ సుబ్బమ్మ, మోపిదేవి రమణ, తోట శేషయ్య, వేంపాటి వెంకటనారాయణ, ఎక్స అఫిషియో సభ్యులు శ్రీనివాసుల పవన్‌కుమార్‌లు భక్తులకు ఏర్పాట్లు చేశారు. ఎమ్మెలే వెంట ఆకుల వెంకటేశ్వరరావు, అంబటి వెంకటేశ్వరరావు, వట్టిప్రోలు రంగారావు, యర్రంశెట్టి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# 'శిక్షణలో నేర్చుకున్న అంశాలతో ఉత్తమ బోధన అందించాలి'

**చెరుకుపల్లి, అక్టోబరు 29, ప్రభాతవార్త ః** టీచింగ్ ఎట్ రైట్ లెవల్ లో నేర్చుకున్న అంశాలతో విద్యార్థులకు ఉత్తమ బోధన అందించాలని ఎంపిపి మత్తి దివాకర రత్న ప్రసాద్ అన్నారు. శనివారం గుళ్ళపల్లి జడ్‌పి ఉన్నత పాఠశాలలో టిఎఆర్‌ఎల్ రెండవ విడత శిక్షణ ముగింపు కార్యక్రమంలో ఆయన




మాట్లాడుతూ విద్యార్థులకు అర్థమయ్యే విధంగా పాఠ్యాంశాలను ఉపాధ్యాయులు బోధించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ బి శ్రీనివాసరావు,ఎంఇఓ కె సురేష్, డి వెంకటేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# 'పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి'

**నిజాంపట్నం, అక్టోబరు 29, ప్రభాతవార్త ః** పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని అప్పుడే ఎలాంటి అంటు వ్యాధులు వ్యాపించవని ఎంపిడిఓ నాగలక్ష్మీ అన్నారు. శనివారం మండలంలోని ఆముదాలపల్లి, ముత్తుపల్లిలలో సాటర్డే శానిటేషన్ డే సందర్భంగా శానిటేషన్ డ్రైవ్ నిర్వహించారు.



# 'కార్తీక పౌర్ణమికి ప్రత్యేక ఏర్పాట్లు చేయాలి'

**నిజాంపట్నం, అక్టోబరు 29, ప్రభాతవార్త ః** కార్తీక మాసం సందర్భంగా మండలంలోని నిజాంపట్నం, దిండి పరిశావారిపాలెం వద్ద ఉన్న సముద్ర తీరంలో పుణ్య స్నానాలు చేసే భక్తులకు అవసరమైన వసతులు కల్పించాలని వైకాపా నాయకుడు మోపిదేవి హరనాథ్ సూచించారు. శనివారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయ సమావేశ మందిరంలో వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆకతాయిలను అరికట్టాలని పోలీస్‌లకు సూచించారు. మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేయాలని



వైద్యశాఖ సిబ్బందికి తెలిపారు. తాగునీరు ఏర్పాటుచేయాలని, మహిళలు దస్తులు మార్చుకునేందుకు టెంట్లు వేయాలని కోరారు. పోలీస్‌లు పటిష్ట బందోబస్తు ఏర్పాటుచేయాలన్నారు. మెరైన్ పోలీస్‌లు సముద్రంలో గస్తీ ఏర్పాటు చేసి భక్తులు లోతులోకి వెళ్ళి స్నానాలు చేయకుండా చూడాలన్నారు. మొగకు 500 మీటర్ల దూరం వరకు నిషేధిత ప్రాంతమని అక్కడ స్నానం చేయరాదని పోలీస్‌లు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. భక్తులకు అల్పాహారం ఏర్పాటు చేస్తారన్నారు. ఈ సమావేశంలో జడ్‌పిటిసి నర్రా సుబ్బయ్య, తహశీల్దార్ శిరీష, వైస్ ఎంపిపి తోటకూర సుబ్బారావు, ఎంపిడిఓ నాగలక్ష్మీ, బోటు ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కన్నా శ్రీనివాసరావు, మెరైన్ సిఐ కె రవికిరణ్, నిజాంపట్నం, అడవులదీవి ఎస్ఐలు రోశయ్య, రమేష్‌లు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో నాగుల చవితి

**నిజాంపట్నం, అక్టోబరు 29, ప్రభాతవార్త ః** నాగుల చవితి పర్వదినాన్ని మండల ప్రజలు వైభవంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మండలంలోని పలు గ్రామాల్లోని నాగేంద్రస్వామి పుట్టలను విద్యుత్ దీపాలతో, పూలతో శోభాయమానంగా అలంకరించారు. మండలంలోని భక్తులు పుట్టలో పాలు పోసి తమ భక్తిని చాటుకున్నారు. మండల కేంద్రమైన నిజాంపట్నంలో రేపల్లె రోడ్‌లోని పుట్టలో పాలు పోసేందుకు భక్తులు ఉదయం నుంచి భక్తులు బారులు తీరారు. పల్లపట్లలో వేంచేసియున్న నాగేంద్రస్వామి పుట్టలో పాలుపోసేందుకుభక్తులు క్యూకట్టారు. మండలంలోని కళ్ళిఫలం,అడవులదీవి, కూచినపూడి తదితర గ్రామాల్లోని పుట్టలో భక్తులు పాలు పోసి తమ మొక్కుబడులు తీర్చు ్చకున్నారు. నాగేంద్రస్వామికి పాలు పోయటమేకాకుండా, చలిమిడి, వడపప్పు, అరటికాయలు, నైవేద్యంగా సమర్పించారు. పుట్టపై పసుపు కుంకుమ చల్లి తమను ఎల్లవేళలా చల్లగా కాపాడాలని వేడుకున్నారు.



# 'మహిళలకు స్వయం ఉపాధి కల్పించడమే లక్ష్యం'

**మంగళగిరి, అక్టోబర్ 29, ప్రభాతవార్త :** మహిళలకు స్వయం ఉపాధి కల్పించడమే లక్ష్యంగా టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి "స్త్రీశక్తి" కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని నియోజకవర్గం మహిళా అధ్యక్షులు ఆరుద్ర భూలక్ష్మి అన్నారు.మంగళగిరి నియోజకవర్గంలో నారా లోకేష్ సహకారంతో "స్త్రీశక్తి" కార్యక్రమంలో భాగంగా బ్యూటీషియన్ కోర్సు లో శిక్షణ పొందిన రెండవ బ్యాచ్‌కు సర్టిఫికేట్లు అందజేశారు.45రోజుల బ్యూటిషియన్ కోర్సు లో శిక్షణ పూర్తిచేసుకున్న రెండవబ్యాచ్ మహిళలకు శనివారం సర్టిఫికేట్లు పంపిణీ కార్యక్రమం జరిగింది.మంగళగిరి నియోజకవర్గంలో మంగళగిరి నియోజకవర్గ టిడిపి కార్యాలయం ఎంఎస్ఎస్ భవన్ కేంద్రంగా నిపుణుల పర్యవేక్షణలో బ్యూటీషియన్,కుట్టుమిషన్ కోరు ్సలను ఉచితంగా అందిస్తున్నారు.45రోజులపాటు రెండవ బ్యాచ్‌లో 35మంది మహిళలు శిక్షణ పూర్తి చేసుకున్నారు.ఈ రోజు పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో మంగళగిరి నియోజకవర్గ తెలుగుమహిళా అధ్యక్షురాలు ఆరుద్ర భూలక్ష్మీ శిక్షణ పూర్తిచేసిన మహిళలకు సర్టిఫికేట్లు అందజేసి అభినందించారు.నియోజకవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలు ఆరుద్ర భూలక్ష్మీ మాట్లాడుతూ....మహిళలు తమ కాళ్ళపై తాము నిలబడేందుకు నారా లోకేష్ "స్త్రీశక్తి" కార్యక్రమం ప్రారంభించారు.మహిళల జీవనోపాధిని పెంపొందించేందుకు బ్యూటిషన్ మరియు కుట్టుమిషన్ కోరు ్సలను ప్రత్యేక నిపుణులతో నేర్పించడమే కాక,వారి ఆర్థిక పరిస్థితి మెరుగుపడేలా వారి కుటుంబాలకు ఆర్థిక ఎదుగుదలకు అండగా నిలుస్తున్నారు."స్త్రీశక్తి" కార్యక్రమంలో భాగంగా బ్యూటిషన్ కోర్సుల్లో పూర్తి శిక్షణ తీసుకున్న మహిళలు గ్రూపుగా ఏర్పడి బ్యూటీషియన్ పాయింట్ పెట్టుకున్నట్లయితే వారికి తగువిధంగా సాయం చేయడానికి నారా లోకేష్ సిద్ధంగా ఉన్నారని తెలియజేయుటకు గర్విస్తున్నామన్నారు.మహిళల జీవనోపాధి పెంపొందించే ఈ "స్త్రీశక్తి" కార్యక్రమాన్ని మరింతగా ముందుకు తీసుకెళ్ళేందుకు నియోజకవర్గ తెలుగు మహిళా ఆధ్వర్యంలో ప్రణాళిక సిద్ధం చేస్తున్నామని చెప్పారు.ఈ సందర్భంగా బ్యూటిషియన్ శిక్షణ పూర్తి చేసుకున్న పలువురు మహిళలు తమ ఆనందాన్ని వ్యక్తపరిచారు.నారా లోకేష్ సహకారం ఎప్పటికీ మర్చిపోలేమని తెలియజేశారు.కార్యక్రమంలో ఆశాబాల,తమి ్మశెట్టి జానకీదేవి,మంచికలపూడి వైష్ణవి,కేశంనేని అనిత,గద్దం లక్ష్మీ,ఊట్ల దుర్గామల్లేశ్వరీ,వాసా పద్మ,తదితరులు పాల్గొన్నారు.



# భారత్‌లో పేదరికం గణనీయంగా తగ్గుదల

## --రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా మాజీ గవర్నర్ సి.రంగరాజన్

**మంగళగిరి, అక్టోబర్ 29, ప్రభాతవార్త :**

భారత్ చేపట్టిన ఆర్థిక సంస్కరణలు,బహుళ ప్రయోజనకర సంక్షేమ పథకాల కారణంగా దేశవ్యాప్తంగా పేదరికం గణనీయంగా తగ్గుముఖం పట్టిందని ప్రఖ్యాత ఆర్థికవేత్త,రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మాజీ గవర ్నర్ డాక్టర్ సి.రంగరాజన్ పేర్కొన్నారు.75వసంతాల స్వతంత్ర భారతదేశం-ఆర్థ ్థిక పురోగతి అన్న అంశంపై ఏపి ఎస్ఆర్ఎం యూనివర్సిటీ దృశ్యమాధ్యమ విధానంలో సమీక్షా కార్యక్రమాని ్న నిర్వహించింది.ఆన్‌లైన్ పద్ధతిలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న డాక్టర్ రంగరాజన్ మాట్లాడుతూ,బ్రిటిష్ పాలనలో 0.85శాతంగా ఉన్న భారత్ జిడిపి స్వాతంత్ర్యం అనంతరం 8శాతానికి పెరిగిందన్నారు.అయితే భారత్‌లో కోవిడ్ కారణంగా ఈరేటు 6శాతానికి తగ్గిందన్నారు.ఇప్పుడిప్పుడే తిరిగి కోలుకుంటున ్న భారత్ ఆర్థిక పురోగతి రేటు మెరుగవుతుందని విద్య,పారిశ్రామికీరణ పెరగాల్సి న అవసరం ఉందన్నారు.2005-2015మధ్యకాలంలో పేదరికం బాగా తగ్గుముఖం పట్టడం విశేషమైన ప్రగతిగా రంగరాజన్ పేర్కొన్నారు.

# పక్షవాతంపై ప్రజల్లో విస్తృత అవగాహన అవసరం

**గుంటూరు మెడికల్, అక్టోబర్ 29, ప్రభాతవార్త :** సామాజిక బాధ్యతతో పక్షవాతంపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పిస్తున్న రమేష్ హాస్పటల్ సేవలు అభినందనీయమని నగర మేయర్ కావటి మనోహర్ నాయుడు పేర్కొన్నారు.వరల్డ్ స్ట్రోక్‌డే ను పురస్కరించుకొని శనివారం గుంటూరు నగరంలోని హాస్పటల్ రమేష్ హాస్పటల్ ఆధ ్వర్యంలో ఏర్పాటు చేసిన పక్షవాతంపై అవగాహన నడకను మేయర్ మనోహర్ నాయుడు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆస్పత్రి సీనియర్ న్యూరాలజిస్ట్ డాక్టర్ కుమారవేలు మాట్లాడుతూ పక్షవాతానికి గురైన వారికి మొదటి నాలుగు గంటలు ఎంతో కీలకమన్నారు.తొలి నాలుగు గంటల్లోపు రోగిని ఆస్పత్రికి తరలించి తక్షణ వైద్యం అందించడం ద్వారా ప్రాణాపాయం నుండి రక్షించి వైకల్యం బారిన పడకుండా కాపాడవచ్చు,గతంలో పక్షవాతం వస్తే మంచానికే పరిమితమవ్వాలనే అపోహలుండేవన్నారు.అభివృద్ధి చెందిన వైద్యరంగంలో అధునాతన మందులతోపాటు శస్త్రచికిత్సలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ బోడపాటి ఉషారాణి కిషోర్‌కుమార్,రమేష్ హాస్పటల్ డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రాయపాటి మమత,డాక్టర్ కార్తి ్తక్,ఇతర డాక్టర్లు సిబ్బంది,స్థానిక ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు.


స్ట్రోక్ అవగాహన ర్యాలిని ప్రారంభిస్తున్న మేయర్ మనోహర్ నాయుడు

# ఇన్ఫెక్షన్ల నివారణపై ప్రత్యేక దృష్టి

**గుంటూరు మెడికల్, అక్టోబర్ 29, ప్రభాతవార్త :** సర్జరీల అనంతరం రోగులు త ్వరగా కోలుకునేందుకు ఇన్‌ఫెక్షన్లు సోకకుండా ప్రత్యేకదృష్టి సారిస్తున్నట్లు ఒమేగా క్యాన్సర్ హాస్పటల్స్ మెడికల్ డైరెక్టర్,చీఫ్ సర్జికల్ అంకాలజిస్టు డాక్టర్ ఎం.జి. నాగకిషోర్ పేర్కొన్నారు.శనివారం స్థానిక ఆటోనగర్‌లోని ఒమేగా హాస్పటల్లో ఇన్‌ఫెక్షన్ల నివారణ వారోత్సవాల్లో భాగంగా వివిధ వైద్య విభాగాల్లో ఇన్‌ఫెక్షన్లు సోకకుండా తీసుకుంటున్న జాగ్రత్తలపై ఎగ్జిబిషన్ ను ఏర్పాటుచేశారు. కార్యక్రమానికి ప్రముఖ రేడియాలజిస్టు డాక్టర్ సునీత ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా డాక్టర్ నాగకిషోర్ మాట్లాడుతూ వివిధ రకాల వ్యాధులకు ఇన్‌ఫెక్షన్లు కారకాలన్నారు.తమ ఆస ్పత్రిలో సున్నా ఇన్‌ఫెక్షన్ రేటుతో రోగులకు మెరుగైన వైద్య సేవలందిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఒమేగా క్యాన్సర్ హాస్పటల్స్ మెడికల్ డైరెక్టర్,సర్జికల్ అంకాలజిస్టు,ఎం.జి నాగకిషోర్,నర్సి ంగ్ సూపరింటెండెంట్ డాక్టర్ రాణి,ఏఎన్ఎస్ ప్రత్యూష,ఆపరేషన్స్ జనరల్ మేనేజర్ అమర్‌నాథ్,రోహిణి నర్సి ంగ్ సిబ్బంది,వివిధ కళాశాలల విద్యార్థులు పాల్గొన్నారు.


ఎగ్జిబిషన్‌ను తిలకిస్తున్న డాక్టర్ సునీత,డాక్టర్ నాగకిషోర్ తదితరులు

# నాగులచవితి నాగన్నా కోర్కెలు తీర్చన్నా....

**కొల్లిపర,అక్టోబరు 29 ప్రభాతవార్త:** నాగులచవితిని మహిళలు అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు.కార్తీకమాసంతో పాటు నాగులచవితి కావటంతో శివాలయాలు భక్తులతో కిటకిటలా డాయి.తెల్లవారుజామున లేచి స్నాన మాచరించి ఆవుపాలు, తమల పాకులు,అరటి పండ్లు,పసుపు, కుంకుమలతో పుట్ట వద్దకు చేరుకున్నారు.పుట్ట వద్ద పాలు పోసి,పసుపు,కుంకుమలు వేసి నాగులచవితి నాగన్నా కోర్కెలు తీర్చన్నా...అంటూ పాటలు పాడి హారతులు పట్టారు.ధీపాలు వెలిగించారు.నాగేంద్రస్వామిని చల్లగా చూడాలని వేడుకున్నారు.అనంతరం శివాలయంకు చేరుకుని స్వామి వారి దర్శనం చేసుకున్నారు.భక్తి శ్రద్దలతో పూజలు నిర్వహించారు.అదేవిధంగా మండల కేంద్రం కొల్లిపర శ్రీగంగాపార్వతీ సమేత శ్రీముక్తేశ్వరస్వామి,శ్రీజనార్ధనస్వామి,శ్రీషిర్డి సాయిబాబా మందిరాలలో ఉన్న పుట్టల వద్ద నాగేంద్రస్వామికి పూజలు నిర్వహించి ఆవుపాలను సమర్పించారు.తీర్ధ ప్రసాదాలు స్వీకరించారు.మహిళలు ఒక్కపూట ఉపవాసం ఉండి సాయంత్రం శివాలయం కు వెళ్ళి స్వామిని దర్శించుకుని రాత్రికి అరటిఆకులో కుటుంబసభ్యులతో కలసి భోజనాలు చేసారు.ఇదే తరహాలో మండలంలోని తూములూరు,కొల్లిపర,అత్తోట,మున్నంగి,వల్లభాపురం గ్రామాలతో పాటు మిగిలిన గ్రామాలలో కూడా నాగులచవితిని అత్యంత ఘనంగా జరిపారు.



# గడప గడపకూ సంక్షేమం

**కొల్లిపర,అక్టోబరు 29 ప్రభాతవార్త:** పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ అన్నారు.శనివారం మండల పరిధిలోని పిడపర్రులో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా అన్నాబత్తుని మాట్లాడుతూ కులం..మతం..పార్టీ జెండా చూడకుండా సంక్షేమ పథకాలు అందిస్తున్నామని, అందుకే ఇంటింటికీ వెళ్ళి తమ ప్రభుత్వం ఏం చేసిందో ధైర్యంగా చెప్పగలుగుతున్నామని అన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలలో 95 శాతం మూడేళ్ళలోనే ముఖ్యమంత్రి అమలు చేసారన్నారు.గడప గడప కార్యక్రమంలో వైసీపీ ప్రభుత్వం పట్ల ప్రజల నుంచి మంచి ఆదరణ కనిపిస్తుందన్నారు.ప్రజలు చెప్పిన సమస్యలను 6 నెలల్లో పరిష్కరించనున్నట్లు తెలిపారు.ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రజల పక్షాన ఉన్నారని,వారి సంక్షేమం కోసం అహర్నిశలు పాటుపడుతున్నారని చెప్పారు.అటు వంటి ముఖ్యమంత్రికి మనమంతా అండగా నిలవాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో సర్పంచ్ రత్నబాబు,ఎంపిడిఓ శ్రీనివాసులు,వైసీపీ మండల కన్వీనర్ ఆరిగ చంద్రశేఖర్‌రెడ్డి,ఉప సర్పంచ్ అవుతు పోతిరెడ్డి,మండల ఉపాధ్యక్షులు బొల్లిముంత పోతురాజు,అద్దంకి బోసుబాబు,మాజీ ఎంపీటీసీ భీమవరపు సంజీవరెడ్డి,మాజీ మండల డుపాధ్యక్షుడు కళ్ళం వెంకటప్పారెడ్డి,ఆర్యవైశ్యసంఘం జిల్లా ఉపాధ్యక్షుడు అన్నవరపు రమేష్,అవుతు శేఖర్‌రెడ్డి,గుడిబండి విష్ణువర్ధనరెడ్డి,అడపా బనారాయణరెడ్డి,వివిధ గ్రామాల సర్పంచ్‌లు,ఎంపీటీసీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# మొక్కలు పెంచటం వలన ప్రజారోగ్యానికి మేలు

**కొల్లిపర,అక్టోబరు 29 ప్రభాతవార్త:** మొక్కలను నాటి వాటిని పెంచటం వలన ప్రజారోగ్యానికి మేలు జరుగుతుందని తహశీల్దార్ నాంచారయ్య పేర్కొన్నారు.శనివారం మండల కేంద్రం కొల్లిపరలో పర్యావరణ పరిరక్షణలో భాగంగా హోలీక్రాస్ హైస్కూల్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు,విద్యార్థులు మొక్కలతో ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా నాంచారయ్య మాట్లాడుతూ విద్యార్థులు చిన్నతనం నుంచే మొక్కలను నాటటం అలవాటు చేసుకోవాలన్నారు.మొక్కలు నాటటం ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా తీసుకోవాలన్నారు.చెట్లను పరిరక్షించుకోవటం వలన పర్యావరణాన్ని పరిరక్షించుకోవచ్చన్నారు.కార్యక్రమంలో హోలీక్రాస్ కరస్పాండెంట్ జెన్ని,ప్రధానోపాధ్యాయురాలు చిన్నమ్మ,పరిపాలనాధికారి చంద్రమోహన్,సీనియర్ అసిస్టెంట్ భీమవరపు మధుసూధనరెడ్డి,ఉపాధ్యాయులు ప్రజ్వల,క్రిష్టి తదితరులు పాల్గొన్నారు.


కొల్లిపరలో మొక్కలతో ర్యాలీ నిర్వహిస్తున్న అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు

# 'ప్రతిఒక్కరికీ దైవం పట్ల భక్తి ఉండాలి '

**రేపల్లె, అక్టోబరు 29, ప్రభాతవార్త ః** ప్రతి ఒక్కరికీ దైవం పట్ల భక్తి ఉండాలని రాజ్యసభ సభ్యుడు మోపిదేవి వెంకటరమణారావు అన్నారు. శనివారం కృష్ణా జిల్లా మోపిదేవిలో వేంచేసియున్న ఆలయంలోని నాగేంద్రస్వామి పుట్టలో కుటుంబ సభ్యులతో కలిసి పాలు పోశారు. మండలంలోని వివిధ ప్రాంతాలలోని బేతపూడి, పేటేరు, ఉప్పూడి తదితర గ్రామాలలో ఉన్న పుట్టలలోని నాగేంద్రస్వామికి పాలు పోసి భక్తులు తమ భక్తిని చాటుకున్నారు.



# 'నివేశనా స్థలాలను ఈకెవైసి చేయించాలి '

**రేపల్లె, అక్టోబరు 29, ప్రభాతవార్త ః** ప్రభుత్వం మంజూరుచేసిన నివేశన స్థలాలను లబ్దిదారులతో ఈకెవైసి చేయించాల్సిన బాధ్యత ప్రతి విఆర్ఓ పై ఉందని తహశీల్దార్ కె వీరవసంతరావు తెలిపారు. శనివారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో ఏరా ్పటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ చాలా మంది విఆర్ఓలు ఈకెవైసి చేయించటంలో అలసత్వం వహిస్తున్నారన్నారు. ఈనెల 31వ తేదీనాటికి ఈకెవైసి చేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ,విఆర్ఓలు పాల్గొన్నారు.



# 'వైఎస్సార్ అర్బన్ హెల్త్ సెంటర్‌ను సద్వినియోగం చేసుకోవాలి'

**తాడేపల్లి, అక్టోబరు 29, ప్రభాతవార్త ః** రోగుల కోసం నూతనంగా నిర్మించిన వైఎస్సార్ అర్బన్ హెల్త్‌సెంటర్‌ను పరిసర ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు కోరారు. శనివారం స్థానిక రాజీవ్ గృహకల్పలో నూతనంగా నిరి ్మంచిన వైఎస్సార్ అర్బన్ హెల్త్ సెంటర్‌ను ఎమ్మెల్యే ఆర్‌కె తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగాఆయన మాట్లాడుతూ కార్పోరేట్ స్థాయి అసుపత్రులలో ఉన్న సౌకర్యాలు ఇందులో ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ కమీషనర్ యు శారదాదేవి,డిఇ కృష్ణారెడ్డి , వైద్యశాఖ సిబ్బంది తదితరులున్నారు.



# ఘనంగా నాగులచవితి

**తాడేపల్లి, అక్టోబరు 29, ప్రభాతవార్త ః** నాగుల చవితి పర్వదినాన్నిపురస్కరించుకుని మండలంలోని నవులూరులో వెలసిన నాగేంద్రస్వామి పుట్టలో భక్తులు పాలు పోసి మొక్కుబడులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా నాగేంద్రస్వామికి చలిమిడి, వడపప్పు, పొంగలి, నైవేద్యాలు సమరి ్పంచుకున్నారు. స్వామివారికి నాగాభరణాలు సమర్పించుకున్నారు. తెల్లవారు జాము నుంచే స్వామివారి పుట్టలోపాలు పోసేందుకు భక్తులు బారులు తీరారు. భక్తులకు పుట్ట ఆలయ నిర్వాహకులు తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఆలయ వంశపారంపర్య ధర్మకర్త కాసు రామకృష్ణారెడ్డి పర్యవేక్షించారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్‌లు బందోబస్తు నిర్వహించారు.



మీరూ దిగండి
మ్యూచువల్ ఫండ్స్ గ్రౌండ్‌లోకి!



కోట్లాదిమంది వచ్చేసారు, మ్యూచువల్ ఫండ్స్ గ్రౌండ్‌లోకి.
ఇప్పుడు మీరూ దిగండి!

MUTUAL FUNDS నిజమే మరి

మ్యూచువల్ ఫండ్స్ గురించి మరింత తెలుసుకునేందుకు, మీ మ్యూచువల్ ఫండ్ డిస్ట్రిబ్యూటర్‌ని కానీ, ఇన్వెస్ట్‌మెంట్ అడ్వైజర్‌ని కానీ సంప్రదించండి ఇవాళే!

సందర్శించండి: mutualfundssahihai.com

ఫాలో కండి:

మ్యూచువల్ ఫండ్స్‌లో పెట్టుబడులు మార్కెట్‌లోని సంక్షోభాలకు లోబడి ఉంటాయి, స్కీముకి సంబంధించిన అన్ని డాక్యుమెంట్స్‌నీ జాగ్రత్తగా చదవండి.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14